# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,209 | పేజీలు -12 | గురువారం -28 - మే - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094




## "గొడ్డలి పార్టీ అంటే సైకోకి కోపం వచ్చింది అంట

**మాది గూగుల్ -- మీది గొడ్డలి**

**మాది ఫైటర్ జెట్స్ -- మీది ఫ్యాక్షన్**

**మాది కియా -- మీది కిడ్నాప్.**

- నీది టెన్త్ పేపర్ కొట్టేసిన హిస్టరీ.. నాది స్టాన్‌ఫోర్డ్ హిస్టరీ: నారా లోకేశ్
- మూడు అక్షరాల బ్రాండ్ సీబీఎన్ అన్న లోకేశ్
- భవిష్యత్తును ముందుగానే చూసే లీడర్ చంద్రబాబు అని కితాబు
- ఇకపై ప్రతి ఎన్నికలో మనమే గెలవాలని పార్టీ శ్రేణులకు పిలుపు మిగతా 2 లో

# పోస్టల్ విధానం రద్దు.. ఇకపై పెన్షన్లు నేరుగా బ్యాంకు ఖాతాల్లోకి జమ

## అర్హులైన వారికి కొత్త పెన్షన్ల మంజూరుకు మొదటి ప్రాధాన్యత

- పంచాయతీ సిబ్బందికి తీపి కబురు చెప్పిన రేవంత్ సర్కారు
- రాష్ట్రంలోని 50 వేల మంది పంచాయతీ సిబ్బందికి ఒకటో తారీఖునే జీతాలు
- జీతాల కోసం ప్రతినెలా రూ. 50 కోట్ల ప్రత్యేక నిధుల విడుదల
- గ్రామ పంచాయతీలకు ఆర్థిక స్వేచ్ఛ కల్పిస్తూ కీలక నిర్ణయం



హైదరాబాద్: రాష్ట్రంలోని గ్రామ పంచాయతీ సిబ్బందికి తెలంగాణ ప్రభుత్వం తీపికబురు అందించింది. సుమారు 50 వేల మంది గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రతి నెలా ఒకటో తారీఖునే జీతాలు చెల్లించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఐఏఎస్ అధికారులకు సమయానికి జీతాలు అందినట్లే, క్షేత్రస్థాయిలో పనిచేసే పంచాయతీ సిబ్బందికీ వేతనాలు అందాలని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖపై ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించి, పలు కీలక సూచనలు చేశారు. గ్రామ పంచాయతీ సిబ్బంది మిగతా 2 లో



## సింగరేణిపై బాల్క సుమన్ వ్యాఖ్యలు.. కాంగ్రెస్ నేతలు సీరియస్

- 'బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలు చట్ట వ్యతిరేకం
- సుమన్‌ను పార్టీ నుండి సస్పెండ్ చేయాలి
- టీబీజీకేఎస్‌కు పూర్వ వైభవం తీసుకురావడానికి మిలిటెంట్ తరహా కార్యకలాపాలు చేయాలి
- కాంగ్రెస్ పాలన మూడేళ్లకు చేరుకుంటున్న తరుణంలో, గట్టిగా ఒత్తిడి తెస్తేనే కార్మిక వర్గం తమ వైపు నిలుస్తుంది

## హైదరాబాద్‌లో హైడ్రా భారీ ఆపరేషన్.. ఒక్కరోజులోనే రూ.4,117 కోట్ల విలువైన భూములకు విముక్తి

### కోకాపేట, ఖానామెట్ ప్రాంతాల్లోని చెరువు కబ్జాలను అడ్డుకున్న హైడ్రా

- ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలు చేపట్టిన అక్రమ నిర్మాణాల బట్టబయలు
- ఒక్క కోకాపేటలోనే రూ.3,000 కోట్లకు పైగా విలువైన భూములకు విముక్తి
- కబ్జాకు గురైన చెరువులను, రోడ్డు స్థలాలను స్వాధీనం చేసుకుని కంచె ఏర్పాటు



హైదరాబాద్ : హైదరాబాద్ మహానగరంలో అత్యంత ఖరీదైన ఐటీ కారిడార్, మిగతా 2 లో

## పేదల ఇళ్ల కోసం విలువైన ప్రభుత్వ భూములు

- రాష్ట్రవ్యాప్తంగా త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం చేపడతాం
- ఇప్పటికే సుమారు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తయింది
- జూన్ చివరి నాటికి మరో లక్ష పూర్తవుతాయి
- జీహెచ్ఎంసీ పరిధిలో 18వేల ఇళ్లు మంజూరు చేశాం

హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం చేపడతామని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే సుమారు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తయిందని చెప్పారు. జూన్ చివరి నాటికి మరో లక్ష పూర్తవుతాయన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో 18వేల ఇళ్లు మంజూరు చేశామని మిగతా 2 లో




## ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రజలకు ప్రధాని మోదీ కీలక సూచనలు



- వీలైనంత వరకు మధ్యాహ్నం సమయంలో బయటకు వెళ్లవద్దని సూచన

ఢిల్లీ: దేశంలోని చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలకు కీలక సూచనలు చేశారు. తీవ్రమైన వేడి పరిస్థితుల్లో

## ఆడబిడ్డల వల్లే విజయం.. ఇది మహిళా మహానాడు: చంద్రబాబు

### ఇటీవలి విజయాన్ని దృష్టిలో ఉంచుకుని మహానాడును మహిళలకు అంకితం చేస్తున్నామన్న చంద్రబాబు

- 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానంతో పరిశ్రమలకు వేగంగా అనుమతులు ఇస్తున్నామని వెల్లడి
- ఏఐ, ఏరోస్పేస్ వంటి రంగాలతో ఏపీని గ్లోబల్ టెక్ హబ్‌గా మారుస్తామని హామీ
- మెగా డీఎస్సీ, పోలీస్ నియామకాలతో యువతకు ఉద్యోగ భరోసా కల్పించామన్న సీఎం
- వచ్చే ఎన్నికల కోసం కాదు, భావితరాల కోసమే తమ ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టీకరణ



అమరావతి: ఇటీవలి ఎన్నికల విజయంలో మహిళలు కీలక పాత్ర పోషించారని, అందుకే ఈ మహానాడును వారికి మిగతా 2 లో



## టీ-వర్క్స్‌ను తీసుకొచ్చింది కేసీఆరే

- తెలంగాణలో ఆ బీజం ఎన్నో ఏళ్ల క్రితమే కేసీఆర్ నాయకత్వంలో పడింది
- స్టార్టప్‌లకు కేవలం మాటల ప్రోత్సాహం కాదు..
- ప్రపంచ స్థాయి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, అత్యాధునిక టెక్నాలజీ, ఇన్నోవేషన్‌లకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చింది నాటి భారాస ప్రభుత్వం
- 'ఎక్స్'లో కేటీఆర్
- 'కేసీఆర్ ఆలోచనల్లో పుట్టి, యువత చేతుల్లో సాంకేతిక శక్తిగా మారిన గొప్ప వేదిక ఇది

## ఆఫ్‌లైన్ అయినా, హైబ్రిడ్ మోడల్ అయినా టీమ్ 11 కి బ్యాటింగ్ తప్పదు: మహానాడులో నారా లోకేశ్




- హైబ్రిడ్ మోడల్ లో మహానాడు అనగానే టీమ్ 11 సంబరాలు చేసుకున్నారంట అంటూ ఎద్దేవా
- దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది ఎన్టీఆర్ అని కితాబు
- రాజకీయాల్లో ఎన్టీఆర్ ట్రెండ్ సెట్ చేశారని వ్యాఖ్య మిగతా 2 లో



## చంద్రబాబును ఎదుర్కోవాలి.. ప్రతిచోటా వైసీపీ జెండా ఎగరాలి

- స్థానిక ఎన్నికలపై జగన్ ఫోకస్
- స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు జగన్ పిలుపు
- ఏకగ్రీవ ఎన్నిక జరిగితే నియోజకవర్గ ఇంచార్జి వైఫల్యంగా పరిగణిస్తానని హెచ్చరిక

# గొడ్డలి పార్టీకి, టీడీపీకి పోలికే లేదు వారిది విధ్వంసమైతే మనది అభివృద్ధి

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపు

- ★ గొడ్డలి పార్టీకి నెవర్ అగైన్.. ఇగోలకు పోవద్దు.. అభివృద్ధి మంత్రం మనది
- ★ ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేశామని వెల్లడి
- ★ విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదని హామీ
- ★ ఆరోగ్యకర, సంపన్న, సంతోష ఏపీ నిర్మాణమే కూటమి లక్ష్యమన్న సీఎం



అమరావతి: తెలుగుదేశం పార్టీ మహానాడు వేదికగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. వారిది విధ్వంసకర పాలన అయితే, తమది అభివృద్ధి మంత్రమని స్పష్టం చేశారు. పేదలకు కావాల్సింది సంక్షేమమే తప్ప గొడ్డలివేట్లు కాదని, యువతకు ఉద్యోగాలు కావాలి కానీ గొడ్డలిపోట్లు కాదని ఘాటుగా వ్యాఖ్యానించారు. "వేట కొడవళ్ల నుంచి గొడ్డలి పార్టీగా మారడం వారి విధానం. ఐటీ నుంచి క్వాంటం వైపు ఎదగడం మన విధానం. బోత్ ఆర్ నాట్ సేమ్" అంటూ టీడీపీ, వైసీపీల మధ్య ఉన్న తేడాను వివరించారు. గొడ్డలి పార్టీ చేసే కుయుక్తులకు భయపడబోమని, ఎన్ని ప్రయత్నాలు చేసినా టీడీపీని అడ్డుకోలేరని హెచ్చరించారు. మిగతా 2 లో

## కర్ణాటకలో నాయకత్వ మార్పుపై ఉత్కంఠ.. 'తర్వాత మాట్లాడతానన్న సిద్ధరామయ్య



కర్ణాటక: కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై ఊహాగానాలు తీవ్రస్థాయికి చేరాయి. కాంగ్రెస్ అధిష్ఠానంతో భేటీ కోసం ఢిల్లీ వెళ్లి తిరిగి వచ్చిన సీఎం సిద్ధరామయ్య, నాయకత్వ మార్పు ప్రచారంపై స్పందిస్తూ..

## నల్లగొండ టిడిపి కార్యాలయంలో
# ఎన్టీఆర్ జయంతి వేడుకలు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మే 27 .(లోకల్ గైడ్) నల్లగొండ పార్లమెంటు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి వేడుకల సందర్భంగా నల్లగొండ పార్లమెంట్ కన్వీనర్ కసిరెడ్డి శేఖర్ రెడ్డి పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల మధుసూదన్ రెడ్డి , నల్గొండ నియోజకవర్గ మాజీ ఇన్చార్జ్ ఎల్వి యాదవ్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు గారి జయంతి వేడుకలను మహానాడు వేదికగా 27, 28, 29 తేదీలలో ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుంది.ఎప్పటి లాగా ఈసారి కూడా జన్మదిన వేడుకలను నిర్వహించుకోవడానికి కొన్ని కారణాల దృశ్య ఘనంగా నిర్వహించలేక వర్చువల్ కార్యక్రమాల ద్వారా నిర్వహించుకుంటున్నాం, దానిలో భాగంగా బుధవారం నల్లగొండ పార్లమెంటు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేసి తెలుగుదేశం పార్టీ సంబరాలు నిర్వహించుకోవడం జరిగింది, రేపు ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుంది. ఆయన తెలుగుదేశం పార్టీని ఏ ఆశయంతో స్థాపించారో అట్టి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి ప్రస్తుత జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారు, తెలుగుదేశం పార్టీని తెలుగు ప్రజలే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరూ గర్వించదగ్గ విషయంగా పార్టీని నడిపిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూరేళ్ల విజయ్ కుమార్ గుండు వెంకటేశ్వర్లు తేలు అన్న రవి ఎంకేఐ సిద్ధిక్ దొంతినేని నరసింహారావు అండ్ ఎం తిరుపతయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నకిరేకల్ లో జరిగే
# జర్నలిస్టుల జిల్లా మహాసభను జయప్రదం చేయండి.

**జిల్లా మహాసభలకు హాజరుకారు కానున్న ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ విప్ వేముల వీరేశం. సభాస్థలిని పరిశీలించిన యూనియన్ నాయకులు.జిల్లా వ్యాప్తంగా తరలిరానున్న 300 మంది జర్నలిస్టులు.టీయూడబ్ల్యూజే(ఐజేయు) నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులు చెరుకు సతీష్.**



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి , మే 28 . (లోకల్ గైడ్). జూన్ 3 వ తేదీన నకిరేకల్ పట్టణంలోని వినాయక బంకెట్ హాల్ లో జరిగే టి యు డబ్ల్యూ జే ( ఐజేయు ) జిల్లా మహాసభను జయప్రదం చేయాలని సంఘం నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడు చెరుకు సతీష్ తెలిపారు. బుధవారం ఉదయం నకిరేకల్ జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ మహాసభకు నకిరేకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ వేముల వీరేశం , ప్రెస్ అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి , టి యూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామ నారాయణ గారు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీ. ప్రభాకర్ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. మహాసభకు జిల్లా నలుమూలల నుంచి జర్నలిస్టులు తరలిరావాలని పిలుపునిచ్చారు.నల్లగొండ జిల్లాలో నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదు క్యాంపెయిన్ కు ప్రింట్,ఎలక్ట్రాన్ మీడియా, చిన్న పత్రికలు, ఫోటో జర్నలిస్టులు,వీడియో జర్నలిస్టుల నుంచి అనూహ్యమైన స్పందన లభిస్తోందన్నారు.జిల్లాలోని ప్రతి జర్నలిస్టు హక్కుల కోసం టీయూడబ్ల్యూజే కృషి చేస్తుందని తెలిపారు. జర్నలిస్టులకు ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ కార్డులను అందిస్తామని ఇందుకోసం యూనియన్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు రేపాల సతీష్ గౌరవ సలహాదారు కందగట్ల శ్రీధర్ హెచ్ఎంటీవీ స్టాఫ్ రిపోర్టర్ పరమేష్, శ్రీనివాసరెడ్డి కోశాధికారి రాములు రవీంద్ర చారి మోహన్ బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ నగర్ కాలనీలో నూతన ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు.

**పరిష్కారమైన లోవోల్టేజ్ సమస్య.కార్పొరేటర్ గుమ్ముల జానకి మోహన్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు.**



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మే 27 .(లోకల్ గైడ్).నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని 13వ డివిజన్ విద్యుత్ నగర్ కాలనీలో నూతన ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుతో ఎట్టకేలకు విద్యుత్ లో-వోల్టేజ్ సమస్య పరిష్కారమైంది.కాలనీలో ఉన్న లో వోల్టేజ్ సమస్యను కాలనీ ప్రజలు ఇటీవల 13వ డివిజన్ కార్పొరేటర్ గుముల జానకి మోహన్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి ల దృష్టికి తీసుకుపోవడంతో వారు నూతన ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయించడం జరిగింది. దీంతో ఎంతో కాలంగా కాలనీలో ఉన్న లో వోల్టేజ్ సమస్య పరిష్కారం అయింది .కాలనీలో లో వోల్టేజీ సమస్య పరిష్కారం కావడం పట్ల13వ డివిజన్ కార్పొరేటర్ గుమ్ముల జానకి మోహన్ రెడ్డి కి, నల్గొండ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి గాకి కాలని వాసులందరూ ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు విద్యుత్ నగర్ కాలనీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కంచరకుంట్ల వెంకటరెడ్డి, బండ శ్రీనివాస్ రెడ్డి,గోగిరెడ్డి యాదగిరి రెడ్డి, కత్తుల రాంబాబు,పాలాది సంపత్,చెరుపల్లి మురళి, బొజ్జ వెంకన్న,కొప్పుల వెంకటరెడ్డి,రమేష్ గౌడ్, వెంకట్ గౌడ్,గుజ్జుల నాగిరెడ్డి, శ్రీకాంత్,గోవర్ధనగిరి, కాలనీవాసులు పాల్గొన్నారు.

# జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నేతల నివాళులు



ములుగు : లోకల్ గైడ్ :రాష్ట్ర మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనలతో ములుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా ఆధ్వర్యంలో భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బుధవారం ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి కాంగ్రెస్ నాయకులు ఘన నివాళులు అర్పించారు. దేశ నిర్మాణంలో నెహ్రూ చేసిన సేవలను నాయకులు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, కిషాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ పల్లె జైపాల్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి చింతనిప్పుల బిక్షపతి, సీనియర్ నాయకులు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్న చిన్నారికి ఉపాధ్యాయుడి ఆర్థిక సాయం



సత్తుపల్లి/మధిర:లోకల్ గైడ్ :మానవత్వాన్ని చాటుకున్నారు సత్తుపల్లికి చెందిన ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు. మధిర పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన అభిరామ్ అనే చిన్నారి గత కొంతకాలంగా బ్రెయిన్ ట్యూమర్ (మెదడు వాపు/గడ్డ) వ్యాధితో బాధపడుతున్నాడు. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉండడంతో, వైద్య ఖర్చుల నిమిత్తం దాతలు సహాయం చేయాలంటూ ఆ చిన్నారి కుటుంబ సభ్యులు పత్రికా ముఖంగా వేడుకున్నారు.పత్రికల్లో వచ్చిన ఈ ప్రకటనను చూసి సత్తుపల్లి పట్టణంలోని జోహార్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కంభంపాటి వెంకటేష్ చలించిపోయారు. ఆ చిన్నారి పరిస్థితికి స్పందించి, తక్షణ సహాయంగా రూ. 5,000/- (ఐదు వేల రూపాయల) ఆర్థిక సాయాన్ని చిన్నారి కుటుంబ సభ్యులకు అందజేశారు."ఆర్థిక ఇబ్బందులతో వైద్యం అందక ఏ చిన్నారీ ఇబ్బంది పడకూడదని, తోచిన సహాయం చేయడం నా బాధ్యతగా భావించాను" అని ఉపాధ్యాయుడు వెంకటేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఆపదలో ఉన్న తమను ఆదుకోవడానికి ముందుకు వచ్చిన ఉపాధ్యాయుడికి చిన్నారి కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమై కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో ఉన్న మరికొంతమంది దాతలు కూడా స్పందించి అభిరామ్‌ను ఆదుకోవాలని వారు కోరుతున్నారు. చిన్నారిని ఆదుకోవడానికి తక్షణమే స్పందించిన ఉపాధ్యాయుడు కంభంపాటి వెంకటేష్‌ను పలువురు అభినందించారు.

# డీసీసీ కార్యాలయం లో మాజీ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రు 62 వ వర్ధంతి సందర్బంగా



ఖమ్మం :లోకల్ గైడ్ : డీసీసీ కార్యాలయం లో మాజీ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రు 62 వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన.... తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రివర్యులు శ్రీ మల్లు బట్టి విక్రమార్క , ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గారు మరియు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ....ఈ కార్యక్రమం లో ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనసభ్యులు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# చెరుకూరు నుండి ధర్మవరం వెళ్లే రహదారిని నిర్మాణం చేపట్టాలి.. రాస్తారోకో ను ఉధృతం చేస్తాం..!!
## -బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు పి.రామ కృష్ణారెడ్డి.





వాజేడు లోకల్ గైడ్ :- పార్టీ వాజేడు మండల కమిటీ ఆధ్వర్యంలో చెరుకూరు నుంచి ధర్మారం వెళ్ళు రహదారిని వెంటనే నిర్మాణం చేపట్టాలని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెనుమళ్ళు రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో 163 జాతీయ రహదారిని దిగ్బంధించడం జరిగింది. ప్రభుత్వం వెంటనే ఈ రోడ్డు నిర్మాణం చేపట్టకపోతే దశలవారీగా ఆందోళన చేపడుతామని ఆయన అన్నారు. ఈ రాస్తారోకో ద్వారా వందల సంఖ్యలో వాహనాలు నిలిచిపోవడం తో అధికార యంత్రాంగం పాలక పక్షం పోలీసుల్ని పంపించి రాస్తారోకోని అడ్డుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కొత్తగట్టు సాంబమూర్తి, చింతూరు అయ్యవారిపేట సర్పంచులు మడకం బెనిని, తెల్లం సుమంజలి, మాజీ ఎంపీపీ గొంది స్వరూప, చింతూరు మాజీ సర్పంచ్ తెల్లం బుల్లేస్వర రావు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాయం జానికి రమణ, బొల్లె సూర్యం అల్లి సూరిబాబు, సొనప మహేష్ కొత్తగట్టు శ్రీను, టిఆర్ఎస్ యూత్ మండల కార్యదర్శి బొల్లె ఆదినారాయణ, గార తిరపతి, లొటపిట్టల రాంబాబు,జజ్జరి సత్యనారాయణ, బీరేబోయిన అదినారాయణ, గార తిరుపతి, బొల్లే శేషు, మెట్టుపల్లి గోపాల్, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోక్సో కేసులో నిందితులకు జీవిత ఖైదు




లోకల్ గైడ్" ఖమ్మం" ..లక్ష రూపాయల జరిమానాప్రాసిక్యూషన్ సహకరించిన అధికారులును అభినందించిన పోలీసు కమిషనర్ఇంట్లో ఒంటరిగా ఉన్న పదహారేళ్ల మానసిక వికలాంగురలైన బాలికను మాయమాటలతో కిడ్నాప్ చేసి బయటకు తీసుకెళ్లి లైంగికదాడికి ఒడిగట్టిన నిందితుడికి జీవితకాల కఠిన కారాగార శిక్షతో పాటు లక్ష రూపాయలు జరిమానాలు విధిస్తూ ఖమ్మం మొదటి అదనపు జిల్లా ఉ సెషన్స్ జడ్జి గౌరవ బి. శ్రీనివాసరావు గారు సోమవారం తీర్పు వెల్లడించారని ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ భానుప్రకాశ్ తెలిపారు.ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం..2024 మే 6 న నిందితుడైన బత్తుల చంద్రశేఖర్ ( ఖజ= టవర్స్, టేకులపల్లి, ఖమ్మం) మానసిక రుగ్మతతో బాధపడుతూ..ఇంట్లో వున్న బాధితురాలైన బాలికకు ఐస్క్రీం ఇస్తానని చెప్పి, మాయమాటలతో బలవంతంగా శివారులోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడినట్లు బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుతో ఖమ్మం ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసిన అనంతరం విచారణ, సాక్ష్యాధారాల సేకరణ వేగవంతంగా పూర్తిచేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశామని తెలిపారు. కేసు పూర్వపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికను పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడి పై మోపిన నేరం రుజువు కావడంతో పై విధంగా తీర్పు చెప్పారు.ప్రాసిక్యూషన్ తరపున అదనపు ప్రాసిక్యూటర్ శరత్ కుమార్ రెడ్డి వాదించారు.విచారణ అధికారి ఇన్స్పెక్టర్ బానుప్రకాష్ , భరోసా లీగల్ ఆఫీసర్ ఎం.ఉమారాణి, కోర్టు కానిస్టేబుల్ డి. శ్రీనివాస్ రావు, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ శ్రీకాంత్, హోం గార్డ్ చిట్టిబాబు ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

# సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఖమ్మం...




లోకల్ గైడ్ ' ఖమ్మంసైబర్ నేరాలపై అవగాహన సదస్సు : సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం సత్తుపల్లిలోని సాయి స్ఫూర్తి కాలేజ్ చీజజ విద్యార్థులకు సైబర్ క్రైమ్ డీఎస్పీ ఫణిందర్ అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా ఐపిఎల్ టికెట్ బుకింగ్ ఫ్రాడ్ , కొరియర్ స్కామ్ , ఆన్లైన్ బుక్కింగ్ ఫ్రాడ్ , డెలివేరి ఫ్రాడ్, ఇన్సూరెన్స్ ఆఫర్ ఫ్రాడ్ , లోన్ యాప్ అగ్రాస్మెంట్ / బ్లాక్ మెయిల్ , డిజిటల్ అరెస్టు ,ఇన్వెస్టెమెంట్ ఫ్రాడ్ ,బ్యాంక్ ఖ్జ అప్డేట్ ఫ్రాడ్, ఆన్లైన్ సేఫ్టీ టిప్స్ ,ఘ్రాఖ ఫైల్ ఫ్రాడ్, బెట్టింగ్ యాప్ ల గురుంచి తెలిపారు. ఎవరైనా సైబర్ నేరానికి గురి అయితే వెంటనే 1930 కి కాల్ చేసి నేషనల్



సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లో కేసు నమోదు చేయాలి అని తెలిపారు. ఔష్థ్ఘరూజూజూ, టెలిగ్రామ్ యాప్ లలో అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదు అని, ఓటపి లు, బ్యాంక్ వివరాలు షేర్ చేయకూడదు అని తెలిపారు.ఈ కార్యక్రమములో , చీజజ 11(ు) బెటాలియన్ కల్నల్ శ్రీ సంజయ్ కుమార్ భద్ర, హ్. కల్నల్ విజయ్ కుమార్ , పంకజ్ ధోరన్ , కాలేజీ ప్రిన్సిపల్ శ్రీమతి శేష సాయి శ్రీ మరియు సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్ సిబ్బంది శ్రీ .ఎస్. ఐ. విజయ్ కుమార్ మరియు హెడ్ కానిస్టేబుల్ ఎం. ప్రసాద్, కానిస్టేబుల్ కృష్ణ ప్రసాద్ మహిళా కానిస్టేబుల్ వి. విజయ లక్ష్మి మరియు 500 మంది ఎన్‌సిసి విద్యార్థులు హాజరు అయ్యారు.

# రైతాంగానికి వెన్నుపోటు పొడిచిన బీజేపీ మోడీ ప్రభుత్వం.
## ఏ.ఐ.కె.ఎం.ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్

ఎం.ఎస్.పీ ఆర్డర్ ప్రతులను దగ్ధం చేసి రాస్తారోకో నిర్వహించిన అఖిల భారత రైతు - కూలీ సంఘం (ఏ.ఐ.కె.ఎం.ఎస్).




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మే27. (లోకల్ గైడ్). దేశంలో బీజేపీ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగ విధ్వంసానికి పూనుకుంటుందని అఖిల భారత రైతు - కూలీ సంఘం (ఏ.ఐ.కె.ఎం.ఎస్)రాష్ట్ర సహాయ కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ మండిపడ్డారు. నకిరేకల్ పట్టణంలోని కడపర్తి మెయిన్ రోడ్డు వద్ద అఖిల భారత రైతు - కూలీ సంఘం (ఏ.ఐ.కె.ఎం.ఎస్) ఆధ్వర్యంలో సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) జాతీయ కమిటీ పిలుపుమేరకు రాస్తారోకో నిర్వహించి, ఎం.ఎస్.పీ ఆర్డర్ ప్రతులను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత రైతు - కూలీ సంఘం (ఏ.ఐ.కె.ఎం.ఎస్)రాష్ట్ర సహాయ కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ... కేంద్రంలో బీజేపీ మోడీ ప్రభుత్వం పూర్తిగా రైతు వ్యతిరేక విధానాలు అనుసరించి, వ్యవసాయ రంగాన్ని దివాలా తీయిస్తుందని అన్నారు. 14 రకాల ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరలను పెంచడానికి ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి తుంగలో తొక్కిందని ఎద్దేవా చేశారు. రైతాంగం దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేసినప్పటికీ రైతుల గోసను పరిగణలోకి తీసుకోకుండా కంటి తుడుపు చర్యగా నామమాత్రం పెంచుతూ నిర్ణయం చేయడం అంటేనే రైతాంగాన్ని పూర్తిగా సంక్షోభంలోకి నెట్టడమేనని అన్నారు. విత్తనాలు, రసాయన ఎరువులు, పురుగుల మందులు, కూలీల వేతనాలు,డీజిల్,విద్యుత్,సాగునీరు మొదలైన ఉత్పత్తి కారకాల ధరలు ఆకాశానంటుతున్న ఎం ఎస్ పి ఎ2ంఖీా ప్రకారం ధరలు నిర్ణయించడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఎం.ఎస్.పి కి రైతులు పెట్టిన పెట్టుబడులకు ఏమాత్రం సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పండించే సాధారణ, ఏ గ్రేడ్ వరి పంటలకు 72 రూ,,లు, మొక్కజొన్న 10, పత్తి 557,పెసల్లు 12రూ,,లు మాత్రమే పెంచడం వ్యవసాయ రంగాన్ని దెబ్బతీయడమేనని అన్నారు. ప్రభుత్వం అమెరికా డబ్ల్యూటీవో ఒత్తిడికి తలొగ్గి వ్యవసాయ ఉత్పత్తులపై దిగుమతి సుంకాన్ని తొలగించడం వలన అన్ని రకాల పంటల ఉత్పత్తులు ప్రమాదంలో పడ్డాయని అన్నారు. ఇప్పటికే రైతులు, కూలీలు చేసిన అప్పులు తీర్చలేక, పండించిన పంటలకు ధరలు లేక రోజుకి 173 మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎమ్మెస్ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలని కనీస మద్దతు ధర కల్పిస్తూ ఎంఎస్పి చట్టం చేయాలని రైతాంగం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రైతే దేశానికి వెన్నెముకంటూనే రైతుకు వెన్నుపోటు పొడిచే మోడీ ప్రభుత్వ ఫాసిస్టు విధానాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జ్వాలా వెంకటేశ్వర్లు అంబటి చిరంజీవి ఉపాధ్యక్షులు గజ్జి రవి వేముల శంకర్ జిల్లా కోశాధికారి పుట్టసత్యం పివో డబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఉపేంద్ర,నాయకులు బీరెడ్డి సత్తిరెడ్డి, బూరుగు సత్తయ్య, రావుల లింగయ్య, దేవరకొండ జానయ్య, సముద్రాల సైదమ్మ, శారద, బొంగరాల నరసింహ, కొండి యాదగిరి రెడ్డి, చెరుకు సైదులు, పిట్టల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బీజేపీకి 'బూస్టర్ డోస్'.. రైతు పోరాటంతో నేతలను ఏకం చేసిన ఏలేటి మహేశ్వర్ రెడ్డి వ్యూహం!.....



తెలంగాణలో బీజేపీని ఒక్కతాటిపైకి తెచ్చి ప్రజా సమస్యలపై పోరాటం దిశగా పార్టీ నడిపించడంలో ఏలేటి మహేశ్వర రెడ్డి వ్యూహం ఫలించిందంటున్నారు.తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం ప్రజా సమస్యలపై, ముఖ్యంగా రైతాంగ సంక్షేమంపై ప్రధాన ప్రతిపక్షంగా నిలబడటంలో ఏ పార్టీ ముందంజలో ఉందంటే.. ఖచ్చితంగా భారతీయ జనతా పార్టీ పేరే వినిపిస్తోంది. దీనిలో భాగంగానే రాష్ట్ర బీజేపీ నేతలంతా ఒక్కతాటిపైకి వచ్చారు. దానికి వేదికగా నిలిచింది "రైతు గోస బీజేపీ భరోసా" బస్సు యాత్ర. రాష్ట్రంలో వరి, మొక్కజొన్న, జొన్నల కొనుగోళ్లలో జరుగుతున్న తీవ్ర ఆలస్యం, మిల్లుల దగ్గర జరుగుతున్న అక్రమాలు, తరుగు పేరిట క్వింటాలుకు 4 కిలోల కోత విధిస్తూ రైతులను ముంచేస్తున్న వైనాన్ని ప్రశ్నిస్తూ బీజేపీ ఈ బస్సు యాత్రను చేపట్టింది.అయితే, ఈ కీలకమైన, అల్టిమేట్ మాస్టర్ ప్లాన్ వెనుక ఉన్నది బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అనే చర్చ రాజకీయ వర్గాల్లో బలంగా నడుస్తోంది. గ్రూపు రాజకీయాలతో సతమతమవుతున్న బీజేపీని, అసలైన ప్రజా సమస్య వైపు మళ్లించి అందరినీ ఏకం చేయడంలో ఆయన వ్యూహం వంద శాతం ఫలించింది. బీజేపీ క్యాడర్ లో ఉత్సాహం వచ్చింది.గజ్వేల్లో కేసీఆర్ చేయని పని.. రైతుల కోసం వెళ్లిన బీజేపీ నేతలుఈ యాత్రలో భాగంగా బీజేపీ బృందం గజ్వేల్ నియోజకవర్గాన్ని సందర్శించడం ఒక హైలైట్. తన సొంత నియోజకవర్గంలో రైతులు ఇంత ఇబ్బంది పడుతున్నా మాజీ సీఎం కేసీఆర్ కనీసం అటువైపు కన్నెత్తి చూడలేదు. కానీ బీజేపీ నేతలంతా కలిసి అక్కడికి వెళ్లడంతో కలెక్టర్ ఒకే రోజు 30 లారీలను తెప్పించి ధాన్యం తరలింపు చేపట్టారు.

### రేవంత్ రెడ్డి సర్కార్ను ఢీకొట్టే సత్తా..

పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో విజయం తర్వాత కేంద్ర బీజేపీ తదుపరి టార్గెట్ తెలంగాణే, అధికార కాంగ్రెస్ పార్టీని, సీఎంరేవంత్ రెడ్డిని సమర్థవంతంగా ఢీకొట్టగల లీడర్ తెలంగాణ బీజేపీకి అవసరం. ఏలేటి మహేశ్వర్ రెడ్డి మొదటి నుంచీ పార్టీ కోసం గట్టిగా నిలబడుతూ, ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టే అంశాలను ముందే గుర్తిస్తున్నారు. దీనిలో భాగంగానే ప్రారంభించిన 'రైతు గోస.. బీజేపీ భరోసా' యాత్రలో ఆయన.. ప్రభుత్వ అబద్ధపు లెక్కలను తూర్పారబడుతూ, క్షేత్రస్థాయి ఆధారాలతో నిలదీస్తున్న తీరు రైతాంగాన్ని ఆకట్టుకుంటోంది.యాత్రలో భాగంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. "రేవంత్ రెడ్డి హైదరాబాద్లో ఉన్న రియల్ ఎస్టేట్ దందా, కమిషన్ల దందాలో మునిగిపోయి, ఈ రోజు రాష్ట్రాన్ని, రైతన్నను గాలికి వదిలేసిన విషయం వాస్తవం కాదా?" అని నేరుగా ప్రశ్నించారు. ఫలితంగా ప్రభుత్వం దిగివచ్చి యుద్ధప్రాతిపదికన కొనుగోళ్లు ప్రారంభించింది. చివరకు సీఎం రేవంత్ రెడ్డి కొనుగోళ్ల ప్రక్రియలో మహిళా సంఘాలను భాగస్వామ్యం చేస్తామని ప్రకటించడం కూడా మహేశ్వర్ రెడ్డి గారి ఒత్తిడి, బీజేపీ క్షేత్రస్థాయి పోరాటం వల్లే సాధ్యమైంది.

## నిరుద్యోగ యువతకు సువర్ణ అవకాశం
## న్యాక్ ద్వారా శిక్షణ -- ఉపాధి కల్పన
## సద్వినియోగం చేసుకోవాలని కోరిన కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), మే 27 : నిజామాబాద్ జిల్లాలోని నిరుద్యోగ యువతకు విరివిగా ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్ (న్యాక్) ద్వారా ఎలక్ట్రిషియన్, ప్లంబర్, మేసన్, టైలరింగ్ ట్రేడ్లలో మూడు నెలల శిక్షణ కార్యక్రమం ప్రారంభించబడుతోందని కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు నెలల శిక్షణ కాలానికి గాను రూ. 18,000 రుసుము ఉండగా, జిల్లా యంత్రాంగం తరపున 50 శాతం రాయితీని కల్పిస్తామని అన్నారు. అభ్యర్థులు కేవలం రూ. 9000 రుసుము(నెలకు మూడు వేల చొప్పున) మాత్రమే చెల్లించి, పై ట్రేడ్ లలో శిక్షణ పొందవచ్చని సూచించారు. శిక్షణ కాలంలో అనుభవజ్ఞులైన ట్రైనర్లచే అభ్యర్థులకు నైపుణ్యాభివృద్ధి కోసం ప్రాక్టికల్స్ తో పాటు థియరీలో నాణ్యమైన శిక్షణ అందించబడుతుందని అన్నారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు కూడా కల్పించబడతాయని కలెక్టర్ తెలిపారు. శిక్షణ సందర్భంగా ఉచిత యూనిఫామ్, ఉచిత స్టేషనరీ, అధునాతన, సాంకేతికతతో కూడిన యంత్ర పరికరాలతో ప్రాక్టికల్ ట్రైనింగ్, అనుభవజ్ఞులైన ఇన్స్ట్రక్టర్లచే సమర్ధవంతమైన శిక్షణ, న్యాక్ ద్వారా గుర్తింపు పొందిన సర్టిఫికేట్ అందిచబడతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వంచే గుర్తింపు కలిగిన న్యాక్ సంస్థ ద్వారా ఇదివరకు వివిధ ట్రేడ్లలో విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు పూర్తి స్థాయిలో 100 శాతం ఉపాధి అవకాశాలు కల్పించబడినాయని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. శిక్షణ తరగతులను న్యాక్ అధికారులు కట్టుదిట్టంగా పర్యవేక్షణ జరుపుతారని, అభ్యర్థులకు నాణ్యమైన శిక్షణ అందేలా కృషి చేస్తారని అన్నారు. పదవ తరగతి ఆ పై విద్యార్హతలు కలిగి ఉండి, 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల నిరుద్యోగ యువతీ, యువకులు ప్రస్తుతం ఎలక్ట్రిషియన్, ప్లంబర్, మేసన్, టైలరింగ్ ట్రేడ్లలో మూడు నెలల శిక్షణ పొందేందుకు అర్హులని సూచించారు. ఆసక్తి, అర్హత కలిగిన వారు 2026 జూన్ 09వ తేదీ లోపు నిజామాబాద్ కలెక్టరేట్ సమీపంలో గల న్యాక్ కేంద్రంలో నేరుగా దరఖాస్తులను అందించవచ్చని అన్నారు. వివరాలకు న్యాక్ కేంద్రం సహాయ సంచాలకులు లింబాద్రి, సెల్ నెంబర్: 9296507557 ను సంప్రదించవచ్చని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## బక్రీద్ పండుగ సందర్భంగా మునుగోడు రోడ్డులోని ఈద్గా ప్రాంగణాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మే 27 .(లోకల్ గైడ్)బక్రీద్ పండుగను పురస్కరించుకొని మునుగోడు రోడ్డులో ఉన్న ఈద్గా వద్ద చేపట్టిన ఏర్పాట్లను నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పరిశీలించారు.ప్రార్థనలకు భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు హాజరయ్యే అవకాశమున్న నేపథ్యంలో భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సౌకర్యాలు, తాగునీరు, పరిశుభ్రత తదితర అంశాలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.పండుగ సందర్భంగా సామరస్య వాతావరణాన్ని కాపాడాలని, యువత సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్టులు చేయకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి, ఎస్బి సీఐ ఆది రెడ్డి, 1 టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి,జిల్లా గ్రంధాలయ చైర్మన్ హాఫీజ్ ఖాన్,డిప్యూటీ మేయర్ ఆమేర్,కార్పొరేటర్స్,ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వినతిపత్రం సమర్పించిన కాంగ్రెస్ నాయకులు



లోకల్ గైడ్ ' ఖమ్మం ఖమ్మం జెడ్పీ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఇనుప మెట్లు నిర్మాణం,ఫౌంటెన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తిఖమ్మం జిల్లా హెడ్ క్వార్టర్స్ లోని జెడ్పీ (గ్రా) సెంటర్ వద్ద గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం వద్ద పుష్ప అలంకరణ అవసరాలకు గాను ఇనుప మెట్లు నిర్మాణంతో పాటు ఫౌంటెన్ ఏర్పాటు చేసి,అత్యాధునిక హంగులతో సుందరీకరించాలని కోరుతూ గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (డిప్యూటీ సీఎం) శ్రీ భట్టి విక్రమార్క గారికి కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఖమ్మంలోని ఉప ముఖ్యమంత్రి గారి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఈ వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు వేల్పుల మురళి మాట్లాడుతూ... ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి భారీ విగ్రహం కుల, మత, వర్గాలకు అతీతంగా ప్రజలందరికీ ఒక దివ్య సూచికగా నిలిచిందని పేర్కొన్నారు. నిత్యం ఎంతోమంది ప్రజలు, నాయకులు ఇక్కడికి వచ్చి బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తుంటారని తెలిపారు.అయితే,పుష్ప అలంకరణలు చేయడానికి మరియు పూలమాలలు వేయడానికి వీలుగా అక్కడ ఒక పటిష్టమైన ఇనుప మెట్లు నిర్మాణం చేసి,అలాగే ఆ ప్రాంతాన్ని మరింత శోభాయమానంగా మార్చేందుకు ఫౌంటెన్ ఏర్పాటు చేసి అత్యాధునిక హంగులతో సరికొత్తగా తీర్చిదిద్దాలని డిప్యూటీ సీఎం గారిని కోరారు. దీనిపై ఉప ముఖ్యమంత్రి గారు సానుకూలంగా స్పందించి అంబేద్కర్ గారి విగ్రహం వద్ద ఇనుప మెట్లు నిర్మాణం మరియు పౌంటెన్ నిర్మించాలని అధికారులకు చెప్పడం సంతోషకరమణి నాయకులు తెలిపారు.ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో, కుక్కల రాజా, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ రఫీ షేక్, సొసైటీ డైరెక్టర్ సుందర్ రావు, మెరుగు రతన్ రాజు,కోమిరే నాగేశ్వరావు,పి. ప్రసాద్,దారమళ్ళ భాస్కర్,దీూఖీ నాయకులు రాజశేఖర్,కోర్లకంటి ప్రకాష్ రావు,తమ్మారపు బ్రాహ్మం తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ..
## అల్లా దయతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి

బక్రీద్ పండుగ శుభాకాంక్షలు..మాజీ మంత్రి ఎమ్మెల్యే టి.హరీశ్ రావ్ గారు..



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) మే 27:బక్రీద్(ఈద్-ఉల్-అధా)పర్వదినం సందర్భంగా మాజీమంత్రి,ఎమ్మెల్యే హరీష్‌రావు ముస్లిం సోదర,సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు.భక్తి,త్యాగానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ అందరి జీవితాల్లో సుఖశాంతులను నింపాలని ఆకాంక్షించారు.త్యాగం,సహనం బక్రీద్‌పండుగ ఇచ్చే గొప్ప సందేశాలన్నారు.దైవప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ఎంతో భక్తిభావం ,విశ్వాసం,కరుణ,ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలన్నారు.హజ్రత్ ఇబ్రహీం స్ఫూర్తిగా అందరూ సాటివారిని ఆదరిస్తూ సహృదయంతో ముందుకు సాగాలన్నారు.అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని అభిలషించారు.ఈ సంవత్సరం హజ్ యాత్ర పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు.అల్లా దయతో ప్రజలందరూ ఆరోగ్యంగా,సంతోషంగా ఉండాలని ప్రార్థిస్తున్నానన్నారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే కల్లాల్లో తడిసిన వడ్లు
## ప్రతి గింజనూ కొనాలి: హరీశ్‌రావు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) మే 27:సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల కేంద్రంతో పాటు గోనపల్లి, ఇబ్రహీంనగర్ గ్రామాల్లోని వడ్ల కొనుగోలు కేంద్రాలను మాజీమంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి.హరీశ్ రావ్ సందర్శించారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో కన్నీళ్లు పెట్టుకుంటున్న రైతులకు ధైర్యం చెబుతూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం సకాలంలో వడ్లు కొనుగోలు చేయకపోవడం వల్లే రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం మీడియాతో మాట్లాడిన హరీశ్‌రావు.. కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు రైతులను మోసం చేస్తూ బాధ్యతలను విస్మరించాయని విమర్శించారు. రాష్ట్రంలో ఇంకా సగం ధాన్యం కల్లాల్లోనే ఉండగా ప్రభుత్వం 80 శాతం కొనుగోళ్లు పూర్తయ్యాయని చెప్పడం వాస్తవాలకు విరుద్ధమన్నారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని వెంటనే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించి ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రతి గింజనూ కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.రైస్ మిల్లర్లు బస్తాకు 43 కిలోలు వేయాలని ఒత్తిడి చేస్తూ రైతులను బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని ఆరోపించారు. ఏ-గ్రేడ్ వడ్లను కూడా బీ-గ్రేడ్‌గా నమోదు చేసి రైతులకు భారీ నష్టం కలిగిస్తున్నారని అన్నారు. క్వింటాల్‌కు 3 నుంచి 5 కిలోల తరుగు పేరుతో, అలాగే గ్రేడ్ మార్పుతో రైతుల నుంచి వేల రూపాయలు దోచుకుంటున్నారని మండిపడ్డారు.రవాణా ఛార్జీలు, హమాలీ, కాంటా డబ్బులు అన్నీ రైతులపైనే మోపుతున్న ప్రభుత్వం పూర్తిగా రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో ఎరువులు, వడ్ల కొనుగోళ్లలో ఎప్పుడూ ఇబ్బందులు రాలేదని గుర్తుచేశారు.బక్రీద్ పండుగ నేపథ్యంలో లారీ డ్రైవర్లు అందుబాటులో ఉండరని, అందువల్ల ప్రభుత్వం వారం రోజుల పాటు ఇసుక తవ్వకాలు, రవాణా నిలిపివేసి ఆ లారీలను వడ్ల రవాణాకు వినియోగించాలని సూచించారు. రైతులు ముఖ్యమా, ఇసుక ఆదాయం ముఖ్యమా అన్నది ప్రభుత్వం తేల్చుకోవాలని హరీశ్‌రావు అన్నారు.

## గీతంలో నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ బీ.ఎడ్. కోర్సులు
## 2026-27 నుంచి ప్రారంభం.. ఎన్‌సీఈటీ అర్హత తప్పనిసరి

పఠాన్ చేరు, మే 27 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ళిగీతం డీమ్డ్ యూనివర్సిటీ లో 2026-27 విద్యా సంవత్సరం నుంచి నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ (ఐటీఈపీ)ను ప్రారంభించనున్నట్లు యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రిచా శర్మ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా బి.ఏ.-బి.ఎడ్., బి.ఎస్సీ.-బి.ఎడ్. నాలుగేళ్ల డ్యుయల్ మేజర్ అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీలను అందించనున్నట్లు వెల్లడించారు. భారత జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ)-2020కు అనుగుణంగా ఈ కోర్సులను రూపొందించినట్లు ఆమె పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ అనంతరం విద్యార్థులు నేరుగా ఉపాధ్యాయ విద్యను అభ్యసించేలా ఈ సమగ్ర కార్యక్రమాన్ని రూపొందించామని తెలిపారు. భవిష్యత్తులో సమర్థవంతమైన, బహుముఖ పరిజ్ఞానం కలిగిన ఉపాధ్యాయులను తయారు చేయడమే లక్ష్యమన్నారు. ఈ నాలుగేళ్ల కోర్సులో విషయ పరిజ్ఞానంతో పాటు బోధనా పద్ధతులు, తరగతి గది నిర్వహణ, విలువలు, నైతికత, సమ్మిళిత విద్య, బాల్యదశ విద్య, ప్రాథమిక అక్షరాస్యత, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాధాన్యత ఇస్తామని వివరించారు. కొత్త పాఠశాల విద్యా నిర్మాణమైన 5ం3ం3ం4 విధానానికి అనుగుణంగా ఫౌండేషనల్, ప్రిపరేటరీ, మిడిల్, సెకండరీ దశల కోసం ఉపాధ్యాయులను సిద్ధం చేసేలా కోర్సు రూపొందించబడిందన్నారు. సంప్రదాయ ఐదేళ్ల బి.ఎడ్. విధానంతో పోలిస్తే విద్యార్థులు ఒక సంవత్సరం ఆదా చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. దేశవ్యాప్తంగా సుమారు 223 భాగస్వామ్య విద్యాసంస్థలలో, ఐఐటీలు, ఎన్ఐటీలు, ప్రాంతీయ విద్యా సంస్థలు, కేంద్ర, రాష్ట్ర విశ్వవిద్యాలయాలతో పాటు గీతంలో కూడా ఈ కోర్సులు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. మొత్తం 16,950 సీట్లు దేశవ్యాప్తంగా లభ్యమవుతాయని తెలిపారు. ఈ కోర్సుల్లో ప్రవేశాలు జాతీయ ఉమ్మడి ప్రవేశ పరీక్ష ఎన్‌సీఈటీ- 2026 ఆధారంగా నిర్వహించ నున్నట్లు వెల్లడించారు. పరీక్షలో సాధించిన ర్యాంకు, అర్హత ఆధారంగా విద్యార్థులకు ప్రవేశాలు కల్పించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాల కోసం 95424 24259, 95424 24266 నంబర్లను సంప్రదించవచ్చని, లేదా ళిగీతం అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

## ప్రతిభా పురస్కారాల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి :పి ఆర్ టి యు



నారాయణపేట మే 27:పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వ ర్యంలో ఈ నెల 29 న నిర్వ హించే ప్రతిభ పురస్కారాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు యాదగిరి జనార్ధన్ రెడ్డి,ప్రధాన కార్యద ర్శి పల్లె వెంకట్ రెడ్డి కోరారు. బుధవారంనారాయణపేట జిల్లా కేంద్రంలోని ఆదర్శ బిఈడి కాలేజీలో నిర్వహిం చిన పత్రికా విలేకరుల సమా వేశంలో వారు మాట్లాడుతూ పాఠశాల విద్యను పూర్తిచేసు కుని ఉన్నత విద్యకు వెళ్తున్న జిల్లాలోని ప్రభుత్వ యాజ మాన్యంలోని అన్ని రకాల ప్రభుత్వ,జిల్లా పరిషత్, కేజీ బీవీ, మోడల్,అన్ని రకాల గురుకుల పాఠశాలలలో చది వి ప్రతి పాఠశాల నుండి మొదటి రెండు స్థానాల్లో నిలి చిన విద్యార్థులను ప్రోత్స హించుటకు,అదేవిధంగా ఇంతటి చక్కటి ఫలితాలు సాధించడానికి అహర్నిశలు కృషిచేసిన పాఠశాలల ఉపా ధ్యాయ బృందమును ప్రోత్స హించుటకు అన్ని పాఠశా లల ప్రధానోపాధ్యాయుల సన్మాన కార్యక్రమం ఈ నెల తేదీ 29 నాడు శుక్రవారం అంజన గార్డెన్లో ఉదయం 9 గంటలకు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి, స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం పరిణికా రెడ్డి , తెలం గాణ రాష్ట్రంలో ఏకైక ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డి ఎచ్. ప్రియాంక,జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎం గోవిందరాజు, పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు, ప్రధా న కార్యదర్శి లు,స్థానిక ప్రజా ప్రతినిధులు విద్యాశాఖ అధి కారులు పాల్గొంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు అన్ని పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు సంఘ కార్య కర్తలు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరా రు.ఈ సమావేశంలో నారా యణ పేట మండలం అధ్య క్షులు ఎం. రఘువీర్, దామ ర్ గిద్ద మండలం అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి,కృష్ణ మండలం అధ్యక్షులు దండు శేఖర్ తదితరులు పాల్గొ న్నారు.

## ప్రొఫెసర్ కే. నాగేశ్వర్ పై అక్రమ కేసు అరెస్టు యత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి



నారాయణపేట మే 27:ప్రముఖ విద్యావేత్త, రాజకీ య విశ్లేషకులు, మాజీ ఎమ్మె ల్సీ ప్రొఫెసర్ కే. నాగేశ్వర్ పై ఆంధ్రప్రదేశ్ పోలీసులు అక్ర మంగా కేసు నమోదు చేయ డాన్ని, ఆయనను అరెస్టు చేయడానికి ప్రయత్నించ డాన్ని సీపీఎం నారాయణపేట జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని జిల్లా కార్యదర్శి బి.వెంకట్రామిరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సమాజంలో జరుగుతున్న పరిణామాలపై, ప్రజా వ్యతిరే క విధానాలపై నిరంతరం నిష్పక్షపాతంగా విశ్లేషణాత్మ కంగా మాట్లాడే ప్రొఫెసర్ నాగేశ్వర్ గొంతు నొక్కేందుకే ఈ అక్రమ కేసులు బనాయిం చారన్నారు.ప్రశ్నించే గొంతుక లపై పోలీసులను ప్రయో గించి భయభ్రాంతులకు గురిచేయాలని చూడటం ప్రజాస్వామ్యాన్ని పరిహసిం చడమే అన్నారు. ఇది ము మ్మాటికీ భావప్రకటనా స్వేచ్ఛపై జరుగుతున్న దాడి అన్నారు.ప్రొఫెసర్ నాగేశ్వర్ పై పెట్టిన అక్రమ కేసులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తక్షణ మే బేషరతుగా ఉపసంహరిం చుకోవాలనీ. అరెస్టు ప్రయ త్నాలను విరమించుకో వాలనీ డిమాండ్ చేశారు."ప్రజాస్వామ్యంలో విమర్శ లను, విశ్లేషణలను స్వీకరిం చాల్సింది పోయి, ఇలా అక్ర మ కేసులతో వేధించడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ కు సీపీఎం పూర్తి మద్దతు ప్రకటిస్తోంద న్నారు. ఈ అక్రమ కేసులకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య వాదులంతా కలిసికట్టుగా పోరాడాలనీ కోరారు.ఇలాంటి నిర్బంధ చర్యల ద్వారా ప్రజాస్వామ్య గళాన్ని నొక్కలేరని, ప్రభుత్వం ఇప్పటికైనా తన వైఖరిని మార్చుకోకపోతే పెద్ద ఎత్తున నిరసనలు తప్పవని హెచ్చరించారు.

## రైతుల బాధలు పట్టని ప్రభుత్వం తడిసిన ధాన్యానికి పరిహారం ఇవ్వాలి

బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి శ్యామ్



నారాయణపేట మే 27:తెలంగాణ రాష్ట్రంలో రైతు లు ఎంతో కష్టపడి పండించి న వడ్లు కొనుగోలు కాక కొనుగోలు కేంద్రాల వద్దే పేరుకుపోతున్నాయనీ రైతుల బాధలు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బిజెపి నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రోజుల తరబడి ఎదురు చూస్తున్న రైతులకు సరైన సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేశం వ్యక్తం చేశారు. ఇప్ప టికే అకాల వర్షాలతో వడ్లు తడిసిపోవడంతో రైతులు భారీ నష్టాలను చవిచూస్తు న్నారన్నారు.పండించిన పంటకు ధర రాక, కొనుగోలు ఆలస్యం కావడం, తడిసిన ధాన్యాన్ని తిరస్కరించడం వల్ల రైతు ఆవేదనలో ఉన్నా డనీ అన్నారు.రైతు చెమట తో పండిన ప్రతి గింజకు విలువ ఇవ్వాల్సిన ప్రభు త్వం, రైతుల కన్నీళ్లు కనిపిం చకపోవడం దురదృష్ట కరనన్నారు.రైతుల సమ స్యలు ప్రభుత్వానికి కనిపించడం లేదా?అని ప్రశ్నించారు.రైతు కష్టం గుర్తు కురాకపోతే, రైతు సంక్షేమం గురించి మాట్లాడే హక్కు ప్రభుత్వానికి లేదని అన్నా రు.వెంటనే వడ్ల కొనుగోళ్లను వేగవంతం చేయాలనీ, అకాల వర్షాలతో నష్టపోయి న రైతులకు తక్షణ పరిహారం అందించాలనీ, రైతును ఆదుకునే చర్యలు వెంటనే చేపట్టాలనీ డిమాండ్ చేశారు.

## పేటలో భారీ వర్షం

జిల్లావ్యాప్తంగా656మి.మి వర్షం నమోదు



నారాయణపేట మే 27:నారాయణపేట జిల్లా వ్యాప్తంగా మంగళవారం అర్ధరాత్రి నుంచి భారీ వర్షం కురిసింది.జిల్లాలో 656.6.మీ.మీ వర్షపాతం నమోదు అయింది.జిల్లాలో అత్యధికంగా నర్వ మండలంలో 89.4 మీ.మీ వర్షం కురియగా అత్యల్పంగా మక్తల్ మండలంలో 18.4 మీ.మీ వర్షపాతం నమోదు అయింది.జిల్లా లోని మిగతా మండలాల్లో దామరిగిద్ద మండలం లో 59.2 మీ.మీ,నారాయణపేట మండలంలో 54.6 మీ.మీ,ఉట్కూర్ మండలంలో 49.4 మీ.మీ,మాగనూర్ మండలం లో 30.6 మీ.మీ,కృష్ణ మండలం లో 31.4 మీ.మీ,మద్దూరు మండలం లో 80 మీ.మీ, కోసిగి మండలంలో 54.2 మీ.మీ,గుండుమాల మండలం లో 42 మీ.మీ,కొత్తపల్లి మండలంలో 42 మీ.మీ వర్షపాతం నమోదు అయింది.సాధారణ వర్ష పాతం 50.5 మీ.మీ ఉండగా 656.6 మీ.మీ వర్షం కురియడం విశేషం.వర్షం కురియడంతో వాతావరణం చల్లబడి ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

## ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం నిర్లక్ష్యం.. ఆలస్యానికి రైతులు చెల్లిస్తున్నారు మూల్యం

తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనాలి -- రైతులకు అధైర్యపడోద్దని భరోసా ఇచ్చిన రసమయి బాలకిషన్



బెజ్జంకి, (లోకల్ గైడ్) మే 27: సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా తడిసిపోయిన వరి, మక్క, పొద్దుతిరుగుడు పంటలను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ స్వయంగా పరిశీలించారు. స్థానిక మార్కెట్ యార్డును సందర్శించిన ఆయన అక్కడ గుమికూడిన రైతులతో మాట్లాడి వారి సమస్యలను నేరుగా తెలుసుకున్నారు.అకాల వర్షాలతో పంటలు తడిసి భారీ నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు జాప్యం కారణంగా కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యం వర్షంలో తడవడంతో నాణ్యత తగ్గిపోయిందని తెలిపారు. కొనుగోళ్లలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో పాటు లారీలు ఏర్పాటు చేయకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు వాపోయారు.ఈ నేపథ్యంలో రసమయి బాలకిషన్ సంబంధిత అధికారులు, ఆర్డీఓతో ఫోన్లో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. తడిసిన ధాన్యాన్ని ఎలాంటి తరుగు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.రైతులు అధైర్యపడొద్దని, తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చిన ఆయన.. రైతులు నష్టపోకుండా తక్షణ సహాయం అందించాలని స్పష్టం చేశారు. కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతుల పట్ల సానుభూతితో వ్యవహరించాలని అధికారులకు సూచించారు.

## ఉద్యోగ సాధనలో నిరుద్యోగ యువతకు ఎస్సీ స్టడీ సర్కిల్ వేదికగా నిలవాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,మే27(లోకల్ గైడ్ న్యూస్):వడ్డేపల్లి సమీపంలో ఉన్న ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్హనుమకొండ : నిరుద్యోగ యువతకు ఉద్యోగ సాధనలో ఎస్సీ స్టడీ సర్కిల్ ఒక బలమైన వేదికగా నిలవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.బుధవారం వడ్డేపల్లి సమీపంలో ఉన్న ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత శిక్షణ పొందుతున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. స్టడీ సర్కిల్ ద్వారా అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలు, వివిధ ప్రభుత్వ ఉద్యోగాలను సాధించిన వివరాలను కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ఇక్కడ చేరిన ప్రతి విద్యార్థి లక్ష్య సాధన దిశగా ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా కృషి చేయాలని పేర్కొన్నారు. పేద నిరుద్యోగ యువతకు నాణ్యమైన, ఉన్నత ప్రమాణాలతో కూడిన ఉచిత శిక్షణ అందించి పోటీ పరీక్షల్లో విజేతలుగా తీర్చిదిద్దడం స్టడీ సర్కిల్ ప్రధాన లక్ష్యమని తెలిపారు.డిగ్రీ పూర్తిచేసి వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు స్టడీ సర్కిళ్లు అన్ని విధాలుగా ఉపయోగపడతాయని అన్నారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తులో ఉన్నత అధికారులుగా ఎదగగల అవకాశాన్ని జారవిడవకుండా క్రమశిక్షణతో శ్రమించాలని పిలుపునిచ్చారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువత ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, ఉచిత శిక్షణను పూర్తిగా వినియోగించుకొని తమ లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ హనుమకొండ జిల్లా అధికారి బి. నిర్మల , స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ కె. జగన్మోహన్, వార్డెన్ కృష్ణ , కనకరాజు, బి. కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు ప్రస్తావించిన ఆర్టీసీ డ్రైవర్‌పై వేటు..?

### పెట్రోల్ ధరలపై నిరసనలో కాంగ్రెస్ ఎమ్మెల్యేకు ప్రశ్నించిన ఆశోక్‌కు డ్యూటీ నిలిపివేత ఆదేశాలు ఇచ్చినట్టు ప్రచారం




హైదరాబాద్, మే 27 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలపై కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఓ ఆర్టీసీ డ్రైవర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాలలో చర్చనీయాంశంగా మారాయి. పెట్రోల్ ధరల పెరుగుదలపై రోడ్డెక్కిన కాంగ్రెస్ ఎమ్మెల్యేను ఉద్దేశించి, "ముందు రైతుల వడ్లు, మక్కల సమస్యల గురించి పట్టించుకోండి" అని ప్రశ్నించిన ఆర్టీసీ డ్రైవర్ ఆశోక్‌కు విధుల నుంచి తప్పించాలని రీజనల్ మేనేజర్ నుంచి మౌఖిక ఆదేశాలు వచ్చాయని సమాచారం వెలువడుతోంది. ఈ ఘటనపై రైతు సంఘాలు, పలు ప్రజాసంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. రైతుల పంటలకు సరైన ధరలు, కొనుగోలు సమస్యలు, వడ్లు, మక్కల ఇబ్బందుల గురించి మాట్లాడిన ఉద్యోగిపై చర్యలు తీసుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల సమస్యలను ప్రస్తావించినందుకే ఉద్యోగులను లక్ష్యంగా చేసుకోవడం సరైంది కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో రైతులు వడ్లు, మక్కల కొనుగోళ్ల విషయంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాంటి సమయంలో ప్రజల తరఫున మాట్లాడిన ఆర్టీసీ ఉద్యోగిపై వేటు వేయడం అన్యాయమని విమర్శకులు అంటున్నారు. రైతుల సమస్యల గురించి మాట్లాడితేనే వేటు వేస్తే, రేపు ప్రజలు కూడా ప్రభుత్వంపై వేటు వేయడానికి వెనుకాడరు అని సామాజికవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ వ్యవహారంపై ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పష్టత ఇవ్వాలని, ఆశోక్‌పై తీసుకున్న చర్యల వివరాలను వెల్లడించాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. రైతుల సమస్యలపై స్పందించే వారిని అణగదొక్కే ప్రయత్నాలు మానుకోవాలని, ప్రజాస్వామ్యం లో ప్రతి ఒక్కరికీ అభిప్రాయం వ్యక్తం చేసే హక్కు ఉందని వారు పేర్కొంటున్నారు.

## ఈదులకుంట చెరువుకు విముక్తి

-ఎన్జీటీ ఆదేశాలతో కదిలిన యంత్రాంగం..కబ్జాల కూల్చివేత

-రూ.1000 కోట్ల భూమిపై కన్నేసిన కబ్జాదారులు

-హైడ్రా చర్యలతో అర్ధరాత్రి వరకు కొనసాగిన ఫెన్సింగ్



సైబరాబాద్, మే 27 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైటెక్ సిటీ సమీపంలోని విలువైన ఈదులకుంట చెరువు భూమిపై జరిగిన భారీ ఆక్రమణలపై చివరకు అధికార యంత్రాంగం కదిలింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ గ్రామ సర్వే నెంబర్ 7లో సుమారు 6.05 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈదులకుంట చెరువు స్థలం గత కొంతకాలంగా భూ కబ్జాదారుల కబంధహస్తాల లో చిక్కుకుంది. రూ.1000 కోట్లకు పైగా విలువ చేసే ఈ భూమిని లక్ష్యంగా చేసుకుని కొందరు నిర్మాణ సంస్థలు చెరువు భూమిలో అక్రమ నిర్మాణాలకు యత్నించినట్టు ఆరోపణలు వచ్చాయి. ఈ అంశంపై దినపత్రికలలో వరుస కథనాలు ప్రచురితమవడంతో పాటు స్థానిక ప్రజా సంఘాలు, ముఖ్యంగా సీపీఎం నాయకత్వం తీవ్ర స్థాయిలో ఉద్యమం చేపట్టాయి. శేరిలింగంపల్లి జోన్ సీపీఎం కార్యదర్శి చల్ల శోభన్ చెరువు పరిరక్షణ కోసం నిరంతర పోరాటం కొనసాగించారు. హైడ్రాకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో చివరకు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ)ను ఆశ్రయించారు. ఎన్జీటీ కోర్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని వివరణ కోరుతూ, చెరువు ఆక్రమణలపై చర్యలు తీసుకుని నివేదిక సమర్పించాలని ఆదేశించడంతో ఉన్నతాధికారులలో చలనం వచ్చింది. దీంతో మంగళవారం సాయంత్రం శేరిలింగంపల్లి రెవెన్యూ అధికారులు, హైడ్రా సిబ్బంది సంయుక్తంగా జేసీబీలతో రంగంలోకి దిగారు. చెరువు పరిసరాలలో నిర్మించిన షెడ్లు, టిన్ షీట్ ప్రహరీలను కూల్చివేశారు. ఎన్ఎంఎన్ కన్స్ట్రక్షన్స్ పేరిట చెరువు స్థలాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని అపార్ట్‌మెంట్ నిర్మాణాలకు సన్నాహాలు చేసినట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. కూల్చివేతలను అడ్డుకునేందుకు నిర్మాణ సంస్థకు చెందిన కొందరు సిబ్బంది, అనుచరులు అధికారులను బెదిరించే ప్రయత్నం చేసినప్పటికీ ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉండటంతో అధికారులు వెనక్కి తగ్గలేదు. శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి మండలాల సరిహద్దు ప్రాంతం కావడంతో గతంలో అధికారులు "ఓవర్‌ల్యాపింగ్" పేరుతో బాధ్యతలు ఒకరిపై ఒకరు నెట్టేసినట్టు విమర్శలు వినిపించాయి. ఈ నిర్లక్ష్యాన్ని ఆసరాగా చేసుకున్న కబ్జాదారులు చెరువు భూమిలో తవ్వకాలు, ఫెన్సింగ్ పనులు చేపట్టారని స్థానికులు చెబుతున్నారు. అయితే ఎన్జీటీ జోక్యంతో పరిస్థితి మారింది. చెరువు చుట్టూ హైడ్రా ఆధ్వర్యంలో అర్ధరాత్రి వరకు ఫెన్సింగ్ పనులు కొనసాగాయి. దీర్ఘకాలంగా వివాదంలో ఉన్న ఈదులకుంట చెరువుకు చివరకు రక్షణ చర్యలు ప్రారంభమవడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఐఐటీ జంక్షన్ వద్ద రోడ్డు అభివృద్ధి పనులను పరిశీలించిన సైబరాబాద్ సీపీ

-ట్రాఫిక్ సమస్యలు తగ్గించేలా సమన్వయంతో పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచన



సైబరాబాద్, మే 27 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్ మంగళవారం గచ్చిబౌలి ఐఐటీ జంక్షన్ వద్ద కొనసాగుతున్న రోడ్డు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఐటీ కారిడార్ ప్రాంతంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు నిర్మిస్తున్న మల్టీ లెవల్ ఫ్లైఓవర్లు, అండర్‌పాస్ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎంసి ఇంజినీరింగ్ విభాగ అధికారులు, సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్ అధికారులు నిర్మాణ పనుల వివరాలను సీపీకి తెలియజేశారు. జంక్షన్ పరిసర ప్రాంతాలలో ప్రస్తుత ట్రాఫిక్ పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించిన సీపీ, నిర్మాణ పనుల సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమర్థవంతమైన ట్రాఫిక్ మళ్లింపులు అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యామ్నాయ రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని, వాహనాల రాకపోకలు సాఫీగా సాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ముఖ్య ప్రాంతాలలో సూచిక బోర్డులు, బ్యారికేడ్లు, తగిన లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన ప్రాంతాలలో ట్రాఫిక్ సిబ్బందిని నియమించాలని తెలిపారు. ప్రాజెక్టు పనులు నిర్ణీత గడువులో పూర్తి అయ్యేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సీపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ ట్రాఫిక్ డీసీపీ శేషాద్రిని రెడ్డి, ట్రాఫిక్ ఏడీసీపీ హనుమంత రావు, సిఎంసి ఇంజినీరింగ్ విభాగ అధికారులు, ఇతర పోలీసు ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ వర్చువల్ మహానాడులో పాల్గొన్న పేట జిల్లా టీడీపీ నాయకులు



నారాయణపేట మే 27: మహబూబ్ నగర్ జిల్లా టిడిపి పార్లమెంటు నియోజకవర్గం షాద్ నగర్ లో బుధవారం నిర్వహించిన టీడీపీ వర్చువల్ మహానా డులో నారాయణ పేట జిల్లా దామరగిద్ద మండలం నుండి మహబూబ్ నగర్ జిల్లా టిడి పి పార్లమెంటు నియోజకవర్గ మాజీ ఉపాధ్యక్షుడు రాము లు యాదవ్ ,మండల పార్టీ అధ్యక్షుడు లింగారెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ మొగులప్ప, ప్రధాన కార్యదర్శి అశోక్, ఈరన్న గౌడ్ ,వేంకటప్ప, నర్సప్ప ,కన్నప్ప ,బుగ్గప్ప, రచప్ప,రంగయ్యలు పాల్గొన్నారు. మహానాడు లో స్త్రీ శక్తి మహిళా సాధికారత మహిళలకు తెలుగుదేశం పార్టీ 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని జాతీయ వర్కిం గ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ బాబు,ఈరోజు జరిగిన మహానాడులో ప్రకటించారు. ఈ తీర్మానాన్ని మహిళలు మహానాడులో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డుతో సహా మంత్రులు ఎమ్మెల్యేలు అందరు ముక్తకంఠంతో చప్పట్లతోటి తీర్మానాన్ని ఆమోదించారనీ తెలిపారు.

## వల్లభి వద్ద నల్లబెల్లం పట్టివేత..




లోకల్ గైడ్ ' ముదిగొండ' ఖమ్మం జిల్లా ఇద్దరు నిందితుల అరెస్ట్.. నాటుసారా తయారీ ముడిపదార్థాల సరఫరాపై ఎక్సైజ్ అధికారులు ప్రత్యేక నిఘా పెట్టారు.విశ్వసనీయ సమాచారంతో ముదిగొండ మండలం వల్లభి వద్ద నిర్వహించిన తనిఖీల్లో 500 కిలోల బెల్లం,50 కిలోల పటిక పట్టుబడినట్లు నేలకొండపల్లి ఎక్సైజ్ సీఐ రమేష్ వెల్లడించారు మహబూబాబాద్ జిల్లాకు చెందిన ఇద్దరు నిందితులను గుర్తించి కేసు నమోదు చేశారు. ఈ అక్రమ నెట్వర్క్‌ని సరఫరాదారులు, కొనుగోలుదారుల వివరాలను కూడా సేకరిస్తున్నట్లు తెలిపారు

## ముస్లీం సోదర, సోదరీమణులకు బక్రీద్



లోకల్ గైడ్ ' ఖమ్మం" పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి పువ్వాడ. ముస్లిం సోదర, సోదరీమణులకు రాష్ట్ర రవాణా శాఖ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగానికి, సహనానికి ప్రతీకగా బక్రీద్ జరుపుకుంటారని, తెలంగాణ రాష్ట్రం కూడా త్యాగాల ఫలితంగా ఏర్పడిందని పేర్కొన్నారు.శాంతి సామరస్యాలు వెల్లివిరిసేలా భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండగ జరుపుకోవాలని పేర్కొన్నారు.

### గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సూచన మేరకు ఖమ్మం నగరం గాంధీ చౌక్ లో

## ఘనంగా ఇందిరమ్మ చీరల పంపిణీ

మహిళలకు ప్రజా ప్రభుత్వ కానుక




ఖమ్మం :లోకల్ గైడ్ :రాష్ట్రంలోని ప్రతి మహిళా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తోందని పలువురు ప్రముఖులు కొనియాడారు . రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి సూచనల మేరకు ఖమ్మం నగరంలో ఇందిరమ్మ చీరల పంపిణీ మరియు సభ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది . ?ఖమ్మం లోని గాంధీచౌక్ పరిధిలో గల ఉమెన్స్ కాలేజీ ప్రాంగణంలో బుధవారం ఈ చీరల పంపిణీ మరియు బహిరంగ సభ నిర్వహించారు . ఈ సభ కార్యక్రమానికి ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఏ-బ్లాక్




కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు ఖమ్మం త్రీ టౌన్ ఏరియా కోర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ అధ్యక్షత వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి ఖాదర్ బాబా , ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు , ఖమ్మం కార్పొరేషన్ డిసీసీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి హాజరయ్యారు . ఈ సందర్భంగా వారు అర్హులైన మహిళలకు ప్రజా ప్రభుత్వం తరపున ఇందిరమ్మ చీరలను కానుకగా అందజేశారు . మహిళల ఆర్థిక , సామాజిక శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి గారు ప్రవేశపెట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ పథకం ద్వారా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి ప్రత్యేక చొరవతో ఖమ్మం లోని ప్రతి నిరుపేద మహిళకు ఈ కానుక అందుతోందన్నారు . ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ మహిళల పక్షానే ఉంటుందని తెలిపారు . ?ఈ పంపిణీ కార్యక్రమానికి మహిళలు , సామాన్య ప్రజలు , కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మరియు నాయకులు భారీ సంఖ్యలో సకాలంలో విచ్చేసి విజయవంతం చేశారు . చీరలు అందుకున్న మహిళలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అర్బన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కోసూరి ప్రసాద్ , పాలకుర్తి నాగేశ్వరరావు , ప్రధాన కార్యదర్శులు గెల్లా కృష్ణవేణి , ఏలూరు శ్రీనివాసరావు , బాలిని శ్రీనివాసరావు , కల్వల శ్రీనివాసరావు , కోనేటి నారాయణ , సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ , ఎగ్జిక్యూటివ్ మెంబర్ షేక్ జాకీర్ , తోల్ల కుటుంబరావు , నగర కాంగ్రెస్ నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ , డివిజన్ అధ్యక్షులు గూడెపు నాగరాజు , ఎస్కే రజ్జి , నాళం సతీష్ , నల్లపు శ్రీనివాస్ , సాదే శంకర్ , ధనాల వెంకటరమణ , వెన్న శ్రీధర్ బాబు పండు , దేశబోయిన శ్రీశైలం , జహీర్ , పిల్లుట్ల వెంకన్న , మామిడాల శ్రీనివాస్ , అఖిల్ , శ్రీదేవి , సుమ , సరిత , మహేష్ రెడ్డి , తుపాకుల నాగేశ్వరరావు , దాసు , ఆర్పీలు భారతి , ఝాన్సీ , కనక మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు .

## జిల్లా ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), మే 27 : ముస్లింలు గురువారం నాడు జరుపుకోనె బక్రీద్ వేడుకను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ వేడుకను ఆధ్యాత్మిక వాతావరణంలో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, సౌభ్రాతృత్వం, సుహృద్భావ వాతావరణం వెల్లివిరియాలని కోరుకున్నారు. దాన ధర్మాలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలలో నిమగ్నమైన ప్రజలు గురువారం నాటి వేడుకను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## హాఫీజ్‌పేట్ డబుల్ బెడ్‌రూమ్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తాం

-బీజేపీ నాయకురాలు బోయిని అనూష మహేష్ యాదవ్‌ను కలిసిన నూతన కమిటీ సభ్యులు





శేరిలింగంపల్లి, మే 27 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హాఫీజ్‌పేట్ డబుల్ బెడ్‌రూమ్ కాలనీ నూతన కమిటీ సభ్యులు బుధవారం హాఫీజ్‌పేట్ లోని బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న పలు సమస్యలు, మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీటి సమస్యలు, కాంపౌండ్ వాల్ నిర్మాణం తదితర ప్రజా అవసరాలపై కమిటీ సభ్యులు చర్చించారు. కాలనీ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరగా, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ తనవంతు సహకారం అందిస్తానని బోయిని అనూష మహేష్ యాదవ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ అధ్యక్షుడు మహేందర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సలహాదారు వంశీ, ఉపాధ్యక్షురాలు చంద్రకళ, జాయింట్ సెక్రటరీ బి.రాజు, ఖజాంచి ఆనంద్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ దేవరాజ్‌తో పాటు కమ్యూనిటీ సభ్యులు శ్రీదేవి, ప్రమీల, లావణ్య, అనిల్, వెంకటేష్, కృష్ణ నాయక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు. కాలనీ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కమిటీ సభ్యులంతా సమిష్టిగా పనిచేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ద లక్ష్యంగా ముందుకు సాగుతున్న మారబోయిన రవి యాదవ్

-జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన..ఆర్ అనిత





శేరిలింగంపల్లి, మే 27 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సామాన్య ప్రజల స్వరంగా, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకుడు మారబోయిన రవి యాదవ్ కి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేస్తూ పాపిరెడ్డి నగర్ కాలనీ కి చెందిన, బిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు, ఆర్ అనిత పేర్కొన్నారు. రాజకీయం అంటే ప్రజా సమస్యల పరిష్కారమే అన్న ధ్యేయంతో ముందుకు సాగుతున్న రవి యాదవ్ సేవలు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆయన అన్నారు. ప్రజల కష్టసుఖాలలో భాగస్వామ్యమవుతూ సామాజిక సేవలో నిరంతరం చురుకుగా ఉండే రవి యాదవ్ అన్న మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.

## రాబోయే విద్యా సంవత్సరానికి గురుకులాలు పూర్తి స్థాయిలో సిద్ధం కావాలి ....డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

గురుకుల పాఠశాలల్లో ప్రతి సీటు భర్తీ కావాలి...

నిర్లక్ష్యానికి తావులేదు

సీట్లు భర్తీ కాని పాఠశాలలపై

ప్రత్యేక అధ్యయనం చేసి సమస్యలు పరిష్కరించాలి

ప్రతి రెసిడెన్షియల్ స్కూల్‌కు జిల్లా

అధికారిని ఇన్‌చార్జిగా నియమించాలి

వైద్యులు ప్రతి నెల విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించాలి

పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు

విద్యార్థులకు సకాలంలో అందించాలి

గురుకుల స్వంత భవనాల్లో సోలార్ ప్యానెల్‌ల ఏర్పాటుకు

కార్యాచరణ సిద్ధం చేయాలి

గురుకుల, సంక్షేమ వసతి విద్యాసంస్థలపై సమీక్షించిన డిప్యూటీ

సీఎం భట్టి విక్రమార్క



ఖమ్మం, మే 27:లోకల్ గైడ్ :రాబోయే విద్యా సంవత్సరానికి గురుకులాలు పూర్తి స్థాయిలో సిద్ధం కావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంబంధిత అధికారులకు సూచించారు. కలెక్టరేట్ లో బుధవారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టీ విక్రమార్క జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సంబంధిత అధికారులతో కలిసి గురుకుల, సంక్షేమ వసతి విద్యాసంస్థలపై సమీక్షించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ జిల్లాలో ప్రతి సంవత్సరం గురుకుల పాఠశాలల్లో అడ్మిషన్లు పెరిగేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సీట్లు పూర్తిగా భర్తీ కాని రెసిడెన్షియల్ పాఠశాలలపై ప్రత్యేకంగా అధ్యయనం చేసి కారణాలు గుర్తించి వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరం జూన్ 12 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో అన్ని వసతి విద్యా సంస్థలు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని తెలిపారు. వేసవి కాలంలోనే అవసరమైన మరమ్మతులు, మౌళిక వసతుల పనులు పూర్తి చేయాలని సూచించారు.ప్రతి రెసిడెన్షియల్ పాఠశాలలో డైట్ ఛార్జీలు, మెనూ వివరాలను తప్పనిసరిగా ప్రదర్శించాలని తెలిపారు. ప్రతి గురుకుల విద్యాసంస్థకు ఒక జిల్లా అధికారిని ఇన్‌చార్జిగా నియమించి, వారు ప్రతి నెల పాఠశాలలను సందర్శించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. జిల్లా అధికారులు రెగ్యులర్‌గా పాఠశాలలను సందర్శించి తనిఖీ నివేదికలు తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. వైద్యులు కూడా ప్రతి నెల విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించాలని తెలిపారు.అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకులాల పరిస్థితిపై సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన మరమ్మతులు నిరంతరం చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఐదు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవనాల పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాల్లో ఎన్ని అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయో, యంగ్ ఇండియా పాఠశాలలు పూర్తయ్యాక ఎన్ని తరలించవచ్చో ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు.ప్రాంతీయ సమన్వయకర్తలు వచ్చే 12 రోజుల్లో అన్ని పాఠశాలలను చెక్‌లిస్ట్ ప్రకారం పరిశీలించి సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరానికి పాఠ్యపుస్తకాలు, యూనిఫాం లు విద్యార్థులకు సకాలంలో అందించడాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని పేర్కొన్నారు.విద్యపై ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, భారీగా నిధులు వెచ్చిస్తున్న నేపథ్యంలో నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు. సిబ్బంది జీతాలు, డైట్ ఛార్జీలు, అద్దెల చెల్లింపులు ప్రభుత్వం క్రమం తప్పకుండా చెల్లిస్తున్నదని తెలిపారు. మరమ్మతుల నిధులు కూడా విడుదల చేస్తున్న నేపథ్యంలో పనులు క్షేత్రస్థాయిలో వేగంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పనుల బిల్లులు అధికంగా క్లియర్ చేసినట్లు తెలిపారు. విద్యాశాఖ పనుల బిల్లుల చెల్లింపులకు డీఎంఎఫ్‌టీ నిధులను కూడా వినియోగిస్తామని చెప్పారు. విద్యా సంస్థ లకు ఉచిత విద్యుత్ అందుతున్న నేపథ్యంలో స్వంత భవనాల్లో నడుస్తున్న గురుకులాల్లో సోలార్ ప్యానెల్‌ల ఏర్పాటు కోసం కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో గురుకులాల ప్రాంతీయ సమన్వయకర్తలు, ఎస్ఈ, ఎన్పిడిసిఎల్ శ్రీనివాస్, విద్యా శాఖ సంబంధిత అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం...



లోకల్ గైడ్' ఖమ్మంహైడ్రాలిక్, ఎలక్ట్రో - మెకానికల్ వెహికల్ లిఫ్టర్‌ను ప్రారంభించిన పోలీస్ కమిషనర్‌పోలీసు వాహనాల నిర్వహణను మెరుగుపరచడానికి, మరమ్మతులను వేగవంతం చేయడానికి యంటి సెక్షన్ వర్క్ షాప్‌లో ఏర్పాటు చేసినహైడ్రాలిక్, ఎలక్ట్రో - మెకానికల్ వెహికల్ లిఫ్టర్‌ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు. పోలీస్ పెట్రోలింగ్ వాహనాలు నిరంతరం రోడ్లపై తిరగడం వల్ల వచ్చే వాహన మరమ్మతుల కోసం మెకానిక్ వర్క్ షాప్ లలో గంటల తరబడి కాకుండా నిమిషాల్లో సిద్ధమయ్యే విధంగా వెహికల్ లిఫ్టర్లు కీలక పాత్ర పోషిస్తాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. దీనివల్ల పోలీస్ శాఖ వాహనాల జీవితకాలం పెరగడమే కాకుండా, నిర్వహణ ఖర్చులు తగ్గుతాయన్నారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి, ఏఆర్ ఏసీపీ లు సుశీల్ సింగ్, నర్సయ్య, ఆర్ ఐ లు కామరాజు, శ్రీశైలం, సురేష్, నాగుల్ మీరా పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుంది .

**పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్.**



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . మే 27 . (లోకల్ గైడ్).రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక ప్రాధ్యానత ఇస్తున్నదని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్ అన్నారు.బుధవారం ఆయన చిట్యాల మండలం, చిన్నకాపర్తి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ, జల శక్తి అభియాన్ జనసంచాయ్--జన్ భాగీదారి కార్యక్రమాలను పరిశీలించారు. అంతేకాక ఉపాధి కూలీలతో మాట్లాడి పనులు ఎలా జరుగుతున్నాయని? వేతనాలు సమయానికి అందుతున్నాయా? అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నారా? అనిఅడిగి తెలుసుకున్నారు.ఉదయం 7 గంటల నుంచి పనులు చేస్తున్నామని, రోజుకు సుమారు రూ.300 వరకు కూలి అందుతోందని మహిళ కూలీలు తెలిపారు. ఈ సందర్భంగా స్పెషల్ చీఫ్ సెక్రటరీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 16.20 లక్షల మంది ఉపాధి హామీ కూలీలు పనిచేస్తుండగా, నల్గొండ జిల్లాలో 1.20 లక్షల మంది పనిచేస్తున్నారని అన్నారు. ఉపాధి కూలీల నమోదులో రాష్ట్రంలో ముందంజలో ఉన్న నల్గొండ జిల్లాను జిల్లా కలెక్టర్ ను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. మహిళా సంఘాలకు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందించేలా ముఖ్యమంత్రి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు.గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి రూ.870 కోట్లు, మహిళల కోసం ఆర్టీసీ బస్సుల నిర్వహణకు రూ.1300 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. అన్ని గ్రామపంచాయతీ భవనాలను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. చిన్నకాపర్తి చెరువును పరిశీలించి,ఉపాధి పనుల్లో తీస్తున్న మట్టిని రైతుల పొలాల్లో వేయడం వల్ల భూమి సారవంతం అవుతుందని తెలిపారు. గ్రామాల్లో తాగునీటి సమస్యల పరిష్కారానికి గ్రామపంచాయతీ నిధులను వినియోగించాలని తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతి నెల మొదటి తేదీన జీతాలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు.జూన్ 12న పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇంకుడు గుంతల నిర్మాణంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని , చిన్నకాపర్తి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని, ప్రస్తుతం ఉన్న 800 కుటుంబాల్లో ఉపాధి హామీ కూలీల సంఖ్యను 500కు పెంచాలని చెప్పారు.గ్రామపంచాయతీ నర్సరీని సందర్శించి ద్రాక్ష, కాకర, చింత, అశ్వగంధ, కరివేపాకు, నేరేడు, బాదం, రాగి, మామిడి వంటి మొక్కలను పరిశీలించారు. గ్రామంలో రహదారులు, హెల్త్ సెంటర్, మహిళా సంఘాల భవనాల నిర్మాణ పనులను కూడా పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ చిన్నకాపర్తి గ్రామంలో ఉపాధి పథకాల అమలుపై ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. ఉపాధి కూలీలకు తాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు , టెంట్లు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఉపాధి హామీ పథకంలో జిల్లాకు జాతీయ అవార్డు రావడం గర్వకారణమన్నారు. జలసంచాయ్ జన భాగీ దారి పథకంపై మే 11 నుంచి జూన్ 10 వరకు ఆరు నియోజకవర్గాల్లో నాలుగు బృందాలతో ప్రచార రథాలు తిరుగుతూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాయని తెలిపారు.స్పెషల్ కమిషనర్ లక్ష్మి, జాయింట్ కమిషనర్ నరసింహులు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, ఏపీ డి నరసింహారావు, జిల్లా సమాక్య అధ్యక్షురాలు మాధవి, గ్రామ సర్పంచ్ సుందర్ ,స్పెషల్ చీఫ్ సెక్రటరీ వెంట ఉన్నారు

# విబిజీ రాంజీ పథకాన్ని రద్దు చేయాలి. పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ అమలు చేయాలి.

పట్టణ మహాసభలో నారీ ఐలయ్య డిమాండ్.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మే 27. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన విబిజీ రాంజీ చట్టాన్ని చేసి గ్రామీణ పేదలకు ఎంతో ఉపయోగపడే ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య డిమాండ్ చేశారు.బుధవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్గొండ పట్టణ మహాసభ సుందరయ్య భవన్ లో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఐలయ్య మాట్లాడుతూ వామపక్ష పార్టీల పోరాటాల ఫలితంగా ఏర్పడిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి తెచ్చిన విబిజీ రాంజీ పథకాన్ని రద్దుచేసి యధావిధిగా ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకాన్ని వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా భూమిలేని పేదలకు ఇస్తున్న 12 వేల రూపాయలను పట్టణ పేదలకు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు .జీవనోపాధి కోసం గ్రామీణ ప్రాంతాల నుండి వలసలు వచ్చి పట్టణాల్లో ఉంటున్న నిరుపేదలకు ప్రభుత్వం 120 గజాల ఇంటి స్థలం ఇచ్చి పది లక్షలు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించాలని కోరారు అర్హులైన పేదలందరికీ అన్ని రకాల పెన్షన్లు ఇవ్వాలని ఒంటరి మహిళలకు అంత్యోదయ కార్డులు ఇవ్వాలని కోరారు. వ్యవసాయ కార్మికులకు ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబాలకి 25 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు అనంతరం నూతన పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ మహాసభకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ ,ఐద్వా పట్టణ ఉపాధ్యక్షురాలు ఆకిటి లింగమ్మ లు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలపై ,పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలపై ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

### నూతన పట్టణ కమిటీ

అధ్యక్షులు- రుద్రాక్ష యాదయ్య,ఉపాధ్యక్షులు గౌరీదేవి మధుసూదన్, తెలకలపల్లి శ్రీను,కార్యదర్శి- దండెంపల్లి సరోజ ,సహాయ కార్యదర్శి- రుద్రాక్షి రామచంద్రు, గోగుల నర్సమ్మ, మరో 9 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో గౌరీదేవి మధుసూదన్ తెలకపల్లి శ్రీను గోవుల నరసమ్మ పనస చంద్రయ్య మొగిలిపాలెం ఇందిరా, కడారి నరసింహ, రుద్రాక్ష శేఖర్, సిరిశాల గిరి కుమార్, ప్రసాద్, యాదయ్య,పద్మ, పెద్ద యేసయ్య, పార్వతమ్మ, లింగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర డీజేపీని కలిసిన పెరిక కార్పొరేషన్ వైస్ చైర్మన్

**తెలంగాణ పెరిక కుల కార్పొరేషన్ వైస్ చైర్మన్ బుడగం శ్రీనివాస్....వెల్లడి**




జిల్లా ప్రతినిధి,మే27(లోకల్ గైడ్ న్యూస్):రాష్ట్ర డిజిపి సి .వి ఆనంద్ ని పీసీసీ సభ్యులు, తెలంగాణ పెరిక కుల కార్పొరేషన్ వైస్ చైర్మన్ బుడగం శ్రీనివాస్ బుధవారం రోజున కలిశారు.ఇటీవల తెలంగాణ రాష్ట్ర డిజిపి గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శ్రీనివాస్ డిజిపి సి.వి ఆనంద్ కి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ పెరిక కుల కార్పొరేషన్ వైస్ చైర్మన్‌గా నియమితులైన బుడగం శ్రీనివాస్ కు డిజిపి సి.వి ఆనంద్ అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# మహిళలను లైంగికంగా వేధిస్తే కఠినమైన చర్యలు ఉంటాయి-సిడిపిఓ కవిత.



రాజేంద్రనగర్ , (లోకల్ గైడ్ ): మహిళలను లైంగికంగా వేధిస్తే చట్ట పరమైన కఠిన చర్యలంటాయని ఐసిడిఎస్ శేరిలింగంపల్లి ప్రాజెక్టు అధికారిని కవిత తెలిపారు. బుధవారం రాజేంద్రనగర్ డివిజన్ గగన్ పహాడ్ లో పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులు - నివారణ చట్టం అనే అంశంపై అంగన్వాడి సెంటర్ ఆధ్వర్యంలో మహిళలకు ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పని ప్రదేశాల్లో మహిళలను వేధిస్తే ఆయా వేధింపుదారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ వేధింపుల నివారణ కోసమే ప్రభుత్వం పోక్సో చట్టాన్ని తీసుకువచ్చింది. ఎక్కడైనా మహిళలను వేధించినట్లయితే 181 టోల్ ఫ్రీ నెంబర్ కు ప్రియాతి చేయవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాది ఫోక్సో చట్టంపై వివరంగా పలు అంశాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ లు, టీచర్లు, సహాయకురాళ్లు, మహిళలు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగ వేళ విజుబుల్ పోలీసింగ్ వుండాలి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




హనుమకొండ టౌన్,మే(లోకల్ గైడ్ న్యూస్):బక్రీద్ పండుగ రోజున ప్రార్థన స్థలాల్లో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, విజుబుల్ పోలీసింగ్ వుండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. బక్రీద్ పండుగను పురస్కరించుకోని వరంగల్ పోలీస్ కమిషనర్, కమిషనరేట్ చెందిన పోలీస్ అధికారులతో వీడియో సమావేశాన్ని నిర్వహించారు. వరంగల్ కమిషనరేట్ కార్యాలయము నుండి నిర్వహించిన ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ బక్రీద్ పండుగకు సంబంధించిన అంశంపై ముచ్చటిస్తూ బక్రీద్ పండుగ ప్రశాంతంగా జరిగేందుకు ముందుస్తు చర్యలు తీసుకోవాల్సి వుంటుందని. ముఖ్యంగా గోవుల పరిరక్షణకై పోలీస్ చెక్ పోస్టుల అప్రత్తంగా విధులు నిర్వహించాల్సి వుంటుందని. చెక్‌పోస్టులను ఏర్పాటు చేసిన నాటి నుండి ఇప్పటి వరకు 11 కేసులు నమోదు కాబడ్డాయని, గతంలో కన్నా అధికమని. పండుగకు దృష్టిలో వుంచుకొని స్టేషన్ అధికారులు పీస్ కమిటీ సమావేశాలను ఏర్పాటు చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే సంతల్లో జరిగే ముగ జీవాల విక్రయాలపై పోలీసుల ప్రత్యేక దృష్టి పెట్టాలని, గతంలో మత ఘర్షల్లో పాల్గోన్న పాత నేరస్తులను బైండోవర్ చేయడంతో, సోషల్ మీడియా నజర్ పెట్టాలని, తప్పుడు ప్రచారం చేసేవారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని, ప్రధానం పండుగ రోజును దృష్టిలో వుంచుకోని పోలీసులు మరింత అప్రమత్తంగా వుండాలని. ముఖ్యంగా వధశాల్లో అపరిశుభ్రంగా లేకుండా, ఎప్పటికప్పుడు వ్యర్థాలను తోలగించడంతో పాటు, వాటిని ఎక్కడపడితే అక్కడ దంపు చేయకుండా స్థానిక మున్సిపల్ సమన్వయంలో పనిచేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు.రైతులు నష్టపోకుండా జాగ్రత్త పడాలి -వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ రైతులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై వుందని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. ధాన్యం సేకరణ కేంద్రాల పనితీరుపై వరంగల్ పోలీస్ కమిషనర్ వీడియో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఇప్పటి వరకు ధాన్యం సేకరణ కేంద్రాల్లో సేకరించిన ధాన్యం నిల్వలు, రైతుల చెల్లింపులు, ధాన్యం రవాణా, గోదాముల నిల్వ సామర్థ్యంపై పోలీస్ కమిషనర్ సంబంధిత స్టేషన్ అధికారులను నుండి వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు, ధాన్యం సేకరణ వేగం జరిగేందుకు తీసుకోవాల్సిన చర్యలతో పాటు, రవాణా అవసరమైన లారీల ఏర్పాటుకై పోలీస్ కమిషనర్ అధికారులకు పలుసూచనలు చేసారు. ఈ సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్, దార కవిత, ఏసిపిలు జితేందర్ రెడ్డి,జానీనర్సింహులు, దేవిడ్‌రాజు, ఇన్స్పెక్టర్లు సంజీవ్, ప్రవీణ్ కుమార్ ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గోన్నారు.

# తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తాం రైతులు ఆందోళన చెందొద్దు: కలెక్టర్ హైమావతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) మే 27:సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఆధునిక వ్యవసాయ మార్కెట్ కమిటీని జిల్లా కలెక్టర్ కె.హైమావతి బుధవారం సందర్శించి ధాన్యం కొనుగోలు, దిగుమతి ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 2024-25 రబీ సీజన్‌లో 3 లక్షల 81 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు. ప్రస్తుత సీజన్‌లో కూడా అంతే స్థాయిలో ధాన్యం కొనుగోలు లక్ష్యంగా జిల్లాలో 427 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి అన్ని కేంద్రాల్లో కొనుగోళ్లు సజావుగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఇప్పటివరకు జిల్లాలో 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, ఇంకా లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని వెల్లడించారు. మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షాల కారణంగా కొంత ధాన్యం తడిసిందని, ఆ తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలిస్తామని తెలిపారు.అన్ని కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం వివరాలను పూర్తిగా సేకరిస్తున్నామని, రైతులు ఆందోళన చెందకుండా సంయమనం పాటిస్తూ అధికారులకు సహకరించాలని కలెక్టర్ హైమావతి విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో డీఎం మార్కెటింగ్ నాగరాజు, తహసీల్దార్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ప్రయోజనాలే లక్ష్యం, ధాన్యం తరలింపులో నిర్లక్ష్యం చేస్తే చర్యలు,

**అధికారులు,మిల్లర్ల సమన్వయంతోనే ధాన్యం కొనుగోళ్లు సజావు,**

**జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్,**



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా నాగర్ కర్నూల్ జిల్లాలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ సంబంధిత శాఖల అధికారులకు, రైస్ మిల్లర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో సివిల్ సప్లై, వ్యవసాయ, రవాణా, రెవిన్యూ శాఖల అధికారులు, రైస్ మిల్లర్లతో కలిసి జిల్లాలోని కొనుగోలు పరిస్థితులను ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ...... రైతులు ఎంతో శ్రమించి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తున్నందున, ఎలాంటి జాప్యం లేకుండా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. రైతులు ధాన్యం తీసుకొచ్చిన వెంటనే తూకం, హమాలీ, లోడింగ్, రవాణా వంటి అన్ని ప్రక్రియలను వేగంగా పూర్తి చేయాలని సూచించారు.అలాగే ధాన్యం కొనుగోలు సమయంలో “తాలు తరుగు” పేరుతో రైతులకు అన్యాయం జరగకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల ప్రకారమే తేమ శాతం, నాణ్యత అంచనా వేయాలని, అదనపు కోతలు విధించడం లేదా రైతులను అనవసరంగా ఇబ్బందులకు గురి చేయడం సహించబోమన్నారు.ఇటీవల జిల్లాలోని కొన్ని కొనుగోలు కేంద్రాలపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించిన అనంతరం ఈ ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. రైతుల నుంచి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించాలని, అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా సమయానికి లారీలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని తరలించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించే విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు కేంద్రాల వద్ద ఎక్కువసేపు వేచి ఉండకుండా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.జిల్లాలో కురుస్తున్న అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించిన కలెక్టర్, కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు, తాగునీరు, విద్యుత్, కూర్చునే సదుపాయాలు వంటి మౌలిక వసతులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని తెలిపారు.ధాన్యం నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో అధికారులు, మిల్లర్లు పరస్పర సమన్వయంతో పనిచేస్తేనే కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. రైతులకు ఇబ్బందులు కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ అమరేందర్‌తో పాటు సివిల్ సప్లై, వ్యవసాయ, రవాణా, రెవిన్యూ శాఖల అధికారులు, రైస్ మిల్లర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకై నాకా బందీ నిర్వహిస్తాం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



హనుమకొండ జిల్లా ప్రతినిధి,మే(లోకల్ గైడ్ న్యూస్):నేరాల నియంత్రణ తో పాటు పాత నేరస్తులను గుర్తించేందుకు నాకా బందీ తనిఖీలు నిర్వహిస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు చేపట్టిన నాకాబందీ తనీఖీల్లో పోలీసులు మొత్తం 11,286 వాహనాలను తనిఖీ చేయబడ్డాయని ఇందులో సెంట్రల్ జోన్ పరిధిలో 5626 వాహనాలు, ఈస్ట్‌జోన్ పరిధిలో 2591, వేస్ట్ జోన్ పరిధిలో 2057, ట్రాఫిక్ పరిధిలో 992 వాహనాలను తనిఖీ చేయగా, వివిధ కారణాలతో 275 వాహనాలను సీజ్ చేయబడ్డాయని. దీనితో పాటు ఈ తనిఖీల్లో మద్యం సేవించి 197 మంది వాహనదారులు మద్యం సేవించి వాహనం నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడటం జరిగిందని. వీటితో పాటు శాయంపేట పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లపై రెండు కేసులు నమోదు కాగా, దామెర పోలీస్ స్టేషన్ అక్రమ మద్యం తరలిస్తున్న వారిపై పోలీసులు రెండు కేసులు నమోదు చేయగా, ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక అనుమానిత వ్యక్తిని అదుపు లోకి తీసుకోవడం జరిగిందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేశారు.

# మెదక్ ఎమ్మెల్యే శ్రీ మైనంపల్లి రోహిత్ రావు గారి ఆదేశాల మేరకు మెదక్ మండలంలో ఇంటింటికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



మెదక్ ప్రతినిధి( లోకల్ గైడ్ )మే 27: మెదక్ మండల పరిధిలోని గ్రామాలలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ఆదేశాలతో మెదక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మార్గం నాగరాజు ఆధ్వర్యంలో దాదాపు 40 లక్షల రూపాయలు గల సీఎం సహాయనిధి చెక్కులను ఇంటింటికి తిరిగి అందజేశారు ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా ప్రజాప్రతినిధులు చెక్కులను ఇంటింటికి తిరిగి అందజేయడం పట్ల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు వివిధ అనారోగ్యాల వలన లబ్ధి పొందిన ప్రతి వ్యక్తికి సీఎం సహాయ నిధి కింద మంజూరైనటువంటి చెక్కులను వారి వారి గ్రామాలకు మరియు ఇండ్లలోకి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని చెక్కుల పంపిణీ చేయాలని శ్రీ మెదక్ ఎమ్మెల్యే శ్రీ మైనంపల్లి రోహిత్ రావు గారి ఆదేశాల మేరకు ఈరోజు మెదక్ మండలంలోని సంగాయి గుడి తండా జానకంపల్లి చిట్యాల మంబోజి పల్లి ర్యాలమడుగు పేరూరు గ్రామాల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ బెండ రమేష్ మెదక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మార్గం నాగరాజు మరియు గుట్ట కిందపల్ సర్పంచ్ వెంకట్ చిట్యాల సర్పంచ్ రాజా గౌడ్, జనకంపల్ సర్పంచ్ నెల్లి నర్సింలు మంబోజి పల్లి ఉప సర్పంచ్ మహేష్ గౌడ్ పేరు ఉప సర్పంచ్ వెల్మకన్నె అనిల్ చిట్యాల ఉపసర్పంచ్ సుప్ప మోహన్ మరియు చిట్యాల వార్డు సభ్యులు సూరారం ఏగొండ పట్లూరి వేణు చిట్యాల మాజీ సర్పంచ్ యాద గౌడ్ మరియు మంబోజిపల్లి మాజీ ఉప సర్పంచ్ మేకల ఆంజనేయులు ఏర్పుల బాబు అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన నూతన ఆర్డీవో వెంకటేష్



హనుమకొండ జిల్లా ప్రతినిధి,మే27(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ,హనుమకొండ జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో)గా బాధ్యతలు స్వీకరించిన వెంకటేష్ బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయిని కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ములుగు ఆర్డీవోగా విధులు నిర్వహించిన వెంకటేష్ బదిలీపై హనుమకొండ ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేష్‌కు కార్యాలయ ఉద్యోగులు, అధికారులు, శుభాకాంక్షలు తెలియజేశారు.

# జూన్ 3 పోరుకేకను విజయవంతం చేయాలి, తుడుందెబ్బ పిలుపు



చర్ల : లోకల్ గైడ్ :జూన్ 3న పాకాల కొత్తగూడలో నిర్వహించనున్న “ఆదివాసీ పోరుకేక” కార్యక్రమానికి ఆదివాసీలు పెద్ద ఎత్తున తరలిరావాలని తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు వాసం ముసలయ్య పిలుపునిచ్చారు. బుధవారం సుబ్బంపేట గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లంబాడాలను 1976లో ఎస్టీ జాబితాలో చేర్చడం వల్ల ఆదివాసీ జాతికి అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. ఆదివాసీల రిజర్వేషన్లు, ఏజెన్సీ హక్కులు క్రమంగా దెబ్బతింటున్నాయని, ఏజెన్సీ ప్రాంతాల్లో అక్రమ వలసలు పెరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. జాతి భవిష్యత్తు, హక్కుల పరిరక్షణ కోసం రాజకీయాలకు అతీతంగా అందరూ ఐక్యంగా ఉద్యమంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. జూన్ 3న జరిగే ఆదివాసీ పోరుకేక కార్యక్రమాన్ని విజయవంతం చేసి, ఏజెన్సీ హక్కుల పరిరక్షణకు బలమైన సందేశం ఇవ్వాలని ...

# ఐలాపూర్‌కు “బాల్య వివాహ రహిత గ్రామ పంచాయతీ” గుర్తింపు బాల్య వివాహాల నిర్మూలనకు గ్రామసభలో తీర్మానం




ములుగు జిల్లా, కన్నాయిగూడెం : లోకల్ గైడ్ : కన్నాయిగూడెం మండలంలోని ఐలాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం “బాల్య వివాహ రహిత గ్రామ పంచాయతీ” ఎంపిక కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్వైజర్ శ్రీమతి బి. పుష్పవతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండని అమ్మాయికి, 21 సంవత్సరాలు నిండని అబ్బాయికి వివాహం చేయడం బాల్య వివాహంగా పరిగణించబడుతుందని, ఇది చట్టరీత్యా నేరమని తెలిపారు. ఇలాంటి వివాహాలకు పాల్పడిన వారిపై 2 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.1 లక్ష జరిమానా విధించే అవకాశం ఉందని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎన్. హరికృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ...

## బిజెపి ద్రవ్యోల్బణ మంటకు ప్రజలకు చెమటలు

### ప్రధాని సూచనలపై ఖర్గే ఫైర్



న్యూఢిల్లీ : ఎండే మండలకు తగినంత నీరు తీసుకోవాలని, బయటకు వెళ్లేటప్పుడు నీటిని తీసుకెళ్లాలని ప్రధాని మోడీ దేశ పౌరులకు జాగ్రత్తలు, సూచనలు చెప్పారు. ప్రధాని పౌరులకిచ్చిన సూచనలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికర్జున ఖర్గే ఫైర్ అయ్యారు. తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో మోడీ ప్రభుత్వం కేవలం ప్రజా సంక్షేమం గురించే మాట్లాడుతుంది తప్ప.. ద్రవ్యోల్బణం గురించి మాట్లాడదు.. మౌనం వహిస్తుంది అని ఖర్గే విమర్శించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టులో చేశారు. కాగా, 'మేము వేడిని తట్టుకోగలం, కానీ బిజెపి ప్రాయోజిత ద్రవ్యోల్బణం అనే మంటకు సామాన్య ప్రజలు చెమటలు పడుతున్నాయి. మీ సొంత ప్రభుత్వం చేస్తున్న దోపిడీ గురించి మీరెప్పుడూ మాట్లాడరా.. మోడీ గారూ?' అని ఖర్గే ఎక్స్ పోస్టులో ప్రధానిని ప్రశ్నించారు.

## ఇజ్రాయెల్ దాడిలో హమాస్ సైనికాధిపతి ఒడెహ్ మృతి



గాజా : మంగళవారం రాత్రి గాజా నగరంలోని రిమల్ ప్రాంతంపై ఇజ్రాయిల్ సైన్యం జరిపిన వైమానిక దాడిలో హమాస్ సైనికాధిపతి మొహ్మద్ ఒడెహ్ మృతి చెందారని ఇజ్రాయిల్ రక్షణ శాఖా మంత్రి ఇజ్రాయిల్ కాట్జ్ బుధవారం ధృవీకరించారు. 2023 అక్టోబర్7న ప్రారంభమై.. ఇప్పటివరకు కొనసాగుతున్న ఇజ్రాయిల్ దాడుల్లో ఇప్పటివరకు నలుగురు హమాస్ ఆర్మీ కమాండర్‌లు చనిపోయారు. మే 15న హత్యకు గురైన హమాస్ కమాండర్ ఇజ్ అల్ దిన్ అల్ హద్దాద్ స్థానంలో ఒడెహ్ బాధ్యతలు స్వీకరించారు. అయితే ఈయన బాధ్యతలు స్వీకరించిన 11 రోజులకే ఇజ్రాయిల్ దాడులు చేసి ఒడెహ్‌ని హతమార్చడం గమనార్హం. కాగా, పాలస్తీనా గ్రూపు సాయుధ విభాగమైన ఖస్సాం బ్రిగేడ్స్ అధిపతిగా అతని స్థానంలో హమాస్ మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ అయిన ఒడెహ్ నియమితులయ్యారని వార్తలొస్తున్నాయి. అయితే హమాస్ ఈ నియామకాన్ని అధికారికంగా ధృవీకరించలేదు. గాజా సిటీకి పశ్చిమాన రెమల్ ప్రాంతంలో మంగళవారం రాత్రి 9.30 గంటల సయమంలో ఇజ్రాయిల్ సైన్యం జరిపిన వైమానిక దాడుల్లో ఆరుగురు మృతి చెందారు. 20 మందికి గాయాలయ్యాయని అల్ షిఫా ఆసుపత్రి వర్గాలు మీడియాకు వెల్లడించారు. ఈద్ పండుగ సందర్భంగా రెమల్ మధ్యలో రద్దీగా ఉండే ప్రాంతంలో షాపింగ్ చేస్తున్న ప్రజల్ని లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్ మూడుచోట్ల దాడులు చేసిట్లు అల్ జజీరా విలేకరి హింద్ ఖౌదరి వెల్లడించారు. ఈ దాడుల్లో భారీ విధ్వంసం జరిగిందని ఆయన

## కేరళం మాజీ సిఎం నివాసం ఎదుట ఉద్రిక్తత



తిరువనంతపురం : కేరళం మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత పినరయి విజయన్ నివాసం ఎదుట ఉద్రిక్తత నెలకొంది. వివాదాస్పద ఎక్సాలాజిక్-సీఎంఆర్ఎల్ కేసులో విజయన్ నివాసంపై బుధవారం ఈడి దాడులకు దిగిన సంగతి తెలిసిందే. కన్నూర్, తిరువనంతపురంలోని ఆయన నివాసాలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా 12 ప్రాంతాల్లో దాడులు చేపట్టింది. ఈడి దాడులను వ్యతిరేకిస్తూ సిపిఐ(ఎం)కార్యకర్తలు తిరువనంతపురంలోని ఆయన అద్దె నివాసం ఎదుట ఆందోళన చేపట్టారు. కొందరు ఆందోళనకారులు ఈడి అధికారులు వెళ్తున్న వాహనాలను అడ్డుకుని, రాళ్లు రువ్వినట్లు సమాచారం. వాహనాల్లో మహిళా అధికారులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పోలీసులు, సిఆర్ పిఎఫ్ బలగాలు ఆందోళనకారులను అదుపుచేసేందుకు తీవ్రంగా యత్నిస్తున్నారు. ఈ ఘటనలో వాహనం అద్దం కొంత మేర పగిలింది.

## సీబీఎస్ఈ త్రిభాషా విధానం.. కేంద్రానికి సుప్రీం నోటీసులు



ఢిల్లీ: సీబీఎస్ఈ త్రిభాషా విధానంపై కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. 2026--27 విద్యా సంవత్సరంలో 9,10 తరగతి విద్యార్థులు తప్పనిసరిగా మూడు భాషలు అభ్యసించాలని సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకెండరీ ఎడ్యుకేషన్(సీబీఎస్ఈ) స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై విచారణకు అంగీకరించిన సుప్రీం కోర్టు.. కేంద్రం, ఎన్‌సీఈఆర్టీ( చీజజు=ు)కి నోటీసులు ఇచ్చింది. ప్రధాన న్యాయమూర్తి సూర్య కాంత్, న్యాయమూర్తులు జాయ్‌మల్య బాగ్చీ, విపుల్ ఎమ్ పంచోలిలతో కూడిన ధర్మాసనం.. రెండు వారాల్లోగా సమాధానాలు ఇవ్వాలని కేంద్రాన్ని ఆదేశించింది. కాగా, చదివే 3 భాషల్లో కనీసం 2 భారతీయ భాషలు ఉండాలని సీబీఎస్ఈ స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. విద్యార్థుల భాషా నైపుణ్యం పెంపు లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీబీఎస్ఈ వెల్లడించింది. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇటీవల విడుదల చేసిన ఎన్‌సీఈఆర్‌టీ 9, 10 తరగతుల సిలబస్‌ను సమీక్షించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నట్లు బోర్డు స్పష్టం చేసింది. అయితే, 2026--27 విద్యా సంవత్సరంలో తొమ్మిదవ తరగతి విద్యార్థులు తప్పనిసరిగా మూడు భాషలు అభ్యసించాలని సీబీఎస్ఈ ప్రకటించడంపై ఆందోళన వ్యక్తమవుతోంది. సీబీఎస్ఈ విద్యా సంవత్సరం ఇప్పటికే ప్రారంభమైంది. తరగతులు జరుగుతున్నాయి. మొదటి యూనిట్ పరీక్ష కూడా నిర్వహించారు. ఈ నేపథ్యంలో 9వ తరగతికి త్రిభాషా సూత్రం అమలుపై విద్యావేత్తలు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలల సన్నద్ధత, పాఠ్యపుస్తకాల లభ్యతను ప్రశ్నిస్తున్నారు. సీబీఎస్ఈ పునరాలోచన చేయాలని కోరుతున్నారు. హఠాత్తుగా కొత్త విధానం తీసుకురావడం, విద్యార్థులపై అనవసరంగా ఒత్తిడి పెంచడం సరైంది కాదని అంటున్నారు. త్రిభాషా సూత్రం జూలై 1 నుంచి అమల్లోకి వస్తుందని సీబీఎస్ఈ వెల్లడించింది.

## యుద్ధం: విషాదంతో పాటు విషం

యుద్ధం విషాదాన్నే కాదు.. విషాన్ని మిగులుస్తుంది. ప్రాణనష్టంతో మొదలై ప్రజలను నిరాశ్రయులను చేయడంతోపాటు మొత్తంగా పరిసరాల విధ్వంసానికి దారి తీస్తుంది. కానీ ఈ క్రమంలో తరచూ విస్మరించే మరో పరిణామం యుద్ధం మిగిల్చే కాలుష్యం. పై నష్టాలన్నీ యుద్ధం జరుగుతుండగా, జరిగిన వెంటనే తెలిస్తే.. కాలుష్యం ప్రభావం మాత్రం సంఘర్షణ ముగిసిన తర్వాత కూడా చాలా కాలం కొనసాగుతుంది. కొన్నిసార్లు దశాబ్దాలు పట్టొచ్చు. యుద్ధంలో తీవ్ర ప్రమాదాకానికి గురయ్యేవి మండే ఇంధనాలు, ప్రమాదకరమైన రసాయనాలుండే ఇంధన వ్యవస్థలు. దాడులు చమురు డిపోలు, రిఫైనరీలు, పైప్‌లైన్లలో మంటలను రాజేస్తాయి. ఈ మంటల వల్ల విష వాయువులు, క్యాన్సర్ కారక కణాలు, అవశేషాలు విడుదలై, చుట్టుపక్కల భూమి, నీరు సంవత్సరాల తరబడి కలుషితమవుతుంది. ఇరాన్ యుద్ధం విషయంలో ఇదే జరిగింది. ఇరాన్, గల్ఫ్‌లో ఇంధన మౌలిక సదుపాయాలపై జరిగిన బాంబు దాడులు ఇప్పటికే తీవ్ర నష్టాన్ని కలిగించాయి. మండుతున్న ఇంధన ట్యాంకులు విషపూరిత కణాలను గాలిలోకి పంపుతుండగా, వాటి శిథిలాలు, ప్రవాహాలు, చమురు అవశేషాలు గల్ఫ్ అంతటా తీరప్రాంత జలాలను, సముద్ర జీవావరణ వ్యవస్థలను భయపెడుతున్నాయి. ఈ కాలుష్య దాడి ప్రస్తుతం ఇక్కడికే పరిమితమైనా, తర్వాతి కాలంలో వ్యాప్తి విస్తృతంగా ఉంటుంది. ఇది ఎంతకాలం కొనసాగుతుందనే విషయాన్ని కూడా అంచనా వేయలేం.

### పారిశ్రామిక అగ్నిప్రమాదాలు

టెహ్రాన్ సమీపంలోని పలు చమురు డిపోలపై జరిగిన దాడులు, దాదాపు కోటి జనాభా ఉన్న పట్టణ ప్రాంతంపై దట్టమైన నల్లటి పొగను వ్యాపింపజేశాయి. చమురు మండటం వల్ల వెలువడే దట్టమైన పొగను ఇప్పుడు ఇరాన్‌లో చిన్నపిల్లలతో సహా ప్రజలు నేరుగా పీలుస్తున్నారు. ఈ పొగలో బెంజీన్, ఫార్మాల్డిహైడ్, పాలీసైక్లిక్ ఆరోమాటిక్ హైడ్రోకార్బన్‌లు, ఇతర సూక్ష్మ కణ పదార్థాలు ఉంటాయి. ఇవి శ్వాసకోశంలోకి లోతుగా చొచ్చుకుపోయి, శ్వాసకోశ, హృదయ సంబంధ వ్యాధులను తీవ్రతరం చేస్తాయి. ఇది ఎక్కువకాలంపాటు కొనసాగితే ఈ ప్రభావాలు దీర్ఘకాలం ఉంటాయి. క్యాన్సర్ల ప్రమాదం పెరగడంతో పాటు, కొన్ని నాడీ సంబంధిత రుగ్మతలు వస్తాయి. ఇరాన్‌లో వాయు నాణ్యత ఇప్పటికే ప్రధాన పర్యావరణ సమస్యల్లో ఒకటిగా ఉంది. ఇక ఈ పారిశ్రామిక మంటలు లక్షలాది మంది ప్రజలు వాయు కాలుష్యం బారిన పడటానికి కారణమవుతాయి.

నేల కాలుష్యం, విషపూరిత శిథిలాలు

మందుగుండు సామగ్రి, సైనిక శిథిలాల పేలుడు దీర్ఘకాలిక నేల కాలుష్యానికి దారితీస్తుంది. బాంబు దాడికి గురైన ప్రాంతాల్లో సీసం, కాడ్మియం, నికెల్ లేదా క్రోమియం వంటి భారీ లోహాలు పేరుకుపోతున్నాయి. ఈ కాలుష్య కారకాలు నేలల్లో నిలిచిపోయి క్రమంగా ఆహార గొలుసులలోకి ప్రవేశిస్తాయి. కాలుష్యానికి మరో ప్రధాన కారణం ఆస్బెస్టాస్, పారిశ్రామిక రసాయనాలు, పేలని ఆయుధాల అవశేషాల శిథిలాలు, పట్టణ విధ్వంసం. సంఘర్షణానంతర కాలంలో ఈ పదార్థాల నిర్వహణ ప్రధాన పర్యావరణ సవాళ్లలో ఒకటిగా ఉంటుంది. ఉక్రెయిన్‌లో, పారిశ్రామిక మౌలిక సదుపాయాలు, పట్టణ ప్రాంతాలపై జరిగిన బాంబు దాడుల వల్ల అనేక కాలుష్య కారకాలు పర్యావరణంలోకి వ్యాపించాయి. గాజా స్ట్రిప్‌లో, భవనాలు, మౌలిక సదుపాయాల భారీ విధ్వంసం వల్ల లక్షలాది టన్నుల శిథిలాలు పేరుకుపోయాయి. ఇవి కాలుష్య నిర్మూలన, పునరి?నర్మాణ కార్యకలాపాలను క్లిష్టతరం చేస్తాయి. ధ్వంసమైన నగరాలను పునర్నిర్మించడం వాతావరణంపై అదనపు భారం పడుతుంది.

మరింత నీటి సంక్షోభం

యుద్ధం నీటి భద్రతను తీవ్రంగా దెబ్బతీస్తుంది. ఆనకట్టలు, కీలకమైన మౌలిక నీటి సదుపాయాలను ధ్వంసం చేసి జనాభాను నియంత్రించడానికి ప్రత్యర్థి దేశాలు చేస్తున్న ప్రయత్నాలు సంక్షోభాలకు దారితీస్తున్నాయి. కరువులు, వ్యవసాయంలో అధిక వినియోగం, వివాదాస్పద నీటి నిర్వహణ విధానాలతో ఇప్పటికే ఇరాన్ నీటి సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. యుద్ధం వల్ల ఏర్పడే కాలుష్యం నీటి నాణ్యతను దీర్ఘకాలికంగా ప్రభావితం చేయనుంది. పేలుళ్లు, అగ్నిప్రమాదాల కారణంగా హైడ్రోకార్బన్లు పట్టణ మురుగునీటి వ్యవస్థలలోకి, కొన్ని జలమార్గాల్లోకి ప్రవహించి, నేలలను, భూగర్భ జలాలను కలుషితం చేశాయి. ఇక విద్యుత్ గ్రిడ్‌లు, శుద్ధి కర్మాగారాలపై బాంబు దాడులు చేయడం వల్ల కీలకమైన నీటి శుద్ధి ప్రక్రియ నిలిచిపోతుంది. శుద్ధి చేయని నీటిని తాగడం వల్ల ప్రజలు తక్షణమే వ్యాధుల బారిన పడుతున్నారు. 1980లలో జరిగిన ఇరాన్--ఇరాక్ యుద్ధ సమయంలో గల్ఫ్‌లో సముద్రం పాలైన చమురు, ఆ ప్రాంతంలోని హాక్స్‌బిల్ సముద్ర తాబేళ్లు అంతరించడానికి, అక్కడి గ్రీన్ తాబేళ్ల వినాశనానికి కారణమైంది.

అంతరించనున్న అడవులు

సంఘర్షణ అటవీ నిర్మూలనకు దారి తీస్తుంది. విద్యుత్ సరఫరా నిలిచిపోయి, ఇంధన కొరత ఏర్పడినప్పుడు, బొగ్గు, వంటచెరుకు వైపు మొగ్గు చూపాల్సి వస్తుంది. ఫలితంగా అడవులు అంతరించపోతాయి. ప్రత్యామ్నాయ ఇంధనాలు కనుమరుగైన చోట అడవుల నరికివేత పెరుగుతుంది. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ సూడాన్. 2023లో ఇక్కడ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఖార్టూమ్, ఇతర పట్టణ ప్రాంతాల్లో చెట్ల విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోయింది.

గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలు

2022లో ప్రపంచవ్యాప్త గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాల్లో సుమారు 5.5 శాతానికి సైనిక దళాలదే. ప్రపంచవ్యాప్తంగా సైనిక వ్యయం పెరిగేకొద్దీ, దాని వల్ల ఏర్పడే కర్బన్ ఉద్గారాలు కూడా పెరుగుతున్నాయి. 26 దేశాలు ఏడాది పొడవునా విడుదల చేసే ఉద్గారాల కంటే గాజా సంఘర్షణలో మొదటి 120 రోజుల్లోనే ఎక్కువ ఉద్గారాలు వెలువడ్డాయని ఒక పరిశోధనలో తేలింది. ఇరాన్ యుద్ధంలో జలాంతర్గామి కార్యకలాపాలు, సుదూర బాంబర్ దాడులు, క్షిపణి రక్షణ వ్యవస్థలు ఉన్నాయి. వీటివల్ల వెలువడే ఉద్గారాల భారం చాలా ఎక్కువ.

గల్ఫ్ యుద్ధంలోనూ

ఈ ప్రాంతం గతంలోనూ యుద్ధ కాలుష్యాన్ని చూసింది. 1991 గల్ఫ్ యుద్ధ సమయంలో, ఇరాకీ దళాలు 600 కంటే ఎక్కువ కువైట్ చమురు బావులకు నిప్పంటించాయి. నెలల తరబడి, దట్టమైన పొగ ఆకాశాన్ని కమ్మేసింది. దీంతో గల్ఫ్ అంతటా వాయు కాలుష్యం, నేల, భూగర్భ జలాల కాలుష్యం విస్తృతమైంది. అది అనేక అనారోగ్య సమస్యలకూ కారణమైంది. ఇందుకుగాను ఐక్యరాజ్యసమితి పరిహార కమిషన్‌కు నష్టపరిహారంగా ఇరాక్ 50 బిలియన్ డాలర్లకు పైగా చెల్లించింది.

ఉక్రెయిన్‌లోనూ

మరో భయంకరమైన తాజా ఉదాహరణ ఉక్రెయిన్. యుద్ధం ఒక విషపూరిత వాతావరణాన్ని సృష్టించింది. ఇక్కడ ఇంధన డిపోలు, పారిశ్రామిక ప్రాంతాలు, రసాయన గిడ్డంగులు, ఇంధన మౌలిక సదుపాయాలపై దాడులు దేశంలోని చాలా ప్రాంతాల్లో గాలి, నదులు, వ్యవసాయ భూములను కలుషితం చేశాయి. చమురు కేంద్రాల్లో మంటలు, అటవీ నిర్మూలన, దెబ్బతిన్న పారిశ్రామిక ప్రాంతాల నుంచి వెలువడిన కాలుష్యం నీటి వ్యవస్థల పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగించింది.

## పెట్రో మంట



పది రోజుల్లో నాలుగుసార్లు పెట్రో ధరల పెంపు ద్వారా సామాన్యుడి జీవితాన్ని మరింత ప్రమాదంలోకి నెట్టేయడం ఆందోళనకరం. పొదుపు చర్యల పేరుతో ప్రధాని సుద్దులు చెప్పిన కొద్ది రోజులకే లీటర్ పెట్రోలు, డీజిల్ పై దాదాపు ఎనిమిది రూపాయలు పెంచడం ద్రవ్యోల్బణానికి మరింత ఆజ్యం పోయడమే. లీటర్ పై రూ.30 వరకూ పెంచితే తప్ప నష్టాల భర్తీ సాధ్యం కాదంటూ నిపుణుల పేరుతో కేంద్రం చేయిస్తున్న లీకులు... సామాన్యుడి బతుకును ఛిద్రం చేసేవే. పెట్రోలు, డీజిల్, సిఎన్ జి ధరలు పెరిగితే నిత్యావసర సరుకులతోపాటు ప్రయాణాలు ప్రియమవుతాయి. యావత్ మార్కెట్ తీవ్రంగా ప్రభావితమవుతోంది. ఇప్పటికే ఆదాయాలు క్షీణిస్తున్న నేపథ్యంలో సామాన్యుల కష్టాలు మరింత పెరుగుతాయి. అయినా పాలకులు దెబ్బ మీద దెబ్బ కొడుతున్నారు. దశల వారీగా ధరలు పెంచుతున్నారు. ఏకపక్షంగా ఇరాన్ పై యుద్ధం ప్రారంభించిన అమెరికా, ఇజ్రాయిల్... పశ్చిమాసియాతోపాటు ప్రపంచాన్ని సంక్షోభంలోకి నెట్టేసింది. 90 శాతం ఇంధన దిగుమతులపై ఆధారపడిన, ప్రపంచంలో మూడో అతిపెద్ద చమురు దిగుమతి చేసుకునే దేశం భారత్. ఇందుకు అనుగుణంగా కేంద్రంలోని పాలకులు ఇంధన భద్రతకు ప్రాధాన్యత ఇచ్చారా అంటే అదీ లేదు. చైనా లాంటి దేశాలు భారీగా చమురును నిలువ చేసుకోగా, మోడీ సర్కారు రష్యా నుంచి చౌకగా కొనుగోలు చేసిన చమురును ప్రాసెసింగ్ చేసి, ఇతర దేశాలకు అమ్ముకునే కార్పొరేట్లకు వంతపాడటం మినహా చేసిందేమీ లేదు. గోదావరి బేసిన్ లోని చమురు నిక్షేపాలను రిలయన్స్ కు కట్టబెట్టారు. అందులో రాయల్టీగా మన రాష్ట్రానికి రావాల్సిన సగం వాటా అడిగే ధైర్యం కూడా టిడిపి, జనసేన పార్టీలకు లేకపోవడం గమనార్హం. కృష్ణా జిల్లా పామర్రులోని నిక్షేపాలు వేదాంతకు కట్టబెట్టేందుకు కసరత్తు జరిగిపోతోంది. ప్రపంచ వ్యాప్తంగా పేరొందిన దశాబ్దాల అనుభవం ఉన్న ఒఎన్ జిసి లాంటి సంస్థను పక్కనపెట్టి, తమిళనాట రక్తపాతం సృష్టించిన కంపెనీని ఎంపిక చేయడం ఎవరి ప్రయోజనాల కోసమో అందరికీ తెలిసిందే. ఒక నెల... మరో నెల... అంటూ అమెరికా బిచ్చమేసినట్లు అనుమతిస్తే... రష్యా నుంచి చేసిన కొనుగోళ్లను తాజా ఆంక్షలతో కేంద్రం నిలిపివేయడం ఆందోళనకరం. చౌకగా వస్తున్న రష్యా, ఇరాన్ చమురును కొనుగోలు చేయకుండా, అమెరికా, వెనిజులాల నుంచి దిగుమతి చేసుకోవడం స్వతంత్ర విదేశాంగ విధానానికి తిలోదకాలివ్వడమే. పశ్చిమాసియా యుద్ధం ప్రారంభమై 74 రోజులు గడిచే వరకూ మన దేశంలో ఇంధన ధరలు పెరగకపోవడానికి ఐదు అసెంబ్లీల ఎన్నికలు కారణం. ఎన్నికల తరువాత ధరలు పెంచేస్తారని ప్రతిపక్షాలు చేసిన ప్రచారం నిజమని తాజాగా రుజువయింది.

2024 ఎన్నికల ముందు రూ.2 తగ్గించడం, ఈ ఏడాది ఐదు అసెంబ్లీల ఎన్నికల ముందు రూ.10 పన్నులను ఉపసంహరించుకుని చమురు కంపెనీలకు ఇస్తున్నట్లు ప్రకటించడం మోడీ సర్కారు ప్రజలను మోసగించే చర్యలే. ఉపసంహరించుకున్న రూ.10 కంపెనీలకు తగ్గించారే తప్ప నేరుగా కొనుగోలుదారులకు ఎటువంటి ప్రయోజనం కలిగించలేదు. తాజాగా మనదేశంలో పర్యటిస్తున్న అమెరికా విదేశాంగ మంత్రి ఇంధన భద్రతకు భరోసా ఇస్తామని, ఎంత కొనుక్కుంటే అంత అమ్మడానికి సిద్ధంగా ఉన్నామని చెబుతున్నారు. ఆ దేశం నిర్వాకం వల్లే దేశంలో ఇంధన భద్రత ప్రమాదంలో పడిందన్నది అందరికీ తెలిసిందే. దేశంలో విలువ ఆధారిత పన్ను (వ్యాట్) మన రాష్ట్రంలోనే అత్యధికంగా ఉంది. ఢిల్లీలో పెట్రోలు ధర రూ.99.51 ఉంటే రాష్ట్రంలో రూ.117.25 ఉంది. తాము అధికారంలోకి వస్తే వ్యాట్ తగ్గిస్తామని ఎన్నికల ముందు ప్రచారం చేసిన చంద్రబాబు, లోకేష్ ఇప్పుడు నోరు మెదపడం లేదు. ఇకపై పన్నులు పెంచబోమని ప్రకటించడంతోపాటు ప్రస్తుత ధరలు తగ్గించేలా కేంద్రంపైనా, వ్యాట్ తగ్గించేలా రాష్ట్రంపైనా ఒత్తిడి తెచ్చేందుకు పోరాటాలే మార్గం.

## అడవుల్లో పెరుగుతున్న ఆదివాసీ వైరుధ్యం

ములుగు జిల్లా మంగపేట మండలంలోని అడవి ప్రాంతాల్లో నివసిస్తున్న గొత్తికోయలపై ఇటీవల 'గో బ్యాక్' అనే నినాదం వినిపించడం కేవలం ఒక స్థానిక వివాదం కాదు.. ఇది భారతదేశంలో ఆదివాసీ హక్కులు, అటవీ పరిరక్షణ, అంతర్గత వలసలు, భద్రతా రాజకీయాలు, అభివృద్ధి నమూనా వంటి అనేక సంక్లిష్ట అంశాలను బయటపెడుతున్నది. ఒకవైపు స్థానిక ఆదివాసీ సంఘాలు, అటవీ అధికారులు 'అడవులను కాపాడాలి' అనే పేరుతో గొత్తికోయలను తిరిగి ఛత్తీస్‌గఢ్ పంపాలని డిమాండ్ చేస్తుండగా, మరోవైపు మానవ హక్కుల దృక్పథం నుండి చూస్తే ఇది నిరాశ్రయులైన ఆదివాసులపై పెరుగుతున్న సామాజిక వేరుచూపు రూపంగా కనిపిస్తోంది. అందువల్ల ఈ ప్రశ్నను భావో ద్వేగంతో కాకుండా విమర్శనాత్మక సామాజిక అవగాహనతో పరిశీలించాల్సిన అవసరం ఉంది.

### గొత్తికోయల వలస - ఒక చారిత్రక నేపథ్యం!

గొత్తికోయలు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బస్తర్ అటవీ ప్రాంతాలకు చెందిన ఆదివాసీ సమూహం. 2005 తర్వాత అక్కడ సల్వా జుడుం పేరుతో సాగిన ప్రభుత్వ మద్దతు గల మిలీషియా చర్యలు, మావోయిస్టు-ప్రభుత్వ ఘర్షణలు వేలాది ఆదివాసీల జీవితాలను ఛిన్నాభిన్నం చేశాయి. గ్రామాల దహనం, బలవంతపు పునరావాసం, ఎన్‌కౌంటర్లు, అరెస్టులు, భయాందోళనలు కారణంగా అనేక కుటుంబాలు తెలంగాణ అడవుల్లోకి వలస వచ్చాయి. అందువల్ల గొత్తికోయలు 'అవకాశాల కోసం వచ్చిన వలసదారులు' మాత్రమే కాదు. రాజకీయ-సైనిక ఘర్షణల వల్ల జీవనాధారాన్ని కోల్పోయిన అంతర్గత నిరాశ్రయులు. ఈ చరిత్రను పక్కనపెట్టి వారిని కేవలం 'అడవి ఆక్రమణ దారులు'గా చిత్రీకరించడం వాస్తవాన్ని సగం మాత్రమే చూడటం అవుతుంది.

### 'గో బ్యాక్' నినాదం ఎందుకు?

ఆ ప్రాంతంలో స్థానికంగా వినిపిస్తున్న ప్రధాన వాదన ఏమిటంటే, గొత్తికోయలు కొత్తగా అడవులను నరికి పోడు సాగు విస్తరిస్తున్నారు, అటవీ సంపదకు నష్టం కలుగుతోంది, వన్యప్రాణులపై ప్రభావం పడుతోంది, స్థానిక కోయ, నాయకపోడు వంటి ఆదివాసీల భూహక్కులపై ఒత్తిడి పెరుగుతోందని. ఈ ఆరోపణలను పూర్తిగా కొట్టి పారేయలేం. నియంత్రణలేని పోడు విస్తరణ పర్యావరణ సమస్యలకు దారి తీస్తుందనేది వాస్తవమే. అయితే ఇక్కడ ఒక కీలకమైన ప్రశ్న ఉత్పన్నమవుతుంది. అడవులను నాశనం చేస్తున్న శక్తులలో కేవలం పేద ఆదివాసులే ఉన్నారా? లేక మైనింగ్ కంపెనీలు, భారీ ప్రాజెక్టులు, రోడ్లు, కార్పొరేట్ అటవీ వినియోగం కూడా ప్రధాన పాత్ర పోషిస్తున్నాయా? భారతదేశంలో వేల ఎకరాల అడవులను పరిశ్రమలకు కేటాయించినప్పుడు పెద్దగా 'గో బ్యాక్' నినాదాలు వినిపించవు. కానీ జీవనోపాధి కోసం అడవిలో చిన్న భూమి సాగు చేసే ఆదివాసులపై మాత్రం తీవ్ర విమర్శలు కేంద్రీకృతమవుతాయి. ఇది అధికార వర్గాల రాజకీయ దృష్టికోణాన్ని ప్రతిబింబిస్తుంది.

### ఆదివాసీ ప్రజల మధ్య వైరుధ్యంగా..

ఈ సమస్యలో అత్యంత ఆందోళనకర అంశం ఏమిటంటే, ఇది ఇప్పుడు స్థానిక ఆదివాసులు, వలస ఆదివాసుల మధ్య ఘర్షణ రూపం దాల్చుతోంది. రాష్ట్రం, భద్రతా రాజకీయాలు, అటవీ విధానాలు సృష్టించిన సమస్య చివరకు రెండు పేద ఆదివాసీ వర్గాల మధ్య వైరుధ్యంగా మారుతోంది. అసలు సమస్య భూమి పంపిణీ అసమానత, అటవీ హక్కుల అమలులో వైఫల్యం, జీవనోపాధి సంక్షోభం, పునరావాస విధానాలు లేకపోవడం. కానీ చర్చ మాత్రం 'వాళ్లు బయటి వాళ్లు' అనే దిశగా మళ్లుతోంది. ఇది ప్రమాదకర పరిణామం. ఇది ఆదివాసీ ఐక్యతను బలహీనపరుస్తుంది. చరిత్రలో ఎన్నోసార్లు అధికార వర్గాలు.. పేదల మధ్య అంతర్గత విభజనలను పెంచి అసలు నిర్మాణాత్మక సమస్యల నుండి దృష్టి మళ్లించాయి. ఇప్పుడు కూడా అదే ప్రమాదం కనిపిస్తోంది.

### ప్రభుత్వ ద్వంద్వ వైఖరి..

ఈ వ్యవహారంలో ప్రభుత్వ వైఖరి కూడా విరుద్ధంగా కనిపిస్తోంది. ఒకవైపు గొత్తికోయలను అక్రమ ఆక్రమణ దారులని అంటున్నారు. మరోవైపు వారికి ఓటర్ కార్డులు, ఆధార్ కార్డులు, రేషన్ సౌకర్యాలు, రైతుబంధు నిధులు, భూ రికార్డుల్లో నమోదులు ఉన్నాయి. అంటే ఎన్నికల సమయంలో వారిని పౌరులుగా గుర్తించడం, తర్వాత అడవుల విషయంలో 'అక్రమ వలసదారులు'గా చూపిం చడం రాజకీయ ప్రయోజనాధారిత వైఖరిని సూచిస్తోంది. ఇది కేవలం పరిపాలనా విరుద్ధత మాత్రమే కాదు. భారతీయ ప్రజాస్వామ్యంలో అట్టడుగు వర్గాల పట్ల అధికార వ్యవస్థ ఎలా ద్వంద్వ ప్రమాణాలు అనుసరిస్తుందో కూడా తెలియజేస్తుంది.

### 'శాంతి వచ్చింది' అంటే ఏమిటి?

మావోయిస్టు ప్రభావం తగ్గిందని, ఇప్పుడు ఛత్తీస్‌గఢ్‌లో శాంతి నెలకొన్నందున గొత్తికోయలు తిరిగి వెళ్లాలని కొందరు వాదిస్తున్నారు.. కానీ తుపాకీ శబ్దాలు తగ్గి పోవడం మాత్రమే 'శాంతి' కాదు. నిజమైన శాంతి అంటే భూమి హక్కుల భరోసా, గౌరవప్రదమైన జీవితం, భద్రత, ఆరోగ్యం, విద్య, జీవనోపాధి అవకాశాలు ఉండాలి. ఇవి లేకుండా "ఘర్ వాపసీ" నినాదం కేవలం పరిపాలనా పరిష్కారంగా మాత్రమే మిగిలిపోతుంది. అదే విధంగా, పదహా రేళ్లుగా ఒక ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలను ఒక్కసారిగా 'తిరిగి వెళ్లండి' అని చెప్పడం మానవీయమైన పరిష్కారం కాదు. వారి పిల్లలు ఇక్కడే పెరిగారు. సామాజిక సంబంధాలు ఏర్పడ్డాయి. జీవనాధారం ఇక్కడే ఏర్పడింది. ఈ వాస్తవాలను విస్మరించి సమస్యను కేవలం 'అక్రమ ఆక్రమణ' కోణంలో చూడడం సరైన దారి కాదు.

### సమస్యను ఎలా అర్థం చేసుకోవాలి?

అందుకే 'గొత్తికోయలు గో బ్యాక్' అనే నినాదాన్ని రెండు కోణాల్లో అర్థం చేసుకోవాలి. ఒకవైపు స్థానిక ప్రజలు అడవుల నాశనం, భూముల ఒత్తిడి, జీవనాధారాల సంక్షోభంపై ఆందోళన చెందడం సహజం. ఈ భావనను పూర్తిగా తిరస్కరించడం సరైంది కాదు. మరోవైపు గొత్తి కోయల వలసకు కారణమైన చరిత్ర, రాష్ట్ర హింస, అభివృద్ధి నమూనా, అటవీ విధానాల వైఫల్యాన్ని కూడా గుర్తించాలి. లేకపోతే సమస్య మూల కారణాలు కనిపించవు. 'గో బ్యాక్' నినాదం ఒక భావోద్వేగ ప్రతిస్పందన కావచ్చు. కానీ అది సమస్యకు శాశ్వత పరిష్కారం కాదు. గొత్తికోయల సమస్యను మానవ హక్కులు, పర్యావరణ సమతుల్యత, స్థానిక ఆది వాసుల హక్కులు, అటవీ సంరక్షణ, అంతర్గత వలసల చరిత్ర ఈ అన్నింటినీ కలిపి చూడాల్సిన అవసరం ఉంది. లేకపోతే పేద ఆదివాసుల మధ్య ఘర్షణలు పెరుగుతాయి. కానీ అసలు సమస్యలు భూమి, అటవీ పాలన, అభివృద్ధి అసమానతలు, రాష్ట్ర వైఫల్యాలు అలాగే మిగిలిపోతాయి.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

జనరల్ న్యూస్

గురువారం -28-మే-2026

## మాదిగల్లో అక్షరాస్యత పెంపుకు 40 రోజుల "గో టు విలేజ్" కార్యక్రమం: ఎంఆర్పీఎస్

ఎస్సీ వర్గీకరణ ఫలాలను ఉపయోగించుకొని విద్య, ఉద్యోగాల్లో ముందుకు రావాలి -- మంద కుమార్ మాదిగ



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్), మే 27:సిద్దిపేట జిల్లా బెజ్జంకి కేంద్రంలో మాదిగల పోరాట యోధుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఆర్పీఎస్ అనుబంధ సంఘాల సమావేశం మండల అధ్యక్షుడు వడ్లూరు పర్శరాములు మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఆర్పీఎస్ సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ మంద కుమార్ మాదిగ మాట్లాడుతూ, మాదిగ సామాజిక వర్గంలో అక్షరాస్యత పెంపు, డ్రాప్ అవుట్స్ తగ్గింపు లక్ష్యంగా నేటి నుండి జులై 5 వరకు 40 రోజుల పాటు "గో టు విలేజ్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్వహించిన సర్వే నివేదికలో మాదిగలు అక్షరాస్యతలో వెనుకబడిన వర్గంగా గుర్తించబడినట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి గ్రామంలో చైతన్య సమావేశాలు నిర్వహించి విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు.ప్రస్తుతం తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలులోకి వస్తున్న నేపథ్యంలో మాదిగలు 9 శాతం రిజర్వేషన్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యల కారణంగా విద్యకు దూరం కాకుండా విద్యను ఆయుధంగా తీసుకొని అభివృద్ధి సాధించాలని సూచించారు.30 ఏళ్ల ఉద్యమ ఫలితంగా సాధించిన వర్గీకరణ ప్రయోజనాలను అందిపుచ్చుకొని ఉన్నత విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో రాణించాలని కోరారు. అలాగే ఎంఆర్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి గ్రామంలో జెండా గద్దెల నిర్మాణం చేపట్టి, జులై 7న ఎంఆర్పీఎస్ జెండా పండుగను మాదిగ జాతి పండుగగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ మాదిగ, బెజ్జంకి మండల అధ్యక్షుడు పర్శరాం మాదిగ, లింగాల శ్రీనివాస్ మాదిగ, మోదుంపల్లి రాజు మాదిగ, కన్నం నరేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం దిగుమతిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి: కలెక్టర్ హైమావతి

మిల్లుల్లో జాప్యం వల్లే కొనుగోలు కేంద్రాలకు లారీల కొరత -- మిల్లర్ యజమానులకు ఆదేశాలు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) మే 27:మిల్లుల్లో వరిధాన్యం దిగుమతి ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి మిల్లర్ యజమానులను ఆదేశించారు.చేర్యాల మండలం వీరన్నపేట గ్రామంలోని శివ సాయి బాలాజీ రైస్ మిల్, ముస్యాల గ్రామ శివారులోని శ్రీ రేణుక బాయిల్డ్ రైస్ ఇండస్ట్రీలో ధాన్యం దిగుమతి ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మిల్లుల్లో దాదాపు 30 వాహనాల ధాన్యం దిగుమతికి సిద్ధంగా ఉన్నప్పటికీ జాప్యం జరుగుతోందని తెలిపారు. మిల్లుల్లో దిగుమతి ఆలస్యం కావడం వల్లే కొనుగోలు కేంద్రాల్లో లారీల కొరత ఏర్పడుతోందని పేర్కొన్నారు. ఎక్కువ పాయింట్లు ఏర్పాటు చేసి వాహనాల దిగుమతి ప్రక్రియను వేగవంతం చేయాలని మిల్లర్ యజమానులకు సూచించారు.గ్రామాల్లో స్థానికంగా పని చేసే హమాలీలను సమకూర్చుకుని కొనుగోలు కేంద్రాల్లో విధులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటే మిల్లుల్లో దిగుమతికి ఆలస్యం ఉండదని అన్నారు. ఈ బాధ్యతను స్థానిక తహసీల్దార్ పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే ధాన్యం నిల్వ కోసం అదనపు గోదాములను గుర్తించాలని సూచించారు.ధాన్యం దిగుమతి పూర్తయ్యగానే మిల్లర్ అక్నాలెడ్జ్‌మెంట్, ట్రక్ షీట్ జనరేషన్, ఓపీఎంఎస్ అప్‌లోడ్ వంటి ప్రక్రియలను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం, సిద్దిపేట జిల్లా వారిచే జారీ చేయబడినది.

## మహిళా వారోత్సవాలకు మంత్రి సీతక్క రాక మహిళా నాయకులు భారీగా తరలిరావాలని పిలుపు



ములుగు జిల్లా, గోవిందరావుపేట: లోకల్ గైడ్ : ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామం, శ్రీలక్ష్మీ ఫంక్షన్ హాల్లో మే 28 గురువారం నిర్వహించనున్న మహిళా వారోత్సవాల కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దాల నాగమణి తదితరులు హాజరుకానున్నారు. చల్వాయిలో ఘనంగా మహిళా వారోత్సవాలకు మహిళా కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక ఆహ్వానం పలికారు.ములుగు జిల్లా చల్వాయి గ్రామంలో గురువారం మధ్యాహ్నం మహిళా వారోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. లక్నవరం రోడ్డులోని శ్రీలక్ష్మీ ఫంక్షన్ హాల్లో జరిగే ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ములుగు జిల్లాలోని అన్ని మండలాల మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, గ్రామ మహిళలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మహిళా నాయకులు పిలుపునిచ్చారు. మంత్రి సీతక్కకు ప్రత్యేక స్వాగతం పలకాలని కోరారు.

## మహిళల లైంగిక వేధింపులపై అవగాహన




నారాయణపేట మే 27:ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక మహిళా వారోత్సవాల కార్యక్రమాలలో భాగంగా మహిళా అభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సఖి వన్ స్టాప్ సెంటర్‌లో పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై అవగాహన కార్య క్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం వివిధ శాఖలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు మరియు శాఖాధిపతుల కోసం ఏర్పాటు .చేయగా కార్యక్రమంలో పోష్ చట్టం -- 2013 నిబంధనలు, ఇంటర్నల్ కమిటీలు, లోకల్ కమిటీలు ఏర్పాటు వాటి విధులు, అలాగే ప్రభుత్వ శాఖలు, ప్రైవేట్ సంస్థలలో తప్పనిసరిగా కమిటీల ఏర్పా టు చేయాల్సిన అవస రం గురించి అవగాహన కల్పిం చారు.పని ప్రదేశాలలో మహి ళలపై జరిగే లైంగిక వేధింపు లకు సంబంధించిన ఫిర్యాదు లను స్వీకరించే విధానం, వాటి పరిష్కార ప్రక్రియ షి బాక్స్ పోర్టల్ ద్వారా ఫిర్యా దులు నమోదు చేసే విధానం పై కూడా అవగాహన కల్పిం చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శ్వేత సత్య యాదవ్, వైస్ చైర్మన్ మంజుల, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి , డీ డబ్ల్యు ఓ రాజేందర్ గౌడ్, వైద్యాధికారులు, సీ డీ పీ వో లు , వివిధ శాఖల అధికా రులు, ఆశా కార్యకర్తలు , మహిళలు పాల్గొన్నారు.

## ధాన్యం బస్తాలను వెంటనే మిల్లలకు తరలించాలి

కలెక్టర్ ప్రియాంక



నారాయణపేట మే 27:జిల్లాలోని కొనుగోలు కేంద్రాల లో ఉన్న ధ్యానం బస్తాలను వెంటనే లారీల్లో లోడ్ చేయిం చి మిల్లులకు వెంటనే తరలించాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ఆదేశిం చారు.బుధవారం కలెక్టర్ మద్దూరు మండలం దమ గ్నాపూర్ గ్రామంలో గల వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు బుధవారం తెల్లవారు జామున కురిసిన వర్షానికి కేంద్రంలోని ధ్యానం తడిసి పోయిందా అని ఆమె అక్కడి నిర్వహకులను అడిగి తెలు సుకున్నారు. బస్తాలలోని ధాన్యాన్ని స్వయంగా కలెక్టర్ పరిశీలించారు. కొన్ని బస్తాల చివరి భాగం తడిసి పోవడం గమనించిన ఆమె తడిసిన బస్తాలలోని ధాన్యాన్ని మళ్ళీ వేరే బస్తాలలోకి మార్చి లారీ ల్లో లోడ్ చేయించాలని సివి ల్ సప్లై జిల్లా మేనేజర్ సైదు లుకు సూచించారు. అక్కడి నుంచే కాంట్రాక్టర్ కు ఫోన్ లో మాట్లాడి మద్దూరుమండలం లో ఉన్న ఒక్కో కొనుగోలు కేంద్రాలనికి మూడు లారీల ను తెప్పించి గురువారం సాయంత్రం వరకు కేంద్రంలో ఉన్న ధాన్యం బస్తాలను మిల్లలకు తరలించాలని ఆదేశించారు.

## ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి: జిల్లా ఎస్పీ వినీత్




నారాయణపేట మే 27:బక్రీద్ పండుగ సందర్భంగా నారాయణపేట జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజారోగ్యం, పరిశుభ్ర త దృష్ట్యా ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సూచించారు.జిల్లాలోని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలు గుర్తిం చిన ప్రత్యేక వధశాలలు వద్ద మాత్రమే వెటర్నరీ వైద్యుల అనుమతి పొందిన పశువు లను ఖురేషీలు వధించాలని తెలిపారు. అనుమతి లేని ప్రదేశాల్లో పశువులను వధిం చడం చట్ట విరుద్ధమని, అలాంటి చర్యలకు పాల్పడి న వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లాలో ప్రత్యేక అనుమతులతో ఏర్పాటు చేసిన వధశాలల వివరాలు ఈ విధంగా ఉన్నా యని తెలిపారు నారాయణ పేట -- భువమ్మ గుట్ట 1 దామరగిద్ద -- ఎస్సీ వాడా : 1,ఉట్కూరు : 2,చిన్నా పొర్ల : 1,మద్దూర్ :1,కోస్గి : 1, ధన్వాడ :1కేటాయించినట్లు తెలిపారు.బక్రీద్ పండుగను శాంతియుతవాతావరణంలో జరుపుకోవాలని, ప్రజల మనోభావాలను గౌరవిస్తూ సామాజిక బాధ్యతతో వ్యవ హరించాలని ఎస్పీ కోరారు.అలాగే పశువుల వధ అనం తరం వచ్చే వ్యర్థాలను బహి రంగ ప్రదేశాల్లో పడేయ కుండా ప్రత్యేకంగా గన్ని బ్యాగుల్లో సేకరించి గుంతలు తీసి పూడ్చివేయాలని సూచించారు. రోడ్లు, కాల నీలు, ప్రజా ప్రదేశాల్లో వ్యర్థా లను పారవేసి ప్రజలకు ఇబ్బందులు కలిగించిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రజలు పరి శుభ్రత పాటిస్తూ స్థానిక సంస్థల అధికారులకు సహ కరించాలని, ఎలాంటి అను మానాస్పద ఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు.

## ఫుట్ పాత్ ఆక్రమణలు తొలగించండి...ట్రాఫిక్ సమస్య తీర్చండి కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్



నారాయణపేట మే 27:నారాయణపేట జిల్లా కేంద్రం లో ఫుట్ పాత్ ఆక్రమణలు కావడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతున్నాడని ఆక్రమణలు తొలగించి సమస్య పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ బుధవారం జిల్లా కలెక్టర్ ప్రియాంక, ప్రభుత్వ సివిల్ లోకల్ బాడీ కలెక్టర్ కు విన్నవించారు. నారాయణ పేట మెయిన్ రోడ్డు సత్యనా రాయణ డివైడర్లకు ఇరువై పులా ఆయా వ్యాపార సంస్థలకు ముందు ఉన్న పాదచారుల బాటపై ఆక్రమ ణలను తొలగించడానికి మున్సిపల్ కమిషనర్ పోలీస్ డిపార్ట్మెంట్, శానిటరీ డిపా ర్ట్మెంట్ వారి సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేసి ట్రాఫిక్ కంట్రోల్ ను మెరుగుపరచాల్సిందిగా కోరారు. ఈ మేరకు వినతిపత్రం అందజేశారు.త్వరలోనే సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేసి వాటి గురించి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చినారని తెలిపారు.

## మహిళల భద్రతపై అవగాహన కల్పించాలి: సహాయ కార్మిక కమిషనర్ శ్రీనివాస్‌రావు

సిద్దిపేటలో ఉద్యోగ ప్రదేశాల్లో మహిళల రక్షణ చట్టం,

మహిళా సహాయ కేంద్ర సేవలపై అవగాహన కార్యక్రమం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) మే 27:బుధవారం సిద్దిపేట జిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ శారద మేడమ్ ఆధ్వర్యంలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక -- ప్రజాపాలన ప్రణాళికలో భాగంగా మహిళా వారోత్సవాలను పురస్కరించుకొని సిద్దిపేట అర్బన్ మండలంలోని మందపల్లి గ్రామంలో ఉన్న డీఎక్స్ఎన్ తయారీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బందికి ఉద్యోగ ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం (పోష్ చట్టం), సఖి కేంద్ర సేవలు, మహిళల భద్రతకు సంబంధించిన 181 మహిళా సహాయవాణి, 100, 112, 1098 అత్యవసర సహాయ నంబర్లపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో సహాయ కార్మిక కమిషనర్ శ్రీనివాస్‌రావు, సహాయ కార్మిక అధికారి ఎం.డి. వికార్ బాబా, సిద్దిపేట సీడీపీవో తస్మీన్ సుల్తానా, సూపర్వైజర్ సునీతతో పాటు జిల్లా మహిళా సాధికారత విభాగం, సఖి కేంద్రం, జిల్లా బాలల సంరక్షణ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో 150 మంది మహిళలు, 30 మంది పురుషులు పాల్గొని మొత్తం 180 మంది హాజరయ్యారు.ఉద్యోగ ప్రదేశాల్లో వేధింపులు ఎదురైనప్పుడు మౌనంగా ఉండకుండా సమస్యలను ధైర్యంగా వెల్లడించాలని, సహాయం కోరడం బలహీనత కాదని, అందుబాటులో ఉన్న చట్టపరమైన రక్షణ వ్యవస్థలు మరియు సహాయవాణి సేవలను వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు.మహిళల భద్రత, గౌరవం, హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, సురక్షితమైన మరియు గౌరవప్రదమైన పని వాతావరణ నిర్మాణానికి సమిష్టి కృషి అవసరమని సహాయ కార్మిక కమిషనర్ శ్రీనివాస్‌రావు తెలిపారు.

## పురేడుపల్లిలో లో వోల్టేజ్ సమస్య పరిష్కారం మంత్రి సీతక్క ఆదేశాలతో 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు




ములుగు జిల్లా, మంగపేట : లోకల్ గైడ్ :మంగపేట మండలం పురేడుపల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా నెలకొన్న లో వోల్టేజ్ సమస్యకు రాష్ట్ర మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క చొరవతో పరిష్కారం లభించింది. విద్యుత్ అంతరాయాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామ ప్రజల సమస్యను గ్రామానికి చెందిన పాయం అనిత మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లగా, ఆమె వెంటనే స్పందించి విద్యుత్ అధికారులకు సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు విద్యుత్ ఏఈ కృష్ణారావు ఆధ్వర్యంలో అధికారులు హుటాహుటిన చర్యలు చేపట్టి 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించారు. దీంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ కమలాకర్, ఏఈ కృష్ణారావు, సాంబశివరావు, రవి, వాసు, పంచాయతీ కార్యదర్శి అజ్మీరా రమేష్, గ్రామస్థులు పూనెం నర్సయ్య, పాయం అనిత, అజ్మత్, సిరికొండ నరేష్, కుర్సం సారయ్య, బొజ్జా నరేష్, బండారి సమ్మక్క, కొప్పుల సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ ఆన్‌లైన్ షాపింగ్ ప్రకటనలపై అప్రమత్తంగా ఉండాలి -- సిద్దిపేట సైబర్ క్రైమ్ డీఎస్పీ హెచ్చరిక



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) మే 27:సిద్దిపేట జిల్లా సైబర్ క్రైమ్ డీఎస్పీ జి. శ్రీనివాసు సోషల్ మీడియా వేదికలైన ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్, టెలిగ్రామ్‌లలో వస్తున్న నకిలీ ఆన్‌లైన్ షాపింగ్ ప్రకటనలను నమ్మి ప్రజలు సైబర్ మోసాలకు గురవుతున్నారని సైబర్ క్రైమ్ డీఎస్పీ హెచ్చరించారు.బ్రాండెడ్ షూస్, ఎలక్ట్రానిక్ వస్తువులు, దుస్తులు, గ్యాడ్జెట్లు, ఇన్సూరెన్స్ ప్రోడక్ట్స్, లగ్జరీ వస్తువులను భారీ డిస్కౌంట్‌తో అందిస్తున్నట్లు నకిలీ స్పాన్సర్డ్ ప్రకటనలు రూపొందించి సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. చెల్లింపులు చేసిన తర్వాత వస్తువులు అందకపోవడంతో పాటు వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉందన్నారు.భారీ ఆఫర్లు, ఫ్లాష్ సేల్స్ పేరుతో ఆకర్షించడం, క్యాష్ ఆన్ డెలివరీ సౌకర్యం లేకపోవడం, కొత్త సోషల్ మీడియా పేజీలు, అనుమానాస్పద వెబ్‌సైట్లు, నకిలీ రివ్యూలు, ముందస్తు చెల్లింపుల ఒత్తిడి వంటి అంశాలు సైబర్ మోసాలకు సంకేతాలని వివరించారు.ప్రజలు పేమెంట్ చేసే ముందు వెబ్‌సైట్ యూఆర్ఎల్‌ను జాగ్రత్తగా పరిశీలించాలని, సోషల్ మీడియా పేజీల హిస్టరీ, ఫాలోవర్లు, రివ్యూలను ధృవీకరించుకోవాలని సూచించారు. అధికారిక వెబ్‌సైట్ల ధరలతో పోల్చి చూసి, తెలియని స్పాన్సర్డ్ ప్రకటనలపై క్లిక్ చేయవద్దని హెచ్చరించారు. అలాగే సురక్షితమైన పేమెంట్ విధానాలు మాత్రమే ఉపయోగించాలని, ఓటీపీలు, బ్యాంకింగ్ వివరాలు ఎవరికీ పంచుకోవద్దని సూచించారు.సైబర్ మోసాలకు గురైన వారు వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని, అలాగే వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని డీఎస్పీ జి. శ్రీనివాసు తెలిపారు. డబ్బు బదిలీ జరిగితే వెంటనే సంబంధిత బ్యాంక్ లేదా పేమెంట్ యాప్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## సమర్ధవంతంగా విధులు నిర్వహించాలి వరంగల్ పోలీస్ కమిషనర్



హనుమకొండ జిల్లా ప్రతినిధి,మే27(లోకల్ గైడ్ న్యూస్):అప్పగించిన పనులను అధికారులు సమర్థవంతంగా నిర్వర్తించాలని సీపీ స్పష్టం చేశారు. సీసీఎస్, టాస్క్‌ఫోర్స్ విభాగాల్లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇన్స్పెక్టర్లు దేవేందర్, హరికృష్ణ సీపీని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు అందజేశారు. ఈ



సందర్భంగా సీపీ మాట్లాడుతూ..పోలీస్ శాఖ కీర్తిప్రతిష్టలు అధికారుల పనితీరుపైనే ఆధారపడి ఉంటాయన్నారు. విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు.

## వడదెబ్బతో రైతు మృతి.. అందె గ్రామంలో విషాదం



మిరుదొడ్డి (లోకల్ గైడ్) మే 27:సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం అందె గ్రామంలో బుధవారం రైతు వడదెబ్బకు గురై మృతి చెందడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అందె గ్రామానికి చెందిన బయ్యారం కిష్టారెడ్డి అనే రైతు ఎండ తీవ్రతను తట్టుకోలేక హఠాత్తుగా ఊపిరి ఆడక అస్వస్థతకు గురయ్యాడు. పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు ఆయనను సిద్దిపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ అత్యవసర చికిత్స పొందుతూ కిష్టారెడ్డి కన్నుమూశారు.ఇంటికి పెద్దదిక్కుగా ఉన్న కిష్టారెడ్డి అకాల మరణంతో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు. గ్రామంలో కూడా ఈ ఘటన శోకసంద్రాన్ని నింపింది.వడదెబ్బతో మృతి చెందిన రైతు కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని స్థానిక నాయకులు, గ్రామస్తులు కోరారు.

# తడిసి, మొలికెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి.

## -- సన్నాలకు బోనస్ అంటే ఆశపడి దగా పడ్డా రైతన్న...

-- ఖిలఘనపురం, పెద్దమందడి మండలల్లోని ఐకేపీ, సింగిల్ విండో ధాన్య పు కొనుగోలు సెంటర్ల పరిశీలన . -- జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేసి రైతుల వ్యథలను వివరించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి .



వనపర్తి లోకల్ గైడ్ మే 27:(అంబటిస్వామి ప్రతినిధి ): అకాలపు భారీ వర్షాల కు తడిసి మొలకెత్తిన వరి ధాన్యం కొనుగోలు చేయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం ఖిలఘనపురం, పెద్దమందడి మండలాల్లోని వరి ధాన్యం కొనుగోలు చేసే సింగిల్ విండో , ఐకేపీ మహిళ సెంటర్లను బీ ఆర్ ఎస్ నాయకులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్నాలకు బోనస్ అంటే ఆశపడి మోసపోయి అన్న దాతలు మోసపోయ్యారని ఆవేదన వ్య క్తం చేశారు. తడిసిన ప్రతి గింజా ను కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు పెద్దమంద డి, ఘనపూర్ మండలాల్లో పలు గ్రామాలలో ఐ.కె.పి , సింగిల్ విండో సెంటర్స్,మిగతా కొనుగోలు కేంద్రాలలో విస్తృతంగా పర్యటించానని ఆయన చెప్పారు .తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని చూసి రైతులు పడుతున్న హరిగోస చూసి తాను చలించిపోయనని చెప్పారు . రైతులు పడుచున్న బాదలను చూసి తాను ఓదార్చి దైర్యం చెప్పానని తెలిపారు. రాష్టంలో 5లక్షల 42వేల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందని, ప్రభుత్వం 90లక్షల ధాన్యం సేకరణ చేస్తున్నామని చెప్పి అందులో కూడా 40శాతం కొనుగోలు చేయలేదని ఆయన విమర్శించారు.ట్రాన్స్ పో ర్ట్ ఏజెన్సీల నిర్లక్ష్యం, వైఫల్యం వల్ల రైతులు ధాన్యాన్ని అమ్మడానికి నెలలు నెలలుగా పడిగాపులు పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు . రైతుల దీనస్థితి చూస్తే కడుపు తరుక్కు పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలలో విస్తృతంగా పర్యటించి రైతుల సాధకబాధకలను తెలుసుకున్న ట్లు తెలిపారు. తాను కలెక్టర్ కి ఫోన్ చేసి రైతుల అగచాట్లు, హరిగోస వర్ణనాతీతమని, వెంటనే స్పందించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేసిన్నట్లు చెప్పారు .రైతు వేదికలను ఉపయోగించుకొని అందులో ధాన్యాన్ని నిలువచేసే అవకాశాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశానని చెప్పారు. లారీలు, ట్రక్కులు లేని వారికి ట్రాన్స్ పో ర్ట్ ఏజెన్సీలు ఇచ్చారు అని విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరిన్నట్లు చెప్పారు. తడిసిన,మొలకెత్తిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆయనతో పాటు జిల్లా రైతు సమితి మాజీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,మాజీ ఎం.పి.పి కృష్ణా నాయక్,మండల పార్టీ అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య,మన్నే గౌడ్,పులిందర్, పీన్యా నాయక్, ప్రతాప్, శివ, లక్మన్, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# బూత్ ల వారీగా బి ఎల్ ఓ లను నియమించుకోవాలి

## రాజకీయ పార్టీ లకు కలెక్టర్ సూచన



నారాయణపేట మే 27:రాజకీయ పార్టీల ప్రతినిధు లు నియోజక వర్గాలలోని బూత్ ల వారీగా బి ఎల్ వో లను నియమించుకుని ఎస్. ఐ ఆర్. ప్రక్రియకు సహకరిం చాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక సూచించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో ఎస్ ఐ ఆర్ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బూత్ స్థాయి ఏజెంట్లు రాజకీయ పార్టీలకు అధికారిక ప్రతినిధులుగా వ్యవహరిస్తారని,అలాగే ఎస్. ఐ ఆర్ కార్యక్రమాల పారద ర్శకత ను పర్యవేక్షిస్తార న్నారు. బూత్ స్థాయి ఏజెంట్లు ఇంటింటికి వెళ్లి ఓటర్లను లెక్కించే సమయం లో ఓటర్లతో సమన్వయం చేసుకుంటూ బూత్ స్థాయి అధికారులకు సహాయం చేస్తారని చెప్పారు. మరణిం చిన ఓటర్లను, వేరే చోటికి మారిన ఓటర్లను, నకిలీ నమోదులను, హాజరు కానీ అర్హులైన గుర్తించడంలో సహా య పడతారని తెలిపారు. ఎస్. ఐ ఆర్ విధానాలను అర్థం చేసుకోవడంలో సహా య పడతారని, వారు నమో దు, తొలగింపు లేదా మార్పు ల కోసం ఫారాలను సరిగ్గా ఎలా పూరించాలో పౌరులకు మార్గ నిర్దేశం చేస్తారన్నారు. అర్హత ఉన్న ఏ ఒక్క ఓటరు ను కూడా విస్మరించకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకుంటారని కలెక్టర్ స్పష్టం చేశారు. బూత్ స్థాయి ఏజెంట్లు బూత్ స్థాయి అధికారి, ఎన్నికల నమోదు అధికారులు, సహాయ ఎన్నికల నమోదు అధికారులతో సమన్వ యంతో పని చేయాల్సి ఉంటుందని, అలాగే సవరణ సమావేశాలు, శిక్షణా కార్యక్ర మాలకు తప్పక హాజరు కావాల్సి ఉంటుందని, ఓటర్ల జాబితాలలో పారదర్శకత, ఖచ్చితత్వాన్ని మెరుగు పరచడానికి ప్రత్యేక విస్తృత సవరణ కార్యక్రమాలలో బూత్ స్థాయి ఏజెంట్లు చురుగ్గా పాల్గొనాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు, ఇంకా బూత్ స్థాయి ఏజెంట్ల ను నియమించనీ రాజకీయ పార్టీలు ప్రతినిధులు వెంటనే నియమించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఆర్డీవో రమేష్, సీ సెక్షన్ అధికారిని జయ సుధ, రాజకీయ పార్టీల నాయకులు సలీం, సాగర్, అబ్దుల్ ఖదీర్, వెంకట్రామ్ రెడ్డి, రఘువీర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు

## పూర్తి కూలీ చెల్లించాలి -- పిడిశెట్టి రాజు



హుస్నాబాద్ (లోకల్ గైడ్) మే 27:సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలం సముద్రాల గ్రామంలో ఉపాధి హామీ కూలీలను సామాజిక కార్యకర్త, కంటెస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు బుధవారం కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన ఉపాధి హామీ కూలీ మొత్తం కూలీల బ్యాంక్ ఖాతాల్లో జమ కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఫొటో విధానం కారణంగా సమయం వృథా అవుతోందని, కూలీలు అనవసర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.అందువల్ల ఫొటో విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత విధానాన్ని కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చకుండా యథాతథంగా కొనసాగించాలని కోరారు.ఉపాధి హామీ కూలీలు చేసిన పనికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన పూర్తి కూలీని చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి కూలీల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ అయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కూలీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పిడిశెట్టి రాజు డిమాండ్ చేశారు.

# మాత రామాబాయి

## అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



హుస్నాబాద్ (లోకల్ గైడ్) మే 27:సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సతీమణి మాత రామాబాయి అంబేద్కర్ 91వ వర్ధంతి వేడుకలను సామాజిక కార్యకర్త, కంటెస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రామాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పిడిశెట్టి రాజు మాట్లాడుతూ, మాత రామాబాయి 1898 ఫిబ్రవరి 7న మహారాష్ట్రలోని దభోల్ గ్రామంలో పేద దళిత కుటుంబంలో జన్మించారని తెలిపారు. చిన్ననాటి నుంచే ఎన్నో కష్టాలను ఎదుర్కొన్న రామాబాయి, అంబేద్కర్ ఉన్నత విద్యాభ్యాసానికి అండగా నిలిచి కుటుంబ బాధ్యతలను భుజాన వేసుకున్న మహనీయురాలని కొనియాడారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న సమయంలో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నప్పటికీ, ఆయన చదువుకు ఆటంకం కలగకుండా కుటుంబాన్ని సమర్థంగా నడిపించారని పేర్కొన్నారు. అంబేద్కర్ ఉద్యమాలకు నిరంతరం తోడ్పాటునందించిన రామాబాయి 1935 మే 27న ముంబైలోని రాజగృహంలో పరమపదించారని గుర్తు చేశారు.మాత రామాబాయి స్ఫూర్తితో ప్రతి మహిళ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త డాక్టర్ వేల్పుల జయశంకర్, ప్రజా రాజ్యాధికార పార్టీ నాయకులు మంతిని శ్రీకాంత్ చంద్రయ్య, పి. లక్ష్మి, మాధవి, రజిత, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తరలింపు వేగవంతం

– అదనపు లారీలు, ట్రాక్టర్లతో తడిసిన ధాన్యాన్ని పారా బాయిల్డ్ మిల్లులకు తరలింపు

– మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా



మహబూబ్ నగర్ మే 27 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)యాసంగి 2025-26 సీజన్‌లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు, రవాణా మరియు మిల్లులకు తరలింపు ప్రక్రియను జిల్లా యంత్రాంగం వేగవంతంగా చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. మంగళవారం రాత్రి, బుధవారం ఉదయం కురిసిన అకాల వర్షాల కారణంగా కొనుగోలు కేంద్రాల పరిధిలో సుమారు 564 మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసినట్లు సమాచారం అందడంతో జిల్లా యంత్రాంగం వెంటనే అప్రమత్తమైంది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయ, పౌర సరఫరాలు, గ్రామీణాభివృద్ధి, సహకార, రెవెన్యూ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.ధాన్యం తరలింపుపై ప్రత్యేక చర్యలుతడిసిన ధాన్యం రైతులకు నష్టం కలగకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అదనపు లారీలు, ట్రాక్టర్లు ఏర్పాటు చేసి అత్యవసరంగా మిల్లులకు తరలింపు చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు సుమారు 556 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సమీపంలోని పారా బాయిల్డ్ రైస్ మిల్లులకు విజయవంతంగా తరలించారు. మిగిలిన 8 మెట్రిక్ టన్నుల ధాన్యం వద్ద భారీగా వర్షపు నీరు నిల్వ ఉండటంతో వెంటనే తరలించడం సాధ్యంకాలేదని, నీటిని తొలగించిన అనంతరం ధాన్యాన్ని సంచుల్లో నింపి మిల్లులకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.భూత్పూర్ మండలంలో ప్రత్యేక పర్యవేక్షణభూత్పూర్ మండలం షేరిపల్లి గ్రామానికి చెందిన రైతు కె. శ్రీనివాసులు నిల్వ చేసిన వరి వర్షాల కారణంగా పూర్తిగా తడిసిపోవడంతో అధికారులు వెంటనే స్పందించి పరిశీలనలు చేపట్టారు. హస్నాపూర్ పీపీసీని పరిశీలించిన జిల్లా పౌర సరఫరాల సంస్థ డీఎం రవి నాయక్, రైతు వరిని పీపీసీ వద్ద కాకుండా సమీపంలోని లోతట్టు ప్రాంతంలో ఆరబెట్టినట్లు గుర్తించారు. భారీ వర్షాలతో అక్కడ సుమారు 150-200 వరి సంచులు నీటిలో తడిసిపోయినట్లు వెల్లడైంది. ఈ నేపథ్యంలో తాటికొండలోని నరహరి పారా బాయిల్డ్ రైస్ మిల్ యాజమాన్యంతో అధికారులు చర్చించి, ముందుగా వరిని అక్కడి నుంచి తరలించి, సక్రమంగా సంచుల్లో నింపి మిల్లుకు తీసుకురావాలని నిర్ణయించారు.రైతుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ధాన్యాన్ని సురక్షితంగా తరలించి ఎంఎస్పీ చెల్లింపులు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.జిల్లాలో ధాన్యం కొనుగోలు -- చెల్లింపులుజిల్లాలో ఇప్పటివరకు 15,046 మంది రైతుల నుంచి 83,591 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయగా, అందులో 81,681 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇప్పటికే వివిధ రైస్ మిల్లులకు తరలించినట్లు కలెక్టర్ వెల్లడించారు. అలాగే 11,267 మంది రైతులకు కనీస మద్దతు ధర (మీస్రా) కింద సుమారు రూ.145 కోట్ల చెల్లింపులు విడుదల చేసినట్లు తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు, రవాణా, మిల్లులకు తరలింపు మరియు ఎంఎస్పీ చెల్లింపుల ప్రక్రియలను జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తూ వేగవంతంగా అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ

## ఎస్సీ సెల్ పీఠంపై తెలంగాణ ఉద్యమకారుడు

– తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి మహబూబ్ నగర్ (

జిల్లా అధ్యక్షులు పసుల రాజుకు సముచిత గౌరవం

– సంపూర్ణ నాయకత్వ లక్షణాలు కలిగిన పసుల రాజు కు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్ష పదవి

– హర్షం వ్యక్తం చేసిన జిల్లా ఎస్సీ సెల్ కాంగ్రెస్ నాయకులు





మహబూబ్ నగర్ మే 27 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)మలిదశ తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలో వేలు మీద లెక్కపెట్టే ఉద్యమకారులలో మాచన్ పల్లి రాజు అలియాస్ పసుల రాజు ఒకరు. దాదాపు రెండు దశాబ్దాల పాటు తెలంగాణ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన పోరాటయోధుడు పసుల రాజు. గత కొంతకాలంగా ఉద్యమకారులకు సముచిత స్థానం కావాలంటూ పెద్ద ఎత్తున డిమాండ్ ను లేవనెత్తుతూ వస్తున్నారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఉద్యమకారులకు ఎటువంటి గౌరవం లభించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనైనా ఉద్యమకారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు న్యాయం చేస్తారు అన్న నమ్మకం నాకుంది అంటూ ప్రతి సమావేశంలో ప్రతి నిరసనలో చెప్పుకుంటూ వచ్చారు. కానీ పార్టీ లైన్ ఏనాడు దాటలేదు. నాయకులను ఎవరిని విమర్శించలేదు. ఉద్యమకారుల తరఫున మాట్లాడుతూ వచ్చాడు. ఉద్యమ సందర్భంలో ఆస్తులు పోగొట్టుకొని జైలు జీవితాన్ని అనుభవించి ఒకానొక సందర్భంలో నిస్సహాయ స్థితిలోకి వెళ్లిన వ్యక్తి పసుల రాజు. అటువంటి వ్యక్తిని కాంగ్రెస్ అధిష్టానం గుర్తించింది. పసుల రాజును మహబూబ్నగర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా కాంగ్రెస్ అధిష్టానం గుర్తించి నియమించింది. ఢిల్లీలో ఆల్ ఇండియా ఎస్సీ సెల్ చైర్మన్ రాజేంద్ర పాల్ గుప్తా, తెలంగాణ రాష్ట్ర ఎస్సీఎల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి గారి ప్రీతం చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తనను గుర్తించి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్ష పదవిని కట్టబెట్టిన అధిష్టానానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జిల్లా నాయకత్వానికి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని వెల్లడించారు. ఎస్సీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు నూటికి నోరు శాతం కృషి చేస్తానని అన్నారు. ఎస్సీల ఆర్థిక అభివృద్ధికి, ఎదుగుదలకు తన వంతుగా పోరాడతానని వెల్లడించారు.

# ఎన్నో మంచి సేవల్లో ముందున్న శ్రీ అను సేవా ట్రస్ట్.




లోకల్ గైడ్ శేరిలింగంపల్లి, మే 27 శేరిలింగంపల్లి నియోజకవర్గం లో శ్రీ అను సేవ ట్రస్ట్ హఫీజ్పేట్ వారి సౌజన్యంతో ఎండాకాలన్ని దృష్టిలో ఉంచుకొని పలు కాలనీలలో చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. మియాపూర్ చెరువు దగ్గర ప్రతి మంగళవారం, శుక్రవారం రాగిజావ ఇవ్వడం జరుగుతుందని, ప్రతి రోజు ఒక కాలనీలో దోమల తీవ్రతను గుర్తించి దోమల నివారణకు మస్కిటో స్ప్రే చేయడం జరుగుతుంది అని ట్రస్ట్ ఫౌండర్స్ నవీన్ కుమార్, అనుపమ తెలిపారు. ఎండలు 40 డిగ్రీలు దాటడంతో వాహనదారులు ఎంత ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో శ్రీ అను ట్రస్టు ద్వారా ఆల్విన్ చౌరస్తాలో 2000 వాటర్ బాటిల్స్ వాహనదారులకు, ట్రాఫిక్ పోలీసులకు దాహం తీర్చడం జరిగిందని, ట్రస్టు ద్వారా విద్య, వైద్యం విషయంలో ప్రాముఖ్యత చూపుతున్నందున శ్రీ అను సేవా ట్రస్టుకు అశేష స్పందన వస్తుందని తెలిపారు. ప్రజల అవసరాలకి గవర్నమెంట్ వచ్చి ఏదో చేస్తుంది అని చూడకుండా ఇంకా పలు కార్యక్రమాలు చేపడతామని ప్రజలకు మంచి చేయడంలో శ్రీ అను సేవా ట్రస్ట్ ముందు ఉంటుందని ట్రస్టు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రామయ్య, జనప్రియ శివ, కృష్ణ, రామకృష్ణ, హరికృష్ణ, కరుణాకర్, శివ, పద్మజ, గీతా, రిజ్వాన తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు

## కలుగకుండా ధాన్యం కొనుగోలు...

రాష్ట్ర కార్మిక మంత్రి గడ్డం వివేకానంద...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ,కర్మాగార,గనులు,భూగర్భ శాఖల మంత్రి గడ్డం వివేకానంద అన్నారు.బుధవారం జైపూర్ మండలం టేకుమట్ల గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు,మండల తహసీల్దార్ వనజా రెడ్డి,పలువురు అధికారులతో కలిసి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతు ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా అనేక కార్యక్రమాలు చేపడుతుందని,ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాలలో నగదు జమ చేయనున్నట్లు తెలిపారు.ప్రతి సంవత్సరం ఎకరానికి 25క్వింటాళ్ల ధాన్యం వచ్చేదని,కాని ఈసారి 28నుండి 32క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వస్తుందని తెలిపారు.జూన్ 6వరకు ప్రతి సంవత్సరం కొనుగోలు లక్ష్యం పూర్తి అయ్యేదని,ఈ సంవత్సరం 4వరకు1లక్ష 70వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యాన్ని పూర్తి చేయనున్నట్లు తెలిపారు.రైతుల సంక్షేమంలో భాగంగా పెద్దపల్లిలో 2గోదాములు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని,పశ్చిమ బెంగాల్ లో జరిగిన ఎన్నికల నేపథ్యంలో హమాలీల కొరత ఏర్పడినందున స్థానికంగా హమాలీలను తీసుకొని ధాన్యం ఎగుమతి,దిగుమతులను వేగవంతం చేయనున్నట్లు తెలిపారు.లారీలు సమకూర్చడం కొరకు సింగరేణి సంస్థతో మాట్లాడగా లారీలను అందించేందుకు సంస్థ సిద్ధంగా ఉందని,10ఇసుక లారీలను సైతం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.కొందరు ఉద్దేశపూర్వకంగా రైతులను ఆందోళన చేపట్టే దిశగా రెచ్చగొడుతున్నారని,పార్టీలకు అతీతంగా రైతుల సంక్షేమం కోసం కలిసి రావాలని హితవు పలికారు.చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని,రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో పంట ఆలస్యంగా వస్తుందని,ఆయా ప్రాంతాల రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు.ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని,ఇందిరమ్మ ఇండ్లు,500 రూపాయల సన్న రకం వడ్ల బోనస్,గృహ జ్యోతి,ఇతర పథకాల ఫలాలను అర్హులైన లబ్ధిదారులకు అందించే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతు 51వేల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 36వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు.పెద్దపల్లి,కరీంనగర్ లలో హమాలీలతో కలిపి 2గోదాములను ఇచ్చారని,అకాల వర్షాల నేపథ్యంలో రైతులకు నష్టం కలగకుండా ధాన్యం నిల్వ చేయనున్నట్లు తెలిపారు.జిల్లాలోని జైపూర్ మండలంలో గల సుముఖ గోదాములో 35వేల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ చేసే అవకాశం ఉందని,50మంది హమాలీలు పనిచేస్తున్నారని,రైస్ మిల్లులు గోదాముల వద్ద ధాన్యం ప్రక్రియ వేగంగా జరిగేలా కృషి చేస్తున్నామని తెలిపారు.ఇప్పటి వరకు 62శాతం ట్యాబ్ ఎంట్రీ జరిగిందని,సంబంధిత రైతుల ఖాతాలలో 48గంటలలో నగదు జమ చేయనున్నట్లు తెలిపారు.3రోజులలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.మొక్కజొన్న పంట కొనుగోలు లక్ష్యం 8వేల 700మెట్రిక్ టన్నులు కాగా ఇంకా 3వేల మెట్రిక్ టన్నుల పంట కొనుగోలు చేయవలసి ఉందని,60వేల మెట్రిక్ టన్నుల ధాన్యం రావలసి ఉందని తెలిపారు.గత సంవత్సరం జూన్ 6న ధాన్యం ప్రక్రియ పూర్తి కాగా ఈసారి మరింత ముందుగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ముందుగా జిల్లా కలెక్టర్,మండల తహసిల్దార్ తో కలిసి జైపూర్ మండలం టేకుమట్ల లోని కొనుగోలు కేంద్రం,బాలాజీ గోదాము,షెట్ పల్లి లోని ధాన్యం కొనుగోలు కేంద్రం,ఇందారంలోని వరలక్ష్మి రైస్ మిల్,సుముఖ గోదాములను సందర్శించి ధాన్యం కొనుగోలు,నిల్వ,రవాణా ప్రక్రియలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

# గిరిజన శాఖలో.. ఏందయ్యా ఈ గోలా...?

డిప్యూటేషన్లు రద్దయినా ఉపాధ్యాయులు ఎందుకు అక్కడే తిష్ట...?

ఒకరు పాఠశాలలో.. మరోకరు కార్యాలయంలో

కొన్ని ఏళ్లుగా జిల్లాలో స్పోర్ట్స్ అధికారి డిప్యూటేషన్ రద్దు చేసే అధికారి లేరు.

పైరవీలతో కాపాడుకునే ప్రయత్నం

పైరవీలతో స్టేషన్ ఘనపూర్ ఆశ్రమ బాలికల పాఠశాల సిఆర్టీ డిప్యూటేషన్ నిలుపుదల..

గిరిజన శాఖలో ఒక్కొక్కరికి ఒక్కోక్క న్యాయం.

జనగాం జిల్లా గిరిజన సంక్షేమ శాఖలో డిప్యూటేషన్ వివాదం ఆలస్యంగా వెలుగులోకి...

పిర్యాదు చేసినా పట్టించుకోని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి డిటిడిఓ, హెచ్ఎం...

జనగాం జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓ స్పందించి డిప్యూటేషన్ రద్దు చేయాలని- పలు సంఘాల నాయకుల విజ్ఞప్తి..




ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,మే(లోకల్ గైడ్ న్యూస్):నర్మెట్ట గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో పని చేయాల్సిన ఫీజికల్ డైరెక్టర్ పీడీ గత కొన్ని ఏళ్లుగా జిల్లా గిరిజన శాఖ కార్యాలయం అధికారుల అండతో స్పోర్ట్స్ అధికారిగా వ్యవహరిస్తున్న ఉపాధ్యాయుడు, అదే విధంగా మహబూబాబాద్ జిల్లా నుండి డిప్యూటేషన్ పై జనగాం జిల్లా స్టేషన్ ఘనపూర్ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్ (సిఆర్టీ) గా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు డిప్యూటేషన్లు రద్దు చేయలేదని గిరిజన ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాలు, గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భద్రాచలం, ఉట్నూర్, ఐటిడిఏ లో పరిస్థితి ఒకలా ఉంటే ఉమ్మడి వరంగల్ జిల్లా ఏటూరునాగారం ఐటిడిఏ లో మాత్రం మరోలా ఉందని ప్రభుత్వ ఉన్నతాధికారుల నుండి వచ్చే సర్క్యులర్ లను ఇక్కడి ఐటిడిఏ అధికారులు, డిటిడిఓ, ఏటిడిఓ, ప్రధానోపాధ్యాయులు అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తూ వాటిని బేఖాతరు చేస్తున్నారు. విద్యా సంవత్సరం ముగింపు సమయంలో గిరిజన శాఖ సిఆర్టీ, రెగ్యులర్ ఉపాధ్యాయుల డిప్యూటేషన్లు రద్దు చేసి వారి స్వంత పాఠశాలలకు వెళ్లాల్సిందిగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం ఏప్రిల్ 20 తేదీన ఉత్తర్వులు జారీ చేస్తే ఉట్నూర్ ఐటిడిఏ, భద్రాచలం ఐటీడీఏ అధికారులు తక్షణమే ఉత్తర్వులను అమలు చేసినప్పటికీ ఏటూరునాగారం ఐటిడిఏ అధికారులు మాత్రం ఆ ఉత్తర్వులను పట్టించుకోకుండా డిప్యూటేషన్ పై ఉన్నా ఉపాధ్యాయులను అక్కడే ఉండే విధంగా ప్రోత్సహించి కాపాడుకుంటూ వస్తున్నారు. ఉపాధ్యాయుల అందరి డిప్యూటేషన్ రద్దు అయినప్పటికీ సిఆర్టీ ఉపాధ్యాయురాలు, స్పోర్ట్స్ అధికారి డిప్యూటేషన్ రద్దు చేయకపోవడం పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జనగాం జిల్లా నర్మెట్ట గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో విధులు నిర్వహించాల్సిన ఫీజికల్ డైరెక్టర్ అనే ఉపాధ్యాయుడు అధికారుల బలంతో గిరిజన సంక్షేమ శాఖ సెక్రటరీ కార్యాలయంలోని పైరవీలు చేసుకోని గత కొన్ని ఏళ్లుగా డిటిడిఓ కార్యాలయంలో జనగాం మరియు హన్మకొండ జిల్లాల స్పోర్ట్స్ అధికారి గా పని చేస్తున్నారని, ప్రతి సంవత్సరం ఉపాధ్యాయుల డిప్యూటేషన్ రద్దు చేయాల్సిన అధికారులు స్పోర్ట్స్ అధికారి డిప్యూటేషన్ రద్దు చేయకపోవడం పలువురు చర్చించుకుంటున్నారు. అదే విధంగా స్పోర్ట్స్ అధికారి కొన్ని ఏళ్ల నుండి డిప్యూటేషన్ రద్దు చేసే నాథుడే లేరని, ఎవరైనా అడిగితే నాకు గిరిజన శాఖ సెక్రటరీ ఆర్డర్ కాపీ ఉందని, నా ఆర్డర్ రద్దు చేసే అధికారం ఎవరికీ లేదని పలువురిని నమ్మిస్తున్నారని వారిని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి డిటిడిఓ వెనకసుకొస్తున్నారని అన్నారు. నర్మెట్ట బాలికల పాఠశాలలో రెగ్యులర్ పీడీ లేకపోవడం వలన విద్యార్థినీలు ఆటలలో వెనుకబడుతున్నారని, తక్షణమే ఫీజికల్ డైరెక్టర్ పీడీ నుండి జిల్లా స్పోర్ట్స్ అధికారి ఆర్డర్ రద్దు చేసి వారి స్వంత పాఠశాలకు పంపించాలని, కొత్తగా వచ్చిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి పిఓ దృష్టి పెట్టాలని , ఇప్పటికైనా జనగాం జిల్లా కలెక్టర్ స్పందించి వారి డిప్యూటేషన్ రద్దు చేసి, వారి స్వంత పాఠశాలలకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని పలు సంఘాలు కోరుతున్నాయి.

## ముస్లిం సోదరి-సోదరులకు బక్రీద్ ( 'ఈద్-అల్ -అదా' ) పండుగ శుభాకాంక్షలు. తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మే 27. (లోకల్ గైడ్)బక్రీద్( 'ఈద్-అల్ -అదా ') పండుగ సందర్భంగా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలోని ముస్లిం సోదర- సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ పవిత్ర పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, శాంతి, సౌభాగ్యాలను నింపాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థిస్తున్నట్లు గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. బక్రీద్ పండుగ సమాజానికి ఐక్యత, సహనం, పరస్పర ప్రేమాభిమానాల సందేశాన్ని అందిస్తుందని శాసన మండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు.

## కేరళం మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌పై ఇడి దాడులకు ఖండన

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మే 27. (లోకల్ గైడ్) కేరళ మాజీ ముఖ్యమంత్రి, సిపిఐ(యం) పొలిట్‌బ్యూరో సభ్యులు పినరయి విజయన్ నివాసాలపై కేంద్రం కుట్రపూరితంగా ఒక పథకం ప్రకారం ఇడి (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) ద్వారా దాడి చేయడాన్ని సిపిఐ(యం) తీవ్రంగా ఖండిస్తున్నదని జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. బిజెపి చేతిలో రాజకీయ సాధనంగా ఉన్న ఇడి మా పార్టీని, నాయకులను అప్రతిష్టపాలు చేయాలన్న దుర్బుద్ధితో దాడులకు పూనుకొన్నదని విమర్శించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతల నుండి తొలగిన వెంటనే కన్నూరు మరియు తిరువనంతపురంలోని విజయన్ ఇళ్లపై ఇడి దాడి చేయడం కక్షపూరితం, అప్రజాస్వామికం. కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇడి, సిబిఐ, ఎన్ఐఏ వంటి సంస్థలను ఉపయోగించి ప్రతిపక్ష నాయకులపై దాడి చేయడమంటే రాజ్యాంగ వ్యవస్థలను దుర్వినియోగం చేయడమేనని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ కక్షపూరిత చర్యలకు వ్యతిరేకంగా నిరసనలు తెలియజేయాలని పార్టీ శాఖలకు పిలుపునిచ్చారు. ఈ దాడులను ప్రజలు, ప్రజాతంత్రవాదులు, మేధావులు తీవ్రంగా ఖండించాలని అన్నారు.

## సహారా బాధితులను ఆదుకోవాలి...




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)సహారా ఇండియాలో తాము కట్టిన డిపాజిట్లను వెంటనే చెల్లించాలని లేనియెడల తమకు ఆత్మహత్యలే శరణ్యం అని సహారా ఇండియా బాధితులు బుధవారం ఆందోళన వ్యక్తం చేశారు.సహారా ఇండియాలో తాము చేసిన ఫిక్స్ డిపాజిట్లకు కాల పరిమితి దాటి పోయి 4,5 సంవత్సరాలు కావస్తున్నా సహారా ఇండియా యాజమాన్యం తమ డబ్బులు చెల్లించకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తు మంచిర్యాల జిల్లా కేంద్రంలో బాధితులు సమావేశమయ్యారు.తమ ఆత్మ హత్యలకు పూర్తి భాద్యత సహారా ఇండియా యాజమాన్యానిదే అని సహారా బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు.దేశ వ్యాప్తంగా13కోట్ల మంది సహారా బాధితులు ఉన్నారని,వీరికి1లక్ష 40వేల కోట్ల రూపాయల సహారా యాజమాన్యం చెల్లించాలని కానీ ఇప్పటివరకు సహారా బాధితులకు 5వేల కోట్ల రూపాయలు మాత్రమే వారి డిపాజిట్లు చెల్లించారని,మిగతా బాధితులందరికీ వారు కట్టిన పాలసీలు మెచ్యూరిటీ పూర్తయిన వారికి కేంద్రంలోని బిజెపి,ఎన్ డి ఏ ప్రభుత్వం వెంటనే స్పందించి ఢిల్లీలో ఉన్న సెబీ సంస్థతో సంప్రదించి సహారా డిపాజిట్ దారులకు డబ్బులు చెల్లించె విధంగా కృషి చేయాలని బిజెపి ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీ కృష్ణ స్పందించి సహారా ఇండియా బాధితుల సమస్య పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం,తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య,బాధితులు పులి కృష్ణ,మురహరి,రమేష్,గంగయ్య, రాజన్న,చారి తదితరులు పాల్గొన్నారు.

## బోయిన్‌పల్లి గ్రామంలో పోష్ చట్టంపై అవగాహన కార్యక్రమం మహిళల రక్షణకు చట్టాలపై వివరించిన అధికారులు



మిడ్జిల్ మే 27(లోకల్ గైడ్ ):మండలంలోని బోయిన్‌పల్లి గ్రామంలో మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గురువారం పోష్ యాక్ట్-2013 (పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం) పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళలకు చట్టపరమైన రక్షణ, హక్కులు,



భద్రతపై గ్రామస్థులకు అధికారులు వివరించారు.ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ అరుణ జ్యోతి మాట్లాడుతూ మహిళలు ఎలాంటి వేధింపులకు గురైనా భయపడకుండా ఫిర్యాదు చేయాలని సూచించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది గీతా మాట్లాడుతూ పోష్ చట్టం ద్వారా మహిళలకు కల్పిస్తున్న రక్షణ, ఫిర్యాదు కమిటీల విధానం, చట్టపరమైన సహాయం గురించి వివరించారు. గ్రామీణ మహిళల్లో చట్టాలపై అవగాహన పెంపొందించడం ఎంతో అవసరమని తెలిపారు.అంగన్వాడి కార్యకర్తలు జి.శిరీష, మాధవి, జయంతి, ఉమా మహిళలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మహిళా రక్షణ చర్యలపై వివరించారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, ఉప సర్పంచ్ రామస్వామి మాట్లాడుతూ మహిళల గౌరవం కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, గ్రామ మహిళలు, యువతులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం మహిళలకు అవగాహన కరపత్రాలను పంపిణీ చేశారు.

## విబిజీ రాంజీ పథకాన్ని రద్దు చేయాలి పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ అమలు చేయాలి

పట్టణ మహాసభలో నారీ ఐలయ్య డిమాండ్

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన విబిజీ రాంజీ చట్టాన్ని చేసి గ్రామీణ పేదలకు ఎంతో ఉపయోగపడే ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య డిమాండ్ చేశారు




బుధవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్గొండ పట్టణ మహాసభ సుందరయ్య భవన్ లో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఐలయ్య మాట్లాడుతూ వామపక్ష పార్టీల పోరాటాల ఫలితంగా ఏర్పడిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి తెచ్చిన విబిజీ రాంజీ పథకాన్ని రద్దుచేసి యధావిధిగా ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకాన్ని వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా భూమిలేని పేదలకు ఇస్తున్న 12 వేల రూపాయలను పట్టణ పేదలకు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు జీవనోపాధి కోసం గ్రామీణ ప్రాంతాల నుండి వలసలు వచ్చి పట్టణాల్లో ఉంటున్న నిరుపేదలకు ప్రభుత్వం 120 గజాల ఇంటి స్థలం ఇచ్చి పది లక్షలు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించాలని కోరారు అర్హులైన పేదలందరికీ అన్ని రకాల పెన్షన్లు ఇవ్వాలని ఒంటరి మహిళలకు అంత్యోదయ కార్డులు ఇవ్వాలని కోరారు. వ్యవసాయ కార్మికులకు ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబాలకి 25 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు అనంతరం నూతన పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ మహాసభకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ ,ఐద్వా పట్టణ ఉపాధ్యక్షురాలు ఆకిటి లింగమ్మ లు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలపై ,పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలపై ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నూతన పట్టణ కమిటీఅధ్యక్షులు- రుద్రాక్ష యాదయ్య ఉపాధ్యక్షులు గౌరీదేవి మధుసూదన్, తెలకలపల్లి శ్రీను, కార్యదర్శి- దండెంపల్లి సరోజ సహాయ కార్యదర్శి- రుద్రాక్షి రామచంద్రు, గోగుల నర్సమ్మ, మరో 9 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో గౌరీదేవి మధుసూదన్ తెలకపల్లి శ్రీను గోవుల నరసమ్మ పనస చంద్రయ్య మొగిలిపాలెం ఇందిరా, కడారి నరసింహ, రుద్రాక్ష శేఖర్, సిరిశాల గిరి కుమార్, ప్రసాద్, యాదయ్య,పద్మ, పెద్ద యేసయ్య, పార్వతమ్మ, లింగమ్మ, తదితరులు పాల్గొన్నారురుద్రాక్షి యాదయ్య పట్టణ అధ్యక్షుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్గొండ

## సైబరాబాద్ పోలీస్ ఆధ్వర్యంలో మీడియా క్రికెట్ టోర్నమెంట్

-మీడియా ప్రతినిధులు జట్ల వివరాలు మే 29లోగా సమర్పించాలి




సైబరాబాద్, మే 27 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాద్ మహానగరంలోని వివిధ కమిషనరేట్లలో విధులు నిర్వహిస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల కోసం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు క్రీడా విభాగం ప్రకటించింది. మీడియా మిత్రులలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం, పరస్పర స్నేహభావం, ఐక్యతను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మీడియా ప్రతినిధుల కోరిక మేరకు ఈ క్రీడా వేడుకను చేపడుతున్నామని పేర్కొన్నారు. పోటీలలో పాల్గొనదలచిన మీడియా ప్రతినిధులు తమ తమ జట్లను ఏర్పాటు చేసి, జట్టు పేరు, ఆటగాళ్ల జాబితా, ఇతర సంబంధిత వివరాలను సిద్ధం చేసి మే 29లోగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో డీసీపీ సంజీవ్ ని సంప్రదించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 8712663033 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. మీడియా మిత్రుల సహకారంతో ఈ క్రీడా వేడుకను విజయవంతం చేయగలమని సైబరాబాద్ కమిషనరేట్ క్రీడా విభాగం ఆశాభావం వ్యక్తం చేసింది.

## రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ధాన్యం అన్ లోడింగ్ ను వేగవంతం చేయాలని ఆదేశం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), మే 27 : నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలోని సాయి రాజలక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్ బాయిల్డ్ రైస్ మిల్లును కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల నుండి ఎన్ని లారీల లోడ్ల ధాన్యం వచ్చింది, వాటిని దిగుమతి చేసుకున్నారా, ఎంత పరిమాణంలో మిల్లింగ్ జరిపారు, మిల్లింగ్ చేసిన బియ్యాన్ని ఎలా భద్రపరుస్తున్నారు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. మిల్లు ఆవరణలో ధాన్యం లోడ్లతో కూడిన లారీలు నిలిచి ఉండడాన్ని గమనించిన కలెక్టర్, ఎక్కువ సంఖ్యలో హమాలీలను సమకూర్చుకుని, అన్ లోడింగ్ ను వేగవంతం చేయాలని ఆదేశించారు. అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ధాన్యాన్ని వెంటదివెంట దిగుమతి చేసుకోవాలని మిల్లు నిర్వాహకులకు సూచించారు. లేనిపక్షంలో ఆరు బయట, కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోయే ప్రమాదం ఉంటుందన్నారు. సామర్థ్యం మేరకు పూర్తి స్థాయిలో మిల్లింగ్ చేయాలని హితవు పలికారు. ధాన్యం నిల్వలు, మిల్లింగ్ చేసిన బియ్యాన్ని జాగ్రత్తగా భద్రపర్చాలని సూచించారు. అన్ లోడింగ్ లో జాప్యానికి తావులేకుండా పర్యవేక్షణ జరపాలని, రోజువారీగా తనకు నివేదికలు సమర్పించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం ప్రవీణ్, ఏఎస్ఓ అరవింద్ రెడ్డి, రైస్ మిల్లుల నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

## 101 సర్వే నంబర్‌లో ప్రభుత్వ భూమిపై అక్రమ నిర్మాణం..చర్యలు తీసుకోవాలని ఏమ్ సిపిఐ (యు) డిమాండ్

-నకిలీ పత్రాలతో ఆరు అంతస్తుల భవనం నిర్మాణం చేస్తున్నారని ఆరోపణ



సైబరాబాద్, మే 27 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మియాపూర్ పరిధిలోని దీప్తిశ్రీ నగర్‌కు ఆనుకుని, రాగులకుంట చెరువు పైభాగంలో ఉన్న 101 సర్వే నంబర్ ప్రభుత్వ భూమిలో కొందరు వ్యక్తులు అక్రమంగా ఆరు అంతస్తుల భవన నిర్మాణం చేపడుతున్నారని ఎంసిపిఐ యు సహాయ కార్యదర్శి పల్లె మురళి ఆరోపించారు. సంబంధిత స్థలానికి చట్టబద్ధమైన యాజమాన్య పత్రాలు లేవని, నకిలీ డాక్యుమెంట్ల ఆధారంగా అనుమతులు పొందినట్లు ఆయన పేర్కొన్నారు. దీప్తిశ్రీ నగర్ ఆమోదిత లేఔట్‌లో ఆ స్థలం ప్రభుత్వ భూమిగా స్పష్టంగా నమోదై ఉందని, దీనికి సంబంధించిన లేఔట్ కాపీలను సంబంధిత అధికారులకు సమర్పించినట్లు తెలిపారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి అనధికార నిర్మాణాలు చేపట్టడం వల్ల ప్రజా ఆస్తులు, చెరువు పరిసర ప్రాంతాలు, ప్రజా ప్రయోజనాల కు తీవ్ర నష్టం కలిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై జిహెచ్ఎంసి మియాపూర్ సర్కిల్-48 డిప్యూటీ కమిషనర్ శేషిరేఖ, ఏసిపి టౌన్ ప్లానింగ్ రాణి లకు ఫిర్యాదు అందజేసినట్లు తెలిపారు. అలాగే శేరిలింగంపల్లి డిప్యూటీ తహసీల్దార్ మహిపాల్ రెడ్డిని కలిసి సమస్యను వివరించినట్లు చెప్పారు. సంబంధిత భూమిపై జరుగుతున్న అక్రమ నిర్మాణాలు, నకిలీ పత్రాల ఆధారంగా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించే ప్రయత్నాలపై పూర్తి వివరాలు తెలియజేయగా, అధికారులు సానుకూలంగా స్పందించి తక్షణమే స్థల పరిశీలన నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు వెంటనే స్పందించి అక్రమ నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలని, అనధికార భవనాన్ని కూల్చివేసి ప్రభుత్వ భూమిని రక్షించాలని, బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఫిర్యాదు ప్రతులను హైడ్రా కమిషనర్, రాజేంద్రనగర్ ఆర్డిఓ శేరిలింగంపల్లి ఎమ్మార్వో శేరిలింగంపల్లి జోన్ కమిషనర్, సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు కూడా పంపినట్లు తెలిపారు.

## టిప్పర్ లారీ ఢీ కొట్టడం తో కోట నిరంజన్ రెడ్డి మృతి



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మే 27 (లోకల్ గైడ్ తెలంగాణ) ఓదెల మండలం మడక గ్రామంలో ఉపసర్పంచిగా బాధ్యతలు నిర్వహిస్తున్న కోట నిరంజన్ రెడ్డి సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో బుధవారం ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందడంతో సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి



హుటాహుటిన చేరుకొని నిరంజన్ రెడ్డి ప్రార్థివ దేహాన్ని చూసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపి రోడ్డు ప్రమాదానికి సంబంధించిన వివరాలు పోలీసులను అడిగి తెలుసున్న ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు నిరంజన్ రెడ్డి మరణ వార్త తీవ్ర తనను దిగ్భ్రాంతికి గురి చేసిందని నిరంజన్ రెడ్డి రెండు పర్యాయాలు మడక గ్రామంలో ఉప సర్పంచిగా ఎన్నికై ప్రజలకు నిస్వార్థ సేవలు అందించి ప్రజల మన్నలు పొందిన నిరంజన్ కాంగ్రెస్ పార్టీకి అందించిన సేవలు మరువలేనివి. తమ్ముడు నిరంజన్ రెడ్డి మరణం మాకు తీరని లోటు వారి కుటుంబ సభ్యులకు మేము అండగా ఉంటామని తెలుపుతున్నామని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అన్నారు.

## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం:

--- గోపాల్‌పేట ఐకేపీ కేంద్రం, వనపర్తి చిట్యాల అగ్రికల్చర్ మార్కెట్ యార్డుల్లో అదనపు కలెక్టర్ తనిఖీలు --- తడిసిన ధాన్యం తరలింపునకు తక్షణమే వాహనాల ఏర్పాటు --- ట్రక్ షీట్ల నమోదు వేగవంతం చేసి, రైతులకు త్వరగా చెల్లింపులు జరపాలని ఆదేశం.

-- జిల్లా అదనపు కలెక్టర్ వినోద్..



వనపర్తి లోకల్ గైడ్ మే 27:( అంబటి స్వామి ప్రతినిధి). ఇటీవల కురిసిన అకాల వర్షాలకు తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ స్ప ష్టం చేశారు. బుధవారం ఆయన గోపాల్‌పేట మండల కేంద్రంలోని ఐకేపీ (ఐకేపీ) ధాన్యపు కొనుగోలు కేంద్రంతో పాటు వనపర్తిలోని చిట్యాల అగ్రికల్చర్ మార్కెట్



యార్డును అకస్మాత్తుగా సందర్శించి, వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని నిశితంగా పరిశీలించారు.ఈ రెండు చోట్లా ఉన్న పరిస్థితిని గమనించిన అదనపు కలెక్టర్ తక్షణమే స్పందించారు. ధాన్యం మరింత పాడవకుండా ఉండేందుకు, రైస్ మిల్లులకు తరలించేలా వెంటనే అవసరమైన వాహనాలను క్షేత్రస్థాయికి రప్పించి, ధాన్యాన్ని తరలించే ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...రైతులు పండించిన తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి. రవాణా కాంట్రాక్టర్లు ధాన్యం తరలింపునకు సరిపడా వాహనాలను అందుబాటులో ఉంచాలి."ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే నిబంధనల ప్రకారం ట్రక్ షీట్లను త్వరితగతిన ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని, తద్వారా రైతులకు సకాలంలో బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. రైతులు అధైర్యపడొద్దని, కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ తనిఖీల్లో మార్కెట్ కమిటీ అధికారులు, ఐకేపీ సిబ్బంది మరియు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## "ఓ ఉద్యమ కవి సురవరం '

తెలంగాణ లో
కవులే లేరనే నిందా వేసిన వారిని
నోరుమూపించే దీటుగా
సమాధానం చెప్పిన కవి
పిడికిలి బిగించే తత్వం
గుండెలు కదిలించే మనస్తత్వం
మనసు రగిలే విధంగా
సమాధానం చెప్పే నిండైన మనస్తత్వం
ఓ ఉద్యమ నినాదమై నిలిచినవాడు!..

ఓ ఉద్యమ ప్రగతి శీలి చైతన్యమై..
సామాజిక స్ఫూర్తి రాజకీయ కీర్తి
బహుముఖ ప్రతిభా వంతుడు
ఇదిగో నిలువెత్తు ఆకృతుతితో
నిండైన ధ్యేయం తో ముందుకు వచ్చి
తెలంగాణ ఔన్నత్యాన్ని భాషను
ఉన్నత స్థానంలో నిలబెట్టిన
ఓ అభ్యుదయ భావ స్ఫూర్తి కలిగినా రెడ్డి!..

ధీరత్వం గంభీరత్వం మానవత్వం కలిగిన
తెలంగాణ వై తాళికుడు!..
నిరాడంబరానికి నిలువెత్తు సాక్ష్యం!..
ఓ చారిత్రక పురుషుడు సురవరం ప్రతాప రెడ్డి..
తెలంగాణ కాలం తొలి పొద్దు
నైజాం దిక్కారాన్ని
ఉక్కు పాదాల అడుగుల్నిబద్దలు కొట్టి
తెలంగాణ భవితవ్యాన్ని నిలబెట్టిన సూర్యుడు!..

తెలంగాణ చైతన్య వైతాళికుడు
వాంగ్మాయ రంగంలో వామనుడే
సకల సాహిత్య సేవా దురంధరుడు
మహా లోతైన పరిశోధకుడు
ఎన్నెన్నో సాహితీ ప్రక్రియలకు ఊపిరి పోసి
ప్రజల సాంఘిక చరిత్రలో
అసలైన రూపం నిలుపుకున్నాడు!..

పదిమంది మేలుకోరే ప్రవర్తన ఉండాలి
నిజం ఉక్కుపాదాలను ఊడ బెరికిన
తెలంగాణ ఉద్యమ జ్యోతి సురవరం!...
అన్నీ అంశాలలో అనర్గళంగా ప్రసంగించే ప్రావీణ్యుడు..
అక్షర సంపదను తెలంగాణ శ్రేయస్సు కొరకు
ధార వోసిన ధన్యజీవి సురవరం!..
ఈ సురవరం ఆదునిక నవయుగ తరం
అన్నీ సంఘటనలను ,ఖపిండి
ఓ కొత్త చరిత్రను సృష్టించినవాడు!..

తన అంతరంగాన్ని ఆత్మార్పణంగా
తెలంగాణ కొరకు అర్పించిన అభ్యుదయ వాది
కులమతాల పట్టింపులు లేని ఓ సంస్కరణ శీలి
ఆత్మీయత తప్ప ఆహంకారంలేని ఆత్మ బంధువు
అచ్చమైన తెలుగు వాడిగా స్వచ్ఛమైన
స్వభాంక లిగిన సురవరం ప్రతాప రెడ్డి!..

తెలంగాణలో ఉవ్వెత్తున ఎగిసిన అల
తెలంగాణలో ఊహించని ఓ ఉద్యమ కల
తెలంగాణ భాష సౌధనిర్మాణానికి కదలిన దళం
అభ్యుదయ భావాలతో ఆవేశం నింపిన
లోతైన పరిశోధకుడు నిరంతరం నిలిచి ఉండే..
ఆచంచల ఆలోచన మలుపులను...ఖ
అత్యున్నత మైన తెలుగు తనాన్ని
ఆదర్శాల శిఖరాలలో నిలిపిన దీరుడు!..
ప్రగతి శీల ప్రతిభను ప్రజానీకానికి అందించిన వాడు..
నిరంతర తపన ఓ అన్వేషణలో మనసును నిలిపి
ఓ దార్శనిక చైతన్యం కలవాడుగా చరిత్రలో నిలిచాడు!...

అంబటి స్వామి జర్నలిస్ట్
కేతేపల్లి : గ్రామం :
పాన్ గల్ : మండలం :
వనపర్తి : జిల్లా .
సెల్ నెంబర్: 9573435856.



Swamy Ambati

# సర్వేలతో సర్కార్ కాలయాపన అన్ని రంగాల్లో రేవంత్ ప్రభుత్వం విఫలం

అనాలోచిత ప్రకటనలతో విద్యార్థుల అయోమయం

టీఆర్ఎస్ రాష్ట్ర నేతలు సయ్యద్ ఇస్మాయిల్, ఆర్వీఆర్ ప్రసాద్, లోక రవిచంద్ర....వెల్లడి



జిల్లా ప్రతినిధి,మే27(లోకల్ గైడ్ న్యూస్):రేవంత్ సర్కార్ సర్వేల పేరుతో కాలయాపన చేస్తున్నదని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు సయ్యద్ ఇస్మాయిల్ అన్నారు. బంజారాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో బుధవారం టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు లోక రవిచంద్ర, ఆర్ వి ఆర్ ప్రసాద్ లతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు విస్మరించి ఆరు గ్యారంటీలను గాలికొదిలేశారని ఆరోపించారు. ఇది సర్వేల ప్రభుత్వమా.. సంక్షేమం పట్టని ప్రభుత్వమా అనే సందేహం ప్రజల్లో వ్యక్తం అవుతుందన్నారు. పెన్షన్ పథకం అమలులో లబ్ధిదారులను భయానికి గురిచేసే చర్యలు మానుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. వృద్ధులు, వితంతుల వివరాల సేకరణ పేరుతో ఇబ్బందికి గురిచేయడం తగదన్నారు. వ్యవసాయ కమీషన్ చైర్మన్ కోదండరెడ్డి కూడా బాధ్యతల్లో ఉన్న విషయం మరిచి వ్యవహరిస్తున్నారని, సమస్య పరిష్కారం బాధ్యత గాలికి వదిలి కోతుల బెడద తీవ్రంగా ఉందని ఒప్పుకుని తమ బాధ్యతా రాహిత్యాన్ని బయట పెట్టుకున్నారని అన్నారు. ప్రభుత్వం పెన్షనర్లకు సకాలంలో నగదు అందించాలని ఇబ్బందులకు గురిచేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.ప్రభుత్వం గద్దె దిగాలి,ఆర్వీఆర్ ప్రసాద్‌లిటీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్వీఆర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం సీనియర్ సిటిజన్లను ఓట్ల కోసం వాడుకుని తన పబ్బం గుడుపుకుని వృద్ధులను గాలికోదిలేశారని విమర్శించారు. రూ. 4 వేలకు పెన్షన్ పెంచుతామని చెప్పి మోసం చేశారని చెప్పారు. మంత్రివర్గంలోని సభ్యులకేమైనా పెన్షన్ ఇస్తున్నారేమో అని ఎద్దేవా చేశారు. ధాన్యం కోనుగోళ్లు లేక రైతులు చచ్చిపోతుంటే పట్టించుకోని ప్రభుత్వం వెంటనే గద్దె దిగిపోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, రైతులు, మహిళలు ఇలా అన్ని వర్గాల వారిని దగా చేశారన్నారు. నేను ఎన్టీఆర్ శిష్యున్ని అని చెప్పుకునే వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులు చచ్చిపోతుంటే స్పందించకపోవడం దారుణమన్నారు. మీరు మంత్రిగా కోనసాగడం అనైతికమని ప్రసాద్ స్పష్టం చేశారు. రైతుకుటుంబం నుంచి వచ్చిన తుమ్మల నాగేశ్వరరావు సిగ్గు పడాలన్నారు. మీరు పట్టించుకోకపోవడం వల్ల రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మాల్సి వస్తున్నదన్నారు. జవాబుదారీతనం లేని ఈ ప్రభుత్వం పాలనలో పూర్తిగా విఫలమైందన్నారు.

### విద్యావ్యవస్థ అస్తవ్యస్తం, లోక రవిచంద్ర

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనాలోచిత నిర్ణయాల వల్ల విద్యార్థి లోకం గందరగోళానికి గురవుతున్నది. కేంద్రం ప్రవేశ పెట్టనున్న జాతీయ నూతన విద్యా విధానంలో భాగంగా మూడు భాషలు నేర్చుకోవడం తప్పనిసరి చేసింది. ఈ విధానాన్ని బీజేపీకి చెందిన నాయకులే వ్యతిరేకిస్తున్నారు. మూడు భాషల పద్ధతిని ఈ విద్యా సంవత్సరం నుంచి 6వ తరగతిలో ప్రారంభించాల్సి ఉండగా ఈ సంవత్సరం నుంచే 9 వ తరగతి విద్యార్థులకు కూడా అమలు చేయాలని కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఉన్నఫలంగా 9వ తరగతి విద్యార్థులకు అదనంగా మరో భాష నేర్చుకోవడం భారంగా పరిణమించనుంది. పదవ తరగతి బోర్డు పరీక్షల ముందు విద్యార్థుల చదువుకు ఇబ్బంది కలిగించే ఈ నిర్ణయం మంచిది కాదు. మరో వైపు జాతీయ నూతన విద్యావిధానానికి అనుగుణంగా తెలంగాణలో ఇంటర్ బోర్డును రద్దు చేయనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించి విద్యా వ్యవస్థను అయోమయానికి గురి చేశారు. అర్హత ఉన్న సిబ్బంది అందుబాటులో ఉన్నారా..లేదా అన్న ప్రాథమిక అంశాలను కూడా పరిశీలించకుండా ఇంటర్ బోర్డు రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం అనాలోచిత చర్య. సీఎం ప్రకటనను పరిగణలోకి తీసుకోకుండానే ఇంటర్ బోర్డు అడ్మిషన్లు తీసుకోవడానికి నోటిఫికేషన్ జారీ చేసింది. సీఎం ఆదేశాలతో ఆ నోటిఫికేషన్ ను వారం పాటు నిలిపేశారు. ఇప్పటికిప్పుడు ఇంటర్ బోర్డు రద్దు సాధ్యం కాదన్న ఆలోచనతో సీఎం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకుని ఇంటర్మీడియేట్ అడ్మిషన్లు ప్రారంభించారు. ఇంత గందరగోళంగా తెలంగాణలో విద్యావ్యవస్థ నిర్వహణ ఉండటం దారుణం. ఫీజు రీయంబర్స్ మెంటు చెల్లింపుల విషయంలో తెలంగాణ సీఎం అనుసరిస్తున్న విధానం అత్యంత వివాదాస్పదంగా మారిందని తెలిపారు. రాష్ట్రంలో 13 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన సుమారు రూ. 9 వేల కోట్లు పెండింగులో పెట్టి ఇటు కాలేజీ యాజమాన్యాలను, అటు విద్యార్థులను ప్రభుత్వం ఇబ్బంది పెడుతున్నది. ధర్నాలు, ఆందోళనల తర్వాత ప్రభుత్వం కేవలం రూ.500 కోట్లు మాత్రమే విడుదల చేసిందని అన్నారు. తాజాగా హైకోర్టు ఈ విషయంలో జోక్యం చేసుకుని విద్యార్థుల నుంచే ఫీజులు వసూలు చేసుకోవచ్చని సూచించింది. కోర్టు ఆదేశాలతో తాజా అడ్మిషన్లకు విద్యార్థుల నుంచే ఫీజులు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం నిధులు విడుదల చేశాక తిరిగి తీసుకోండని కాలేజీ యాజమాన్యాలు సూచిస్తున్నాయి. ఈ విధానం వల్ల ఫీజులు కట్టలేని పేద, మధ్యతరగతి విద్యార్థులతో పాటు అమ్మాయిలు చదువుకు దూరమయ్యే ప్రమాదముందని తెలియజేశారు.ఇదే పరిస్థితి కోనసాగితే రాష్ట్రంలో విద్యావ్యవస్థ అధ్వాన్నంగా మారుతుందని అన్నారు. ఫీజు రీయంబర్స్ మెంటు బకాయిలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రక్షణ సేన డిమాండ్ చేస్తున్నది. అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా టీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తాం అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## టిప్పర్ ఢీకొట్టడంతో యువకుడు మృతి

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మే 27 (లోకల్ గైడ్ తెలంగాణ)సుల్తానాబాద్ మండలంలోని కాట్నపల్లి గ్రామంలో మధ్యాహ్నం అందాద రెండున్నర గంటల సమయంలో ఓదెల మండలం మడక గ్రామానికి చెందిన కోట నిరంజన్ రెడ్డి తన బైక్ పై నాంసానిపల్లి గ్రామ వాసి అయినటువంటి పోతుగంటి రాజుతో ఇద్దరు కలిసి బైక్ పై కరీంనగర్ వెళుతుండగా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి ఎస్సారెస్పీ కెనాల్ దగ్గరికి చేరుకునేసరికి కరీంనగర్ వైపు వెళ్తున్నటువంటి బూడిద లోడుతో తో వెళ్తున్నటువంటి టిప్పర్ డ్రైవరు తన వాహనాన్ని అతివేగంగా అజాగ్రత్తగా నడిపి వెనుక నుంచి ఢీకొట్టడంతో ఇద్దరు కూడా కిందపడగా మృతుడు కోట నిరంజన్ రెడ్డి నడుం పై నుండి లారీ టైర్ ఎక్కడంతో తీవ్ర గాయాలై అంబులెన్స్ లో ఆసుపత్రి చేరుకునేసరికి చనిపోయినాడు. అదేవిధంగా పోతుగంటి రాజుకు చిన్నచిన్న గాయాలు అయినాయి.ఈ విషయంలో మృతుడి భార్య కోట అపర్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై చంద్రకుమార్ డ్రైవర్ పెంచాల రవీందర్ తీ/శీ అన్నపూర్ణ కాలనీ ఎన్టిపిసి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వాజేడు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు..





వాజేడు లోకల్ గైడ్ :- ములుగు జిల్లా వాజేడు మండలం లో గల ఎంపీడీవో ఆఫీస్ నందు నూతనంగా ఏర్పాటుచేసిన షాపింగ్ కాంప్లెక్స్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది.అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ కార్యక్రమం లో పాల్గొని లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అందించడం జరిగింది.అనంతరం అనారోగ్యంతో చికిత్స పొందిన రెండు కుటుంబాలు సీఎం రిలీఫ్ ఫండ్ కి అప్లై చేయగా చెక్కులు రావడం జరిగింది.అట్టి చెక్కులను స్థానిక ఎమ్మెల్యే చేతుల మీదుగా సంబంధితులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు...

## ప్రతిభతో తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకురావాలి ఐటిడిఏ పీవో బీ రాహుల్

అత్యుత్తమ మార్కులు సాధించిన గిరిజన విద్యార్థులకు ఘన సన్మానం



భద్రాచలం : లోకల్ గైడ్ :గిరిజన విద్యార్థులు కష్టపడి చదివి తమ తల్లిదండ్రులు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం భద్రాచలం ఐటిడిఏ సమావేశ మందిరంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా సత్కార కార్యక్రమంలో పదో తరగతి,



ఇంటర్మీడియట్, జేఈఈ, ఈఏపీసెట్ తదితర పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ప్రశంసాపత్రాలు అందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు పడతారని, వారి కష్టానికి ప్రతిఫలంగా విద్యార్థులు సాధించిన విజయాలు నిలుస్తాయని తెలిపారు. తల్లిదండ్రుల తరువాత గురువులు కూడా తల్లిదండ్రుల పాత్ర పోషిస్తూ విద్యార్థుల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర స్థాయిలో మంచి ఫలితాలు సాధించడం గర్వకారణమన్నారు. పదో తరగతిలో మంచి మార్కులు సాధించడం మొదటి అడుగు మాత్రమేనని, ఇంటర్మీడియట్‌లో మరింత శ్రద్ధగా చదివి ఎంసెట్, నీట్, జేఈఈ, గ్రూప్స్ వంటి పోటీ పరీక్షల్లో రాణించాలని సూచించారు. ఎంపీసీ, బైపీసీ చదివే విద్యార్థులు బీటెక్, ఎంబీబీఎస్ వంటి కోర్సుల్లో అవకాశాలు పొందవచ్చని, సీఈసీ, హెచ్ఈసీ చదివే విద్యార్థులకు సివిల్స్, గ్రూప్స్ వంటి పోటీ పరీక్షల్లో మంచి అవకాశాలు ఉంటాయని తెలిపారు. విద్యార్థులు తమ లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలలకు చెందిన పదో తరగతి, ఇంటర్మీడియట్, జేఈఈ మెయిన్స్, ఈఏపీసెట్ అగ్రికల్చర్, ఈఏపీసెట్ ఇంజినీరింగ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఆర్సీఓ గురుకులం అరుణకుమారి, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు అశోక్, విజయలక్ష్మి, ఏసీఎంఓలు రమేష్, రాములు, ఏటిడీఓలు చంద్రమోహన్, భారతీదేవి, క్రీడల అధికారి గోపాలరావు, ప్రిన్సిపాళ్లు, హెచ్ఎంలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పాటల పోటీల్లో ఈర్ల సమ్మయ్యకు సన్మానం



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మే 27 (లోకల్ గైడ్ తెలంగాణ)కరీంనగర్ కళాభారతిలో జరిగిన రాష్ట్రస్థాయి పాటల పోటీల్లో ప్రతిభ కనబరిచిన పెద్దపెల్లి జిల్లా, కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్యకు ఘన సన్మానం జరిగింది. ఈనెల 26న తెలంగాణ రాష్ట్ర స్థాయి లఘు చిత్ర నిర్మాతల మండలి ఆధ్వర్యంలో ప్రముఖ గాయకుడు, కళాకారుడు కనపర్తి శ్రీనివాస్ నేతృత్వంలో రాష్ట్రస్థాయి పాటల పోటీలు జరిగాయి. ఇందులో బహు భాషా గాయకుడు డాక్టర్ కె.జె ఏసుదాసు పాటలపై రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొన్న ఈర్ల సమ్మయ్యను నిర్వాహకులు శాలువ, జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందజేసి ఘనంగా సన్మానించారు. రాష్ట్రస్థాయి పాటల పోటీల్లో పాల్గొనడం గొప్ప అనుభూతిని మిగిల్చిందని ఈర్ల సమ్మయ్య తెలిపారు.

## బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట



భద్రాచలం : లోకల్ గైడ్ (ప్రతినిధి) :బక్రీద్ పండుగను జరుపుకుంటున్న ముస్లిం కుటుంబాలకు భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఈ మేరకు పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల గిరిజన గ్రామాల్లో సేవలందిస్తున్న ముస్లిం ఉద్యోగులు, అధ్యాపకులు, విద్యార్థులు మరియు గిరిజన ప్రజలకు కూడా బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ తరువాత ముస్లింలు అత్యంత ఘనంగా జరుపుకునే రెండో పెద్ద పండుగ బక్రీద్ అని తెలిపారు. త్యాగానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగను ప్రతి ముస్లిం కుటుంబం భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## కల్యాణ లక్ష్మి పేదింటి ఆడబిడ్డలకు వరం టీపీసీసీ ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . మే 27 . (లోకల్ గైడ్) కల్యాణ లక్ష్మి పథకం పేదింటి ఆడబిడ్డలకు వరం లాంటిదని టీపీసీసీ ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య అన్నారు. మాదుగుల పల్లి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సరోజా పావనితో కలిసి బుధవారం కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎన్నో సంక్షేమ పథకాల అమలవుతున్నాయని, ప్రతి ఇంటికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలు అందేలా కృషి చేస్తున్నామని చెప్పారు. పేదింటి ఆడపిల్లల పెళ్లి ఖర్చులను ఆర్థిక భారం తగ్గించడానికి కాంగ్రెస్ పార్టీ తమ వంతు పాత్ర పోషిస్తుందని చెప్పారు. రాష్ట్రంలో ఆర్థిక అభివృద్ధి, పేదరిక నిర్మూలన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పూసలపాడు సర్పంచ్ సైదిరెడ్డి, గజలాపురం సర్పంచ్ రోజా, అవంగాపురం సర్పంచ్ జానయ్య, కాంగ్రెస్ పార్టీమాదుగుల పల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్, పుల్లెంల నరసింహ, డిప్యూటీ తహసీల్దార్ కత్తుల సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఐటిడిఏ పీవో బీ రాహుల్



భద్రాచలం : లోకల్ గైడ్ :త్యాగాలకు ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను ముస్లింలు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ రాహుల్ ఆకాంక్షించారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల ఆదివాసి గ్రామాల్లో సేవలందిస్తున్న ముస్లిం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు మరియు గిరిజన ప్రజలకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ తర్వాత ముస్లింలు అత్యంత ఘనంగా జరుపుకునే రెండో పెద్ద పండుగ బక్రీద్ అని పేర్కొన్నారు. త్యాగం, సేవా భావానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగను ప్రతి ముస్లిం కుటుంబం సంతోషంగా జరుపుకోవాలని కోరారు.

## భద్రాచలం నూతన డీ ఎస్ పీ అరుణ్ కుమార్‌కు ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ సత్కారం

పోలీసులు--మీడియా

సమన్వయంతో సమాజంలో మార్పు సాధ్యం : డీ ఎస్ పీ




భద్రాచలం : లోకల్ గైడ్ ( భద్రాద్రి జిల్లా బ్యూరో ):భద్రాచలం సబ్ డివిజన్ నూతన డీఎస్పీ అరుణ్ కుమార్‌ను ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ సభ్యులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సభ్యులు ఆయనకు శాలువా కప్పి, భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి వారి జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రజలకు వాస్తవ సమాచారాన్ని వేగంగా చేరవేయడంలో మీడియా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. పోలీసులు, మీడియా పరస్పర సహకారంతో సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు కుప్పాల నాగరాజు, అధ్యక్షులు పోకల శ్రీనివాస్, కార్యదర్శి బాల కిరణ్‌తో పాటు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళలను మహా రాణులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం.

---- మహిళా ఆర్థిక స్వావలంబన దిశగా రేవంత్ అడుగులు..

---పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిర్వీ ర్యమైన మహిళ సంఘాలు..

--- మహిళ సమాఖ్య భవనంలో నూతన విడీయో కాన్ఫరేన్స్ హాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ..




వనపర్తి లోకల్ గైడ్ మే 27 :(అంబటి స్వామి ప్రతినిధి):మహిళా ఆర్థిక స్వావలంబనే పరమావధిగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందనీ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి చెప్పారు . బుదవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సమైక్య ఆవరణలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు .అంతకు ముందుగా మహిళా సమాఖ్య భవనంలో నూతనంగా ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్స్ హాల్ ను



ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో మహిళలకు రుణాలు ఇచ్చారని ఆయన చెప్పారు. నేడు రేవంత్ రెడ్డి పాలనలో మహిళలను మహారాణులుగా చేయాలన్న ఉద్దేశంతో వడ్డీ లేని రుణాలు ఇస్తున్నారని ఆయన చెప్పారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో మహిళా సంఘాలు పూర్తిగా నిర్వీర్యమైపోయాయ న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటి సంతకం మహిళలు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం చేసే ఫైల్ పైనే సంతకం చేశారని ఆయన గుర్తుకు చేశారు. ఈ ఉచిత ప్రయాణం ద్వారా కేవలం వనపర్తి నియోజకవర్గం సంబంధించి ఇప్పటివరకు 30 కోట్ల 32 లక్ష లు ప్రభుత్వానికి చెల్లించిందని ఆయన వివరించారు. 1996లో మహిళా సంఘాలు ఏర్పాటు అయ్యాయని అప్పుడు కేవలం 10 వేలు మాత్రమే మహిళా సంఘాలకు రుణంగా ఇచ్చేవారని, నేడు 20 లక్షలు మహిళా సంఘాలకు వడ్డీ లేకుండా రుణం ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళా సంఘాలకు ప్రత్యేకంగా గ్రామాల్లో మహిళా సంఘం భవనం ఉండేలా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా 12,700 మహిళా సంఘాల భవన నిర్మాణాలను చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. కేవలం వనపర్తి నియోజకవర్గంలో 104 మహిళా సంఘం భవనాల నిర్మాణానికి చర్యలు చేపట్టామన్నారు . మహిళా సంఘంలోని మహిళలకు 10 లక్షల బీమా కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇప్పటి వరకు 6వేల సంఘాలకు 324 కోట్ల రుణాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్ వా డి కేంద్రాలకు మంజూరైన యూనిఫారం లను చిన్నారులకు ఆయన అందజేశారు. నిరవధిక నిరసనలు చేపట్టిన వీవో ఏలు జూన్ రెండో తారీకు వరకు సమయానం పాటించాలని జూన్ రెండు తర్వాత ప్రభుత్వంతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించనున్నట్లు ఎమ్మెల్యే హామిచ్చారు అనంతరం డిఆర్డీఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్ ల ను ఎమ్మెల్యే సందర్శించారు. వారు చేసిన ఉత్పత్తుల గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళా అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతైనా సహాయ సహకారుల అందిస్తుందని, స్వయం సహాయ కోత్త తులపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే చెప్పారు. ఈకార్యక్రమంలో వనపర్తి అడిషనల్ కలెక్టర్ కిమ్యా నాయక్, మా జీ ఎంపీపీ కిచ్చారెడ్డి, డి ఆర్ డి ఓ ఉమాదేవి, వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, జిల్లా సమైక్య అధ్యక్షురాలు ఇందిర, మండల సమాఖ్య అధ్యక్షురాలు సంధ్యారాణి.బి డబ్ల్యూ ఓ సుధారాణి, పట్టణ కౌన్సిలర్లు, ఏపీ ఎం లు, సీసీ లు, వీ ఓ లు, అధికారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\